www.vishvambhara.com
తెలుగు దినపత్రిక
# విశ్వంభర
అక్షరం సాక్షిగా..
బుధవారం
02-04-2025
సంపుటి : 01 | సంచిక : 327 | పేజీలు : 13 | వెల : 5/-
తెలంగాణ / ఆంధ్రప్రదేశ్

V3 NEWS

డా॥ కాచం సత్యనారాయణ
CMD

## చిలీని అంటార్కిటికాకు గేట్‌వేగా చూస్తున్నాం

- ఆదేశ అధ్యక్షుడు గాబ్రియేల్ బోరిక్‌తో ప్రధాని భేటీ
- ఆర్థిక, వాణిజ్య, సామాజిక రంగాలతో సహా వివిధ ద్వైపాక్షిక అంశాలపై చర్చలు
- సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందంపై చర్చలు ప్రారంభించాం
- భారత్, చిలీ మధ్య ఎన్నో సాంస్కృతిక సారూప్యతలు ఉన్నాయి : ప్రధాని మోడీ

2



## ఉప్పల్ స్టేడియంలో విజిలెన్స్ టీమ్..

- ఐపీఎల్ టికెట్ల వివాదంలో విచారణ షురూ
- హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావు, స్టేడియం సిబ్బందిని విచారించిన టీం



**విశ్వంభర, హైదరాబాద్ :** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ , సన్‌రైజర్స్ హైదరాబాద్ ఐపీఎల్ టికెట్ల వ్యవహారంపై విజిలెన్స్ విచారణ షురూ అయింది. ఈ నేపథ్యంలోనే ఉప్పల్ స్టేడియంలో విజిలెన్స్ అధికారులు వచ్చారు. విజిలెన్స్ చీఫ్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి నేతృత్వంలో విచారణ చేపట్టారు. హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావు, స్టేడియం సిబ్బందిని విచారించారు. టికెట్ల అమ్మకం, పాసుల జారీ, తదితర.. మిగతా2లో...

అబద్ధాల మీదే బతుకుతున్న కొన్ని రాజకీయ పార్టీలు కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో అడ్డగోలుగా వ్యవహరిస్తూ దుష్ప్రచారం చేస్తున్నాయని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విమర్శించారు. ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో ఉన్న ప్రభుత్వ భూములను వెనక్కి తెచ్చుకోవాలని.. పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ ఎలాంటి ప్రయత్నాలు చేయలేదన్నారు. ఈ మేరకు సచివాలయంలో మంత్రులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడారు.



# ఇంచు భూమిని కూడా.. గుంజుకోలేదు


- 400 ఎకరాలు సాధించడం ఈ ప్రభుత్వ విజయం..
- ఒక ప్రైవేట్ వ్యక్తి చేతుల్లో అన్యాక్రాంతమైన రాష్ట్ర సంపద
- హైకోర్టులో కొట్లాడి కేసు గెలిచాం.. తెలంగాణ ప్రజల ఆస్తిని తిరిగి తెచ్చుకున్నాం
- ఆ తర్వాతే టీజీఐఐసీ అధికారికంగా ప్రకటన విడుదల చేసింది
- కొన్ని రాజకీయపార్టీలు కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో దుష్ప్రచారం
- ప్రజలు, విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తున్నాయి
- యువతకు ఉద్యోగాల కల్పనే మా ఆలోచన
- హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీతో నాకు వ్యక్తిగతంగా బాండింగ్ ఉంది
- మంత్రులతో మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- 400 ఎకరాల భూమి ముమ్మాటికీ ప్రభుత్వ ఆస్తి: మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు
- విద్యార్థుల ముసుగులో బీఆర్ఎస్‌అరాచకం: మంత్రి పొంగులేటి

**విశ్వంభర, హైదరాబాద్:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన ఇంచు భూమిని కూడా ప్రజా ప్రభుత్వం గుంజుకోలేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో మంత్రులు దుదిళ్ల శ్రీధర్ బాబు, పొంగిలేటి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. హైదరాబాద్ కంచ గచ్చిబౌలిలోని సర్వే నెంబర్ 25లో ఉన్న 400 ఎకరాల భూమి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించింది కాదని, ఒక ప్రైవేట్ వ్యక్తి చేతుల్లో అన్యాక్రాంతమైన రాష్ట్ర సంపదను న్యాయస్థానంలో పోరాడి విజయం సాధించి తిరిగి ప్రజలకు ఆస్తిగా తమ ప్రభుత్వం తీసుకొచ్చిందని స్పష్టం చేశారు. హెచ్‌సీయూకు కేటాయించిన 534.28 ఎకరాల.. మిగతా2లో...

## ప్రజలే ముందు.. ఆ తర్వాతే ఏదైనా

- రాష్ట్ర పునర్నిర్మాణం విషయంలో ముందుకెళ్తున్నాం
- పెంచిన పింఛన్లను గత ఏప్రిల్ నుంచే అమలు చేస్తున్నాం
- దివ్యాంగులకు రూ.6వేల పింఛన్లు ఇస్తున్నాం
- 64 లక్షల మందికి పింఛన్లు అందజేస్తున్నాం
- ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు

2



## బీఆర్ఎస్ బహిరంగ సభకు ప్రజలే స్వచ్ఛందంగా తరలివస్తారు

- సభకు వచ్చే జనానికి అనుగుణంగా విస్తృత ఏర్పాట్లు చేయాలి
- పార్టీ శ్రేణులకు కేసీఆర్ దిశానిర్దేశం
- మార్పు కోరుకున్న రైతుల కళ్లల్లో కన్నీళ్లే మిగిలాయి : కేసీఆర్



2

## ముఖ్యమంత్రి మౌనం..
# దేనికి సంకేతం ?

- కాంగ్రెస్ పాలనలో మహిళలకు రక్షణ లేదు
- మహిళలపై వరుస నేరాలు ఆందోళన కలిగిస్తున్నాయి
- రాష్ట్రంలో శాంతిభద్రతలు కరువయ్యాయి
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత



**విశ్వంభర, హైదరాబాద్ :** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ మేరకు ఆమె సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. 'తెలంగాణలో మహిళలపై వరుస నేరాలు, దాడులు, అఘాయిత్యాలు ఆందోళన కలిగిస్తున్నాయి. నాగర్ కర్నూల్ జిల్లాలో దేవాలయం వద్ద, హైదరాబాదులో జర్మన్ పర్యాటకురాలిపై జరిగిన అఘాయిత్యాలు ఆవేదన కలిగించాయి. కాంగ్రెస్ పాలనలో మహిళలకు రక్షణ లేదని తేటతెల్లమవుతున్నది. మహిళలపై వరుస నేరాలు రాష్ట్రంలో శాంతిభద్రతలు కరువయ్యాయని సూచిస్తున్నాయి. రాష్ట్రంలో మహిళలపై 22 శాతం మేర నేరాలు పెరిగాయని అధికారిక గణాంకాలు చెబుతున్నప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసలేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. ఈ వైఖరి దేనికి సంకేతం?. కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే మొద్దు నిద్ర వీడి రాష్ట్రంలో మహిళల భద్రతపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాను' అని ఎమ్మెల్సీ కవిత సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కాగా, తెలంగాణలోని నాగర్‌కర్నూల్ జిల్లాలో ఓ యువతిపై ఎనిమిది మంది యువకులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఊర్కొండపేట ఆంజనేయస్వామి దేవాలయానికి వెళ్లిన యువతి.. కాలకృత్యాల కోసం గుట్ట ప్రాంతానికి వెళ్లింది. ఆ సమయంలో అక్కడే ఉన్న కొందరు ఆటో డ్రైవర్లు, లారీ డ్రైవర్లు ఆమెపై దాడి చేశారు. గుట్ట ప్రాంతంలోకి తీసుకెళ్లి సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుల కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టారు.

## అత్యాచారం కేసులో ఏడుగురిని అదుపులోకి తీసుకున్నాం

- మహిళలు ఒంటరిగా రావడాన్ని నిందితులు అదునుగా తీసుకున్నారు
- వారికి కఠినంగా శిక్ష పడేలా చర్యలు తీసుకుంటాం
- అవసరమైతే ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపిస్తాం
- జాతరలు జరిగే ఆలయాల వద్ద గస్తీ పెంచుతాం
- ఐజీ సత్యనారాయణ

2





2

## అధికారంలోకి రావాలన్న బీజేపీ కలలు ఫలించవు

- రాష్ట్రంలో బీఆర్ఎస్ కనుమరుగవుతోంది
- సన్నబియ్యం పంపిణీ చరిత్రలో నిలిచిపోయే గొప్ప కార్యక్రమం
- నిరుపేదల ఆత్మగౌరవం కోసం కాంగ్రెస్ మాత్రమే తెచ్చిన ప్రభుత్వ పథకం
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

## మే నెల నుంచి స్మార్ట్ రేషన్‌కార్డులు

- ఏటీఎం కార్డు సైజులో కొత్త కార్డులు మంజూరు చేస్తాం
- క్యూఆర్ కోడ్, ఇతర భద్రతా ఫీచర్లు ఉంటాయి
- కుటుంబసభ్యుల జోడింపు, తొలగింపు, స్ప్లిట్ కార్డులకు అప్షన్లు ఇస్తాం
- మంత్రి నాదెండ్ల మనోహర్

2



## పామ్ రైతులకు మంచి రోజులు వచ్చాయి..

- టన్ను ఆయిల్ పామ్ గెలల ధర రూ. 21 వేలకు చేరింది
- తాము అధికారం చేపట్టిన తరువాత రూ. 8,500 పెరిగింది
- 64,582 మంది రైతులకు అదనపు లబ్ధి చేకూరనుంది
- మంత్రి తుమ్మల హర్షం



**విశ్వంభర, తెలంగాణ బ్యూరో :** రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు మంచిరోజులు వచ్చాయని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు హర్షం వ్యక్తం చేశారు. టన్ను ఆయిల్ పామ్ గెలల ధర రూ. 21 వేలకు చేరిందని, తాము అధికారం చేపట్టిన తరువాత రూ. 8,500 పెరిగిందని తెలిపారు. దీని ద్వారా 64,582 మంది ఆయిల్ పామ్ రైతులకు అదనపు.. మిగతా2లో...

## ఏప్రిల్ నెలాఖరు నాటికి బీజేపీకి కొత్త సారథి?

- పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ముగిసిన వెంటనే ప్రక్రియ ప్రారంభం
- ఈ కీలక పదవికి సరైన వ్యక్తిని ఎంపిక చేసే దిశగా ముమ్మర కసరత్తు



**ఢిల్లీ:** బీజేపీ నూతన సారథి ఎన్నికకు ఆ పార్టీ ముమ్మర కసరత్తు చేస్తోంది. ఇప్పటికే పలు కారణాలతో ఎన్నిక ఆలస్యం కావడంతో.. పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ముగిసిన వెంటనే ఈ ప్రక్రియ ప్రారంభించనున్నట్లు సమాచారం. వచ్చే వారం రోజుల్లో ఉత్తర్‌ప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, పశ్చిమబెంగాల్ సహా పలు రాష్ట్రాలకు పార్టీ అధ్యక్షుల పేర్లను ప్రకటించే అకాశం ఉన్నట్లు తెలుస్తోంది. 19రాష్ట్రాలకు పార్టీ అధ్యక్షులను ప్రకటించాక పార్టీ జాతీయ అధ్యక్షుడి ఎన్నిక మొదలుపెట్టేలా కార్యాచరణ సిద్ధం చేస్తోంది. ఇప్పటికే 13 రాష్ట్రాల్లో పార్టీ సంస్థాగత ఎన్నికలు పూర్తి చేసి అధ్యక్షుల పేర్లను ఖరారు చేసిన భాజపా అధిష్ఠానం.. మిగతా రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లో సాధ్యమైనంత త్వరగా పార్టీ చీఫ్‌ల ఎన్నికను పూర్తి చేసేందుకు కృషిచేస్తోంది. బీజేపీ సంస్థాగత ఎన్నికలు ప్రతి మూడేళ్లకోసారి జరుగుతుంటాయి. ప్రస్తుత జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా.. మిగతా2లో...

### ఉప్పల్ స్టేడియంలో

# విజిలెన్స్ టీమ్..

(మొదటి పేజీ తరువాయి)

అంశాలపై శ్రీనివాస్‌రెడ్డి వారిని అడిగి తెలుసుకున్నారు. కాగా, టికెట్లు, పాసుల కోసం తమను ఇబ్బంది పెడుతుందని హెచ్‌సీఏపై ఎస్ఆర్‌హెచ్ ఆరోపణల నేపథ్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి యాక్షన్ చేపట్టారు. సమగ్ర నివేదిక సమర్పించాలని విజిలెన్స్ అధికారులకు ఆదేశాలిచ్చారు. దీంతో నిజాలు రాబట్టేందుకు విజిలెన్స్ అధికారులు మంగళవారం రంగంలోకి దిగారు.కాగా, గతంలోనూ హెచ్‌సీఏలో అక్రమాలు జరుగుతున్నాయంటూ సెప్టెంబర్ 18న భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి చేసిన ఫిర్యాదు మేరకు అధికారులు సోదాలు చేశారు. ఉప్పల్ స్టేడియంలో నిర్వహించే అంతర్జాతీయ మ్యాచ్‌లకు రవాణా, క్యాటరింగ్ కాంట్రాక్టులు ఇవ్వడంలో కొందరు హెచ్‌సీఏ సభ్యులు అవకతవకలకు పాల్పడ్డట్లు కిరణ్ కుమార్ రెడ్డి ఆరోపణలు చేశారు. ఈమేరకు సంబంధిత డాక్యుమెంట్లను విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

## ఏప్రిల్ నెలాఖరు నాటికి బీజేపీకి కొత్త సారథి?

(మొదటి పేజీ తరువాయి)

2019నుంచి ఆ పదవిలో కొనసాగుతున్నారు. ఆయన రెండో టర్మ్ 2024 జూన్‌తో ముగిసినప్పటికీ.. ప్రస్తుతం ఆయన కేంద్రమంత్రిగా, పార్టీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతల్లో కొనసాగుతున్నారు. బీజేపీ నూతన అధ్యక్షుడి ఎన్నిక చేపట్టాలంటే.. 50శాతం రాష్ట్రాల్లో పార్టీ సంస్థాగత ఎన్నికలు పూర్తికావడం తప్పనిసరి. దీనికిముందు బూత్, మండల, జిల్లా స్థాయిలకు ఎన్నికలు నిర్వహించాలి. అయితే, ఇప్పటికే ఈ ప్రక్రియ పూర్తి కావాల్సి ఉన్నప్పటికీ హరియాణా, జార్ఖండ్, మహారాష్ట్ర, ఢిల్లీ వంటి కీలక రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు, ఆ తర్వాత పార్లమెంటు సమావేశాలు ఉండటంతో జాప్యం చోటుచేసుకుంది. మరోవైపు, బీజేపీ కొత్త అధ్యక్షుడిని ఎన్నుకోవడం అంత సులభమేమీకాదు. అనేక సామాజిక, రాజకీయ సమీకరణాలను దృష్టిలో ఉంచుకొని చేపట్టాల్సి ఉండటంతో కమలనాథులు.. ఈ కీలక పదవికి సరైన వ్యక్తిని ఎంపిక చేసే దిశగా ముమ్మర కసరత్తు చేస్తున్నారు.

## మే నెల నుంచి స్మార్ట్ రేషన్‌కార్డులు

**విశ్వంభర, అమరావతి:** మే నెల నుంచి ఏటీఎం కార్డు సైజులో కొత్త రేషన్‌కార్డులు మంజూరు చేస్తామని ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. కొత్త రేషన్‌కార్డులో క్యూఆర్ కోడ్, ఇతర భద్రతా ఫీచర్లు ఉంటాయని వెల్లడించారు. సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కుటుంబసభ్యుల జోడింపు, తొలగింపు, స్ప్లిట్ కార్డులకు ఆప్షన్లు ఇస్తామన్నారు. ఈకేవైసీ పూర్తయితే ఎంతమందికి కార్డులు ఇవ్వాలో స్పష్టత వస్తుందని చెప్పారు. మంగళవారం నుంచే దీపం2 రెండోవిడత సిలిండర్ బుకింగ్ ప్రారంభమైందన్నారు.

వాట్సప్ ద్వారా ధాన్యం విక్రయం..

రైతుల నుంచి ధాన్యం కొనుగోలు ప్రక్రియ కొనసాగుతోందని మంత్రి తెలిపారు. నచ్చిన మిల్లుకు తీసుకెళ్లి రైతులు ధాన్యం విక్రయించుకోవచ్చని చెప్పారు. వాట్సప్ ద్వారా కూడా ధాన్యం అమ్ముకునే అవకాశాన్ని కల్పించినట్లు వెల్లడించారు. వాట్సప్ ద్వారా 16వేల మంది రైతులు ధాన్యాన్ని విక్రయించినట్లు తెలిపారు. రైతులకు గన్నీ బ్యాగ్స్ కొరత లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వివరించారు.

## అధికారంలోకి రావాలన్న బీజేపీ కలలు ఫలించవు

**విశ్వంభర, హైదరాబాద్ :** మరోసారి బీజేపీ, బీఆర్ఎస్ పై మండిపడ్డారు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి. రాష్ట్రంలో బీఆర్ఎస్ కనుమరుగవుతోందని, ఇక ఆ పార్టీ అధికారంలోకి రావడం కలలో కూడా జరగదని అన్నారు. తెలంగాణలో అధికారంలోకి రావాలన్న బీజేపీ కలలు కూడా ఎన్నటికీ ఫలించవని పేర్కొన్నారు. సన్నబియ్యం పంపిణీ చరిత్రలో నిలిచిపోయే గొప్ప కార్యక్రమం అని, నిరుపేదల ఆత్మగౌరవం కోసం కాంగ్రెస్ మాత్రమే తెచ్చిన ప్రభుత్వ పథకం అని కొనియాడారు. సన్నబియ్యం పథకంలో తమ వాటా ఉందని బీజేపీ నేతలు చేస్తున్న విమర్శల్లో అర్థం లేదని ఆయన మండిపడ్డారు. రూ.500కే గ్యాస్, సన్నబియ్యం దేశంలో తెలంగాణ తప్ప ఏ రాష్ట్రం ఇవ్వడం లేదని తెలియజేశారు. అధికారంలోకి వచ్చిన 12 నెలల్లోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని అన్నారు.నిరుద్యోగ యువత కోసం తెచ్చిన రాజీవ్ యువ వికాసపథకం గడువును ఏప్రిల్ 14 వరకు పొడిగించామని, అర్హులైన వారు తప్పకుండా దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. బీఆర్ఎస్ నేతల దోపిడీ వల్లే కాళేశ్వరం కూలిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేసిన ఆయన.. పదేళ్లు అధికారంలో ఉండి ఫామ్‌హౌస్‌లో పడుకున్నవాళ్లు ఈ రోజు మమ్మల్ని ప్రశ్నిస్తారా అని బీఆర్ఎస్ నాయకులను నిలదీశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ SLBC సొరంగ మార్గాన్ని పూర్తి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు.

## బీఆర్ఎస్ బహిరంగ సభకు ప్రజలే స్వచ్ఛందంగా తరలివస్తారు

**విశ్వంభర, హైదరాబాద్:** బీఆర్ఎస్ రజతోత్సవ సభ కోసం జనం ఆతృతతో ఎదురుచూస్తున్నారని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. పార్టీ బహిరంగ సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివస్తారని చెప్పారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ నేతలతో కేసీఆర్ మంగళవారం సమావేశమయ్యారు. బుధవారం మధ్యాహ్నం ఒంటి గంటకు ఎల్కతుర్తిలో బహిరంగ సభకు భూమిపూజ చేయనున్నట్లు కేసీఆర్ వెల్లడించారు. సభకు వచ్చే జనానికి అనుగుణంగా విస్తృత ఏర్పాట్లు చేయాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.కాంగ్రెస్ పాలన వింతంగా ఉందని కేసీఆర్ వ్యాఖ్యానించారు. మార్పు కోరుకున్న రైతుల కళ్లల్లో కన్నీళ్లే మిగిలాయన్నారు. రైతులకు ఈ దుస్థితి వస్తుందని కలలో కూడా తాను ఊహించలేదని చెప్పారు. ప్రభుత్వ చర్యలతో రైతులు, వివిధ వర్గాల ప్రజలు మనోధైర్యం కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## అత్యాచారం కేసులో ఏడుగురిని అదుపులోకి తీసుకున్నాం

**విశ్వంభర, ఊర్కొండ:** నాగర్‌కర్నూల్ జిల్లాలో దైవదర్శనానికి వచ్చిన భక్తురాలిని మూడు గంటలపాటు హింసించి.. సామూహిక అత్యాచారానికి పాల్పడిన ఘటన సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఊర్కొండపేటలో అత్యాచార ఘటనాస్థలిని మల్టీజోన్2 ఐజీ సత్యనారాయణ మంగళవారం పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. కేసుకు సంబంధించిన పలు కీలక విషయాలు తెలిపారు.''అత్యాచారం కేసులో ఏడుగురిని అదుపులోకి తీసుకున్నాం. మహిళలు ఒంటరిగా రావడాన్ని నిందితులు అదునుగా తీసుకున్నారు. వారికి కఠినంగా శిక్ష పడేలా చర్యలు తీసుకుంటాం. అవసరమైతే ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపిస్తాం. బెదిరించి దోపిడీలకు పాల్పడినట్లు నిందితులపై గతంలో కేసులున్నాయి. పార్కులకు వచ్చే మైనర్లను బెదిరించి డబ్బులు లాక్కునేవారు. ఎవరెవరి వద్ద నిందితులు డబ్బులు లాక్కున్నారో వివరాలు సేకరిస్తాం. జాతరలు జరిగే ఆలయాల వద్ద గస్తీ పెంచుతాం'' అని ఐజీ సూచించారు.

# ఇంచు భూమిని కూడా గుంజుకోలేదు

(మొదటి పేజీ తరువాయి)

భూమిని 2004 ఫిబ్రవరి 3న రెవెన్యూ అధికారులకు అప్పగించగా, వారు గోపన్‌పల్లి గ్రామంలోని సర్వే నెంబర్ 36లో 191.36 ఎకరాలు, సర్వేనెంబర్ 37లో 205.20 ఎకరాలను యూనివర్సిటీకి అప్పగించి భూ బదలాయింపు చేసుకున్నారని చెప్పారు. ఆ తర్వాత అప్పటి ప్రభుత్వం సర్వే నెంబర్ 25లో ఉన్న 400 ఎకరాల భూమిని బిల్లీ రావు ప్రాతినిధ్యం వహించిన ఐఎంజీ ఫ్లోరిడాకు చెందిన ఐఎంజీ భారత్ అనే క్రీడా నిర్వహణ సంస్థకు కేటాయించారని వెల్లడించారు. నాటి ప్రభుత్వం ఒప్పందం మేరకు ఆ భూమిలో ఎలాంటి కార్యకలాపాలు చేపట్టకపోవడంతో డాక్టర్‌వైఎస్‌రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రజా శ్రేయస్సుకు వ్యతిరేకంగా కోట్లాది విలువైన 400 ఎకరాల భూమిని ఐఎంజీ భారత్‌కు కేటాయించడాన్ని రద్దు చేశారని తెలిపారు. అప్పటి ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయాన్ని ఐఎంజీ భారత్ సవాల్ చేస్తూ హైకోర్టులో (డబ్ల్యూపీ నెం. 24781) ద్వారా రిట్ పిటిషన్ దాఖలు చేశారని చెప్పారు. పిటిషన్‌పై అప్పటి ముఖ్యమంత్రులు రాజశేఖర్‌రెడ్డి, రోశయ్య, కిరణ్ కుమార్‌రెడ్డి న్యాయస్థానంలో వాదనలు వినిపించారన్నారు.

### గాలికొదిలేసిన గత పాలకులు..

స్వరాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన గత పాలకులు ప్రైవేటు వ్యక్తి చేతుల్లో ఉన్న ఈ భూమిని పట్టించుకోకపోగా గాలికి వదిలేశారని భట్టి స్పష్టం చేశారు. కోట్లాది విలువైన ఈ భూమి ప్రైవేటు వ్యక్తి చేతుల్లోనే ఉంటే మరో రకంగా గత పాలకులు వారి చేతుల్లోకి తెచ్చుకోవాలనే కుట్ర చేశారని ఆరోపించారు. అందుకే వారు న్యాయస్థానంలో గట్టిగా కొట్లాడ లేదన్నారు. ప్రైవేట్ వ్యక్తి చేతుల్లో ఉన్న 400 ఎకరాల భూమి రాష్ట్ర సంపద, ప్రజల ఆస్తిగా భావించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి మండలి కూర్చొని ఆలోచన చేసి ప్రజలకు సంపద సృష్టించే ఆస్తిగా ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. మంచి న్యాయవాదులను నియామకం చేసి న్యాయస్థానంలో కొట్లాడి వేల కోట్ల విలువైన భూమిని రాష్ట్రానికి తీసుకొచ్చామని, ఇది ప్రజల విజయమని అన్నారు. ప్రైవేట్ వ్యక్తి చేతుల్లో అన్యాక్రాంతమైన వేల కోట్ల విలువైన భూమిని కాపాడి ప్రజలకు ఆస్తిగా ఇచ్చిన ప్రజా ప్రభుత్వాన్ని శభాష్ అని ప్రశంసించాల్సిన ప్రతిపక్షాలు విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. గత పాలకుల మాదిరి ప్రజా ప్రభుత్వం స్పందించకుంటే వేలాది కోట్ల విలువైన భూమి ప్రైవేట్ వ్యక్తి చేతుల్లో అన్యాక్రాంతం అయ్యి ఉండేదన్నారు. ప్రజా ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాన్ని



కొన్ని రాజకీయ పార్టీలు, వారి మీడియా సంస్థల ద్వారా, సోషల్ మీడియా ద్వారా పెద్ద ఎత్తున చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు అర్థం చేసుకొని తిప్పి కొట్టాలని విజ్ఞప్తి చేశారు. కొంతమంది వ్యక్తుల ప్రయోజనాల కోసం రాష్ట్ర సంపదను తాకట్టు పెట్టబోమని వెల్లడించారు.

### యువతకు ఎంప్లాయిమెంట్ మా ఆలోచన..

లక్షల మంది నిరుద్యోగ యువతీయువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న తాపత్రయంతో రెవెన్యూ శాఖ నుంచి టీజీఐఐసీకి అప్పగించామే తప్ప ఇందులో వ్యక్తిగత స్వార్థం లేదని డిప్యూటీ సీఎం భట్టి వివరించారు. ఆనాటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి హైటెక్ సిటీలో ఫేస్ 1, ఫేస్ 2కు పునాదులు వేయడం వల్లనే హైదరాబాద్ గ్లోబల్ సిటీగా మారిందని తెలిపారు. దీని వల్ల అనేక ఐటీ సంస్థలు నగరానికి వచ్చి కంపెనీలు పెట్టడం ద్వారా లక్షల మంది యువతకు ఉద్యోగాలు దొరికాయని చెప్పారు. అలా చేయండం ద్వారా హైదరాబాద్ మహానగరం అభివృద్ధి చెందిందన్నారు. అదే తరహాలో కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల్లో సంపద సృష్టించి యువతకు ఉద్యోగాలు కల్పించాలన్న ఆలోచనతో దానిని అభివృద్ధి చేస్తున్నామే తప్ప ఇందులో ప్రభుత్వానికి ఎలాంటి స్వార్థం లేదని వివరించారు. టీజీఐఐసీ తయారు చేసిన డ్రాఫ్ట్ లేఔట్‌లో ఈ భూముల్లో ఉన్న న్యాచురల్ రాక్ ఫార్మేషన్స్, దానిలో భాగంగా మష్రూమ్ రాక్‌ను కాపాడడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడంలో భాగంగా ఈ ప్రాంతాలను లే అవుట్ నుండి మినహాయించామని చెప్పారు. పొల్యూషన్ ఫ్రీ నగరంగా హైదరాబాద్ ఉండాలని ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వివరించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీతో తనకు వ్యక్తిగతంగా బాండింగ్ ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. యూనివర్సిటీ మరింత అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుందని చెప్పారు. అక్కడ చదివిన ప్రతి విద్యార్థికి బయటకు రాగానే ఉద్యోగాలు రావాలని, మంచి భవిష్యత్తు ఉండాలని తమ ప్రభుత్వం కోరుకుంటున్నదని స్పష్టం చేశారు.

### ముమ్మాటికీ ప్రభుత్వ ఆస్తి : మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు..

హైదరాబాద్‌శివారు కంచ గచ్చిబౌలి సర్వే నంబర్ 25లోని 400 ఎకరాల భూమి ముమ్మాటికీ ప్రభుత్వ ఆస్తి అని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. హైదరాబాద్‌సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించి కొన్ని అపోహలు, ఆ భూమికి సంబంధించిన అనుమానాలు దానికి తోడు అక్కడ గందరగోళం సృష్టించేందుకు బీజేపీ, బీఆర్ఎస్‌నేతలు ప్రయత్నిస్తున్నారని.. వాస్తవ వివరాలు ప్రజలకు తెలిపేందుకే తాము ముందుకు వచ్చామన్నారు. రాష్ట్ర ప్రగతిని అడ్డుకునేలా రాజకీయాలు చేయడం మంచిది కాదని సూచించారు. ఈ 400 ఎకరాల భూమికి సంబంధించి ఇప్పటివరకూ ఒక్క ఎకరం భూమిపై కూడా హెచ్‌సీయూకు చట్టబద్ధ హక్కులు లేవన్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని విద్యార్థులు, సిబ్బంది ఎప్పటి నుంచో కోరుతున్నా బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పట్టించుకోలేదన్నారు. ఇప్పుడేమో పని గట్టుకొని తమపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. నేచురల్ రాక్ ఫార్మేషన్స్, సహజ సిద్ధంగా ఏర్పడిన నీటి వనరులను కనుమరుగు చేస్తున్నామంటూ కొందరూ దుష్ప్రచారం చేస్తున్నారని, ఇది అసత్యమని వెల్లడించారు. ప్రకృతిని పరిరక్షించేందుకు పక్కా కార్యాచరణతో ముందుకు వెళతామని హామీ ఇచ్చారు. తాము చట్టబద్ధంగానే ముందుకు వెళ్తామని, తప్పుడు ప్రచారంతో యూనివర్సిటీ విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది, పర్యావరణ ప్రేమికులు ఆందోళనకు గురికావొద్దని విజ్ఞప్తి చేశారు.

### విద్యార్థుల ముసుగులో బీఆర్ఎస్ అరాచకం: మంత్రి పొంగులేటి

విద్యార్థుల ముసుగులో బీఆర్ఎస్‌వ్యక్తులు అరాచకానికి పాల్పడుతున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆరోపించారు. హెచ్‌సీయూ భూముల అంశంపై రాద్ధాంతం చేస్తున్న వారికి హెరిటేజ్ బిల్డింగులకు అనుమతి ఇచ్చేటప్పుడు పర్యావరణం గుర్తుకురాలేదా? అని ప్రశ్నించారు. ఈ భూముల్లోని జంతువులు, పక్షులకు ఎలాంటి హాని జరగలేదని చెప్పారు. జంతువులు చనిపోయినట్లు సోషల్ మీడియాలో చూపుతున్న చిత్రాలు పాతవని స్పష్టం చేశారు. మంత్రులు భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు హెచ్‌సీయూ పూర్వ విద్యార్థులేనన్నారు. అక్కడి బండరాళ్లు, చెరువులకు ఎలాంటి నష్టం జరగనివ్వబోమని తెలిపారు.

హెచ్‌సీయూ భూముల విషయమై సీఎం రేవంత్‌రెడ్డి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, సీతక్కతో అత్యవసరంగా సమావేశం నిర్వహించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఈ సమావేశం నిర్వహించగా.. హెచ్‌సీయూలో నెలకొన్న ఆందోళనలపై సీఎం చర్చించారు. భూముల వివరాలను మంత్రులకు సీఎం అందజేశారు. కంచ గచ్చిబౌలి భూములపై ప్రభుత్వానికి ఉన్న హక్కులు, వాటిపై ప్రభుత్వ ప్రణాళికలతోపాటు ఈ అంశంలో ప్రభుత్వం ఎలా వ్యవహరించాలి అనే విషయాలపై మంత్రులకు దిశానిర్దేశం చేసినట్లు సమాచారం. అలాగే.. హెచ్‌సీయూలో విద్యార్థి సంఘం నేతలను, అక్కడి సిబ్బందిని రాజకీయంగా రెచ్చగొట్టి ఆందోళనలు చేస్తున్నారనే అంశాలను సైతం చర్చించినట్లు తెలిసింది. ఈ ఆందోళనలపై వ్యవహరించాల్సిన తీరు, ప్రజల్లోకి తప్పుడు సమాచారం వెళ్లకుండా ఎలా వ్యవహరించాలో విషయమై మంత్రులు పలు సూచినట్లు చేసినట్లు సమాచారం.

### ప్రజాసంఘాలతో భట్టి భేటీ

కంచ భూముల వ్యవహారంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రజాసంఘాలతో భేటీ అయ్యారు. ఇందులో ప్రొఫెసర్ హరగోపాల్, ఎమ్మెల్సీ కోదండరామ్‌తోపాటు పర్యావరణవేత్త, ప్రొఫెసర్ నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు. హెచ్‌సీయూ భూముల వివాదం, కేటాయింపులు, కోర్టు కేసులపై ప్రజాసంఘాలకు వివరాలు అందించినట్లు తెలిసింది.

## చిలీని అంటార్కిటికాకు గేట్‌వేగా చూస్తున్నాం

**ఢిల్లీ :** చిలీని అంటార్కిటికాకు గేట్‌వేగా చూస్తున్నామని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. భారత పర్యటనకు విచ్చేసిన చిలీ అధ్యక్షుడు గాబ్రియేల్ బోరిక్‌తో ప్రధాని భేటీ అయ్యారు. ఆర్థిక, వాణిజ్య, సామాజిక రంగాలతో సహా వివిధ ద్వైపాక్షిక అంశాలపై చర్చలు జరిపారు. అనంతరం మోడీ మాట్లాడుతూ..లాటిన్ అమెరికాలో చిలీ భారత్‌కు ఓ ముఖ్యమైన భాగస్వామి అని పేర్కొన్నారు. సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందంపై చర్చలు ప్రారంభించామని..వాటిని కొనసాగించాలన్నారు. ఆయుర్వేదం, సంప్రదాయ మెడిసిన్, వ్యవసాయ ఉత్పత్తుల సహకారంపై ఒప్పందాలు ఇరు దేశాలకు ప్రయోజనకరంగా ఉంటాయని ఆశిస్తున్నట్లు తెలిపారు.భారత్, చిలీల మధ్య ఎన్నో సాంస్కృతిక సారూప్యతలు ఉన్నాయని పేర్కొన్నారు. సమకాలీన సవాళ్లను సమర్థవంతంగా పరిష్కరించడానికి ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి , ఇతర ప్రపంచ సంస్థలలో సంస్కరణలు అవసరమని భావిస్తున్నామని.. అంతర్జాతీయ ఉద్రిక్తతలు, వివాదాలను చర్చల ద్వారా పరిష్కరించుకోవడానికి పిలుపునిచ్చామని తెలిపారు.గాబ్రియేల్ మాట్లాడుతూ భారత్ పర్యటన ద్వారా ఇరుదేశాల మధ్య బంధాలు మరింత బలోపేతం అయ్యే అవకాశం ఉందని అన్నారు. పరస్పరం సాంస్కృతిక సహకారం అందించుకుంటామని అన్నారు. 'షూట్ ఇన్ చిలీ' ప్రోగ్రాం ద్వారా భారత చిత్రపరిశ్రమతో కలిసి పని చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఐదు రోజుల పర్యటన నిమిత్తం మంగళవారం ఢిల్లీకి వచ్చిన చిలీ అధ్యక్షుడు రాజ్ ఘాట్ వద్ద మహాత్మా గాంధీకి నివాళులర్పించారు. అనంతరం హైదరాబాద్ హౌస్‌లో ప్రధాని మోదీతో చర్చల్లో పాల్గొన్నారు. పర్యటనలో భాగంగా ఆయన ఆగ్రా, ముంబయి, బెంగళూరుకు వెళ్లనున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఏర్పాటు చేయనున్న విందులో చిలీ అధ్యక్షుడు పాల్గొననున్నట్లు సమాచారం.

## సీఎంకు అది తప్ప.. ఇంకేం తెల్వదు

○ ఎంపీ అరవింద్

**విశ్వంభర, హైదరాబాద్ :** హెచ్ సీయూ భూములపై క్యాంపస్‌లో విద్యార్థులు గళమెత్తారు. ఈ మేరకు మంగళవారం మొత్తం తరగతుల బహిష్కరణకు విద్యార్థి సంఘాలు కూడా పిలుపునిచ్చాయి. ప్రభుత్వం ఒత్తిడి తీసుకొచ్చేలా నిరసనలను మరింత ఉధృతం చేయాలని వారు నిర్ణయించారు. ఈ నేపథ్యంలోనే హెచ్ సీయూలో 400 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న భూములను పరిశీలించి అక్కడున్న వాస్తవ పరిస్థితులను తెలుసుకునేందుకు బీజేపీ నేతలు హెచ్‌సీయూకి బయలుదేరేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలోనే ముందస్తుగా పోలీసులు బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి జూబ్లీహిల్స్‌లో తన నివాసంలో హౌజ్ అరెస్ట్ చేశారు. ఇక ఎమ్మెల్యే క్వార్టర్స్‌ను పోలీసులు చుట్టుముట్టి.. అక్కడి వచ్చిన ఎమ్మెల్యేలు ధన్‌పాల్ సూర్యనారాయణ, పాయల్ శంకర్, నాయకులు, కార్యకర్తలను అరెస్ట్ చేసి సమీప పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ క్రమంలోనే ప్రభుత్వంపై ఎంపీ ధర్మపురి అర్వింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డికి రియల్ ఎస్టేట్ తప్ప.. ఇంకేం తెలియదంటూ ఫైర్ అయ్యారు. అందుకే హెచ్‌సీయూ భూములను వేలం వేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రభుత్వ నిర్ణయాన్ని కూడా ఆ పార్టీ అనుబంధ సంస్థ ఎన్ఎస్‌యూఐ కూడా వ్యతిరేకిస్తోందని కామెంట్ చేశారు. రాహుల్ గాంధీ కమీషన్ తీసుకోకపోతే.. సీఎం రేవంత్ వెంటనే భూముల వేలాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. హెచ్‌సీయూలో ప్రభుత్వ చర్యలతో అక్కడున్న జింకలు, నెమళ్లు మృత్యువాత పడుతున్నాయని అన్నారు. ఆందోళన నేపథ్యంలో పోలీసులు అరెస్ట్ చేసిన విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని ఎంపీ ధర్మపురి అర్వింద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## నేనెవరికి తలొగ్గను : జీవన్ రెడ్డి

**విశ్వంభర, హైదరాబాద్ :** కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వంపై మరోసారి విరుచుకుపడ్డారు కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి. పార్టీలో దశాబ్దాల తరబడి పని చేస్తున్న వారిని కాదని, నిన్న గాక మొన్న వేరే పార్టీ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన వారికే అధిక ప్రాధాన్యత ఇవ్వడం పట్ల ఆయన మండిపడ్డారు. ఇకపై ప్రభుత్వ సంక్షేమ పథకాలను పార్టీ మారిన వారితోనే ప్రచారం చేయించుకోవాలని, వారే నియోజకవర్గ బరువు బాధ్యతలు మోయాలని ఎద్దేవా చేశారు. తాను ఎవ్వరికీ తలొగ్గను అని, తనపై ఎలాంటి ఆంక్షలు లేవని స్పష్టం చేశారు. తాను పార్టీ కోసం ఎంతో త్యాగం చేశానని, ఎంతో కష్టపడ్డాను అని.. సొంత కష్టంపై ఇంతదాకా వచ్చిన వాడిని అన్నారు. అలాంటి తాను ఎన్నటికీ ఇంకొకరికి భయపడేది లేదని తేల్చి చెప్పారు. ఏది తప్పో ఒప్పో బహిరంగంగా చెప్పే హక్కు తనకు ఉందని, తన భావాలను వ్యక్తీకరించే స్వేచ్ఛ ఎప్పటికీ ఉంటుందని, తన గొంతు నొక్కేయాలని చూడటం ఎవ్వరితరం కాదన్నారు. కాగా బీఆర్ఎస్ జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరడాన్ని జీవన్ రెడ్డి తీవ్రంగా వ్యతిరేకించారు. ఎన్నో దశాబ్దాలుగా నియోజక వర్గాన్ని కాపాడుతుంటే.. వేరే పార్టీ నుంచి వచ్చిన వారికి ఆ బాధ్యతలు అప్పగించాలని చూడటం పట్ల ఆయన తీవ్రంగా మండిపడ్డారు. ఈ వ్యవహారంపై పలుమార్లు బహిరంగగానే రాష్ట్ర నాయకత్వాన్ని విమర్శించారు.



## బీజేపీ విద్యార్థులను రెచ్చగొడుతోంది

### - అద్దంకి దయాకర్

**విశ్వంభర, హైదరాబాద్ :** రాష్ట్రంలో ప్రస్తుతం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వివాదంపై చర్చ నడుస్తోంది. ఎన్నో జీవరాశులకు నివాసస్థలమైన వర్సిటీ భూములను ప్రభుత్వం బలవంతంగా లాక్కుంటుందని వర్సిటీ విద్యార్థులు, ప్రజాసంఘాలు, ప్రజలు ఆరోపిస్తున్నారు. కాగా ఈ వివాదంపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్స్పందించారు. హెచ్సీయూ విద్యార్థులను బీజేపీ రెచ్చగొడుతోందని మండిపడ్డారు. వర్సిటీకి బీజేపీ సెంటు భూమి కూడా ఇవ్వలేదని, కాని ఇప్పుడు అవి తాము వర్సిటీకి ఇచ్చిన భూములు అన్నట్టు మాట్లాడుతుంటే హాస్యాస్పదంగా ఉందన్నారు.విద్యార్థులకు నష్టం జరిగే చర్యలు ప్రభుత్వం ఎప్పటికీ చేపట్టదని ఆయన హామీ ఇచ్చారు. ఆ భూములు ప్రభుత్వానివే అనడానికి తగిన పత్రాలు ఉన్నాయని.. ఇన్నాళ్ళు ఆ భూమిపై వివాదం కోర్టులో ఉండటం వలన అది వర్సిటీ భూమిగా పొరబడుతున్నారని తెలిపారు. ఆ 400 ఎకరాల భూమి ప్రభుత్వానిదే అని కోర్టు తీర్పు ఇచ్చిందని.. అందుకు అనుగుణంగానే ప్రభుత్వం ఆ భూమిని స్వాధీనం చేసుకుంటుందని వివరించారు. న్యాయస్థానాలకు లోబడే తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నాం తప్ప ఎవ్వరి భూములను లాక్కోవడం లేదని తెలియజేశారు.

## ప్రజలే ముందు.. ఆ తర్వాతే ఏదైనా

**విశ్వంభర, చినగంజాం:** ప్రజలే ముందు.. ఆ తర్వాతే మిగతా పనులని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ముందుండి నడిపించాలనే ఉద్దేశంతో క్షేత్రస్థాయిలో పని చేస్తున్నట్లు చెప్పారు. బాపట్ల జిల్లా చినగంజాం మండలం కొత్త గొల్లపాలెంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి పింఛన్లు అందించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన సభలో చంద్రబాబు మాట్లాడారు. రాష్ట్ర పునర్నిర్మాణం చేపట్టే బాధ్యత తీసుకుంటానని గతంలో చెప్పానని, ఆ మాట ప్రకారం ముందుకువెళ్తున్నామన్నారు.

''పెంచిన పింఛన్లను గత ఏప్రిల్ నుంచే అమలు చేస్తున్నాం. దివ్యాంగులకు రూ.6వేల పింఛన్లు ఇస్తున్నాం. కోటిన్నర కుటుంబాలకు గానూ 64 లక్షల మందికి పింఛన్లు అందజేస్తున్నాం. కొందరికి సంపాదించే దానికంటే ఎక్కువ ఆదాయం వస్తోంది. పింఛన్ల పంపిణీ కోసం ఏడాదికి రూ.33,100 కోట్లు ఖర్చవుతోంది. ఒకప్పుడు నొక్కిన బటన్లన్నీ నేను ఇచ్చే పింఛన్లతో సమానం. పింఛన్ల రూపంలో నెలకు రూ.2,722 కోట్లు ఖర్చు చేస్తున్నాం. గతంలో ఒక నెల పింఛన్ తీసుకోకపోతే ఆ డబ్బు వచ్చే పరిస్థితి లేదు. ఒక నెల తీసుకోకపోతే.. రెండు లేదా మూడో నెల తీసుకునే అవకాశం ఇచ్చాం. రెండు నెలలు పింఛన్లు తీసుకోని వారు 93,300 మంది ఉన్నారు. మిగుల్చుకోవాలంటే నెలకు రూ.76 కోట్లు ప్రభుత్వానికి మిగులుతుంది. పేదలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో అదనంగా రూ.76 కోట్లు ఇస్తున్నాం. పేదరికం లేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.

అమరావతిలో చురుగ్గా పనులు..

అధికారంలోకి వచ్చాక చాలా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం. రాజధాని అమరావతిని గాడిలో పెట్టాం. అక్కడ పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి. రాజధాని అభివృద్ధి చెందితే ఆదాయం వస్తుంది. దాని ద్వారా మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అందించేందుకు అవకాశం కలుగుతుంది. మూడు నాలుగేళ్లలో మళ్లీ అమరావతికి పూర్వ వైభవం తీసుకొచ్చే బాధ్యతను ఈ ప్రభుత్వం తీసుకుంటుంది. రాష్ట్రానికి పోలవరం జీవనాడి. 2027 నాటికి ఆ ప్రాజెక్టును పూర్తిచేసి నదుల అనుసంధానానికి శ్రీకారం చుడతాం. గత పాలకులు విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను దివాళా తీయించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.11వేలకోట్లు కేంద్రం ఇచ్చింది. స్టీల్ ప్లాంట్ కూడా గాడిన పడింది. విశాఖకు రైల్వే జోన్ వచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల మరమ్మతుల చేపట్టాం. మిగిలిన చోట కూడా పూర్తిచేస్తాం. ఈనెలలో మెగా డీఎస్సీ ప్రక్రియ ప్రారంభించి జూన్‌లోపు ఉద్యోగాలు ఇస్తాం'' అని చంద్రబాబు అన్నారు.

## పామ్ రైతులకు మంచి రోజులు వచ్చాయి..

(మొదటి పేజీ తరువాయి)

లబ్ధి చేకూరనుందని వెల్లడించారు. మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొంటూ రేవంత్‌సర్కార్‌వ్యవసాయానికి ప్రాధాన్యత ఇస్తూ రైతు భరోసా, రుణమాఫీ పథకాలను రైతులకు అందిచడం ద్వారా వ్యవసాయ రంగం లాభదాయకంగా మారిందన్నారు. రాష్ట్రంలో పంట మార్పిడి ఆవశ్యకత, వంటనూనెల డిమాండును దృష్టిలో ఉంచుకొని ఆయిల్ పామ్ సాగును పెద్ద ఎత్తున చేపట్టడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు.రాష్ట్రంలోని 31 జిల్లాల్లో ఆయిల్ పామ్ సాగు విస్తరణ చేపట్టేందుకు 14 కంపెనీలకు అనుమతులివ్వడం జరిగిందని, ఇప్పటివరకు సుమారు 2.43 లక్షల ఎకరాలను ఆయిల్ పామ్ సాగులోకి తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. ఆయిల్ పామ్ తోటల యాజమాన్యం అంతర పంటల సాగు కోసం 45,548 మంది రైతుల ఖాతాలలోకి రు.72 కోట్లను మా ప్రభుత్వం జమ చేసిందన్నారు. రైతులకు అధిక ధరలను అందించి, ఆయిల్ పామ్ సాగును లాభసాటిగా చేసి కొత్త రైతులను ప్రోత్సహించడానికి అన్ని చర్యలు తీసుకుంటామన్నారు.ముడి పామ్ ఆయిల్ పై దిగుమతి సుంకాన్ని తిరిగి విధించి దేశీయ పామ్ ఆయిల్ రైతులను ప్రోత్సహించుటకు చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం ద్వారా ముడి పామ్ ఆయిల్ దిగుమతిపై సుంకాన్ని 27.5 శాతానికి పెంచిందన్నారు. మా ప్రభుత్వం వచ్చిన ప్రారంభంలో టన్ను ఆయిల్ పామ్ గెలల ధర రూ.14,174 ఉండగా, ఈ నెల టన్ను ఆయిల్ పామ్ గెలల ధర రూ.21 వేలకు పెరిగిందని అన్నారు. పెరుగుతున్న ధరలను దృష్టిలో ఉంచుకొని పెద్ద మొత్తంలో రైతులు ముందుకు వచ్చి ఆయిల్ పామ్ సాగు చేపట్టాలని కోరారు.

## ప్రజలు ప్రభుత్వంపై పెట్టుకున్న
# నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తాం



**విశ్వంభర, హుస్నాబాద్ :** ప్రజలు ప్రభుత్వంపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం చారిత్రాత్మక నిర్ణయమని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని బుడగ జంగాల కాలనీలో పౌరసరఫరాల శాఖ తెలంగాణ ప్రభుత్వం ద్వారా తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ పథకంలో పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తెల్ల రేషన్ కార్డు మహిళలకు సన్న బియ్యం పంపిణీ చేశారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ... ఉగాది రోజున సీఎం రేవంత్ రెడ్డి హుజూర్ నగర్ లో సన్న బియ్యం కార్యక్రమ పథకాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 17,263 చౌక ధర దుకాణాల ద్వారా 2,91,000 వేల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ఏప్రిల్ 1 నుంచి తెలంగాణ వ్యాప్తంగా జరుగుతుందన్నారు. ప్రజలకు మంచి ఆహారం ఇవ్వాలనే సదుద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం భావిస్తుందని అందులో భాగంగానే సన్న బియ్యం కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలని ఉన్నప్పటికీ గత ప్రభుత్వం చేసిన రూ.7 లక్షల కోట్లకు మిత్తికి మిత్తి కట్టడానికే సరిపోతుందని, అయినప్పటికీ ప్రభుత్వం ప్రజా ఉపయోగ కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు.5 సంవత్సరాల్లో అనేక సంక్షేమ కార్యక్రమాలు కాలానుగుణంగా చేపడుతూ అమలు చేసుకుంటూ పోతామని మంత్రి తెలియజేశారు.

**తూకంలో మోసం జరిగితే చర్యలు తప్పవు**

హుస్నాబాద్ మండలంలోని పోతారం (ఎస్) లో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సెర్ప్ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. అనంతరం వరి ధాన్యం తేమ శాతంను పరిశీలించి హమాలీలతో, మహిళలతో ముచ్చటించారు. వడ్లను కొనుగోలు కేంద్రం వద్దకే తీసుకురావాలని, మద్దతు ధర పొందాలని అంతేగాని పచ్చి వడ్ల పేరుతో పొలాల వద్దనే రైతులు అమ్ముకునే ప్రయత్నం చేయొద్దని విజ్ఞప్తి చేశారు. తూకంలో మోసం లేకుండా డబ్బులు చెల్లించే విషయంలో కూడా ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గతంలో ఒక ఆసామి ఒక గ్రామంలో ధాన్యం కొనుగోలు చేసుకుని పోయి డబ్బులు ఇవ్వలేదని కొంతమంది రైతులు తన దృష్టికి తీసుకువచ్చారని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా, మోసపోకుండా ఉండడానికి రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్దనే అమ్ముకోవాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా 8 వేల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించుకుంటున్నామని, రాష్ట్రవ్యాప్తంగా పండించిన వరి ధాన్యం కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.
రైతులకు మేలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని వ్యవసాయ పనిముట్లు, సన్న వడ్లకు బోనస్ లాంటివి ఇస్తూ వారిని బలోపేతం చేస్తామన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు ఉద్యోగులకు మహిళలకు సంక్షేమ పథకాలకు ఎక్కడ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. తూకం విషయంలో ఎక్కడ ఇబ్బందులు తలెత్తిన, అదనపు తూకం వేసిన చర్యలు తప్పవన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు ద్వారా కాలువలు త్వరగా పూర్తి చేసి పంటలకు నీళ్లు అందిస్తామని, త్వరలోనే నీళ్లు తీసుకువచ్చే బాధ్యత నాది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మను చౌదరి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి, పీఏసీ చైర్మన్ శివయ్య, వ్యవసాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కేబినెట్ విస్తరణలో రంగారెడ్డి ఎమ్మెల్యేలకు చాన్స్ ఇవ్వండి..
**- హైకమాండ్‌కు జానారెడ్డి లేఖ**



**విశ్వంభర, హైదరాబాద్ :** తెలంగాణ కేబినెట్ విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తోంది. ఇప్పటికే ఆశావహుల జాబితాను హైకమాండ్‌కు పంపించినట్లు గాంధీభవన్ వర్గాలు చెబుతున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా మరో ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. తమ ప్రాంతం వారికి కూడా ప్రాతినిధ్యం కల్పించాలని అధిష్ఠానానికి కాంగ్రెస్ సీనియర్ లీడర్ జానారెడ్డి రిక్వెస్ట్ చేశారు. కేబినెట్ విస్తరణలో ఉమ్మడి హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలకు ప్రాధాన్యత ఇవ్వాలని మంగళవారం ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్‌కు లేఖ రాశారు. ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ ఎమ్మెల్యేలకి మంత్రివర్గంలో చోటు కల్పించాలని లేఖలో కోరారు. ఈ నిర్ణయం వల్ల ప్రజలకు ప్రయోజనమే కాకుండా, కాంగ్రెస్ పార్టీకి, తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి దోహద పడుతుందని పేర్కొన్నారు.కాగా, ఇప్పటికే తమ వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించాలని మాదిగ, లంబాడి, బీసీ సామాజికవర్గ ఎమ్మెల్యేలు ఇటీవల అధిష్ఠానానికి లేఖలు రాసిన విషయం తెలిసిందే. ఏఐసీసీ నేతలు రాహుల్ గాంధీ, ఖర్గే, కేసీ వేణుగోపాల్, పార్టీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌లకు తమ వినతులను మెయిల్, ఫ్యాక్స్ ద్వారా పంపారు. ఇక ఏప్రిల్ 3న మంత్రి వర్గ విస్తరణ ఉండే చాన్స్ ఉందని ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో ఆరు మంత్రి పదవులు ఖాళీగా ఉండగా.. ఇందులో నాలుగింటిని భర్తీ చేయాలని భావిస్తున్నట్లు సమాచారం.

## సరకు రవాణాలో దక్షిణ మధ్య రైల్వేకి
# రికార్డు స్థాయి ఆదాయం



**విశ్వంభర, హైదరాబాద్:** సరకు రవాణా రంగంలో దక్షిణ మధ్య రైల్వే (ద.మ.రైల్వే) 202425 ఆర్థిక సంవత్సరంలో రికార్డు స్థాయిలో ఆదాయాన్ని గడించింది. సరకు రవాణా విభాగంలో 144.140 మిలియన్ టన్నుల అత్యుత్తమ సరకు రవాణాను సాధించి రూ.13,825 కోట్ల ఆదాయం ఆర్జించింది. జోన్ ప్రారంభమైనప్పటి నుంచి ఇదే అత్యుత్తమ రికార్డు అని ద.మ.రైల్వే వెల్లడించింది. 2023 24లో సమకూరిన ఆదాయంతో పోల్చితే ఇది 2 శాతం ఎక్కువని పేర్కొంది. దక్షిణ మధ్య రైల్వే సిబ్బంది అసాధారణ, సమష్టి కృషి, అన్ని విభాగాల మధ్య సమర్థవంతమైన సమన్వయం ఫలితంగా రికార్డు స్థాయిలో ఆదాయాన్ని ఆర్జించినట్లు ద.మ.రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ పేర్కొన్నారు.

# మీ ఎమోషన్స్ ఇక్కడొద్దు
**గాంధీ మునిమనవడి పిటిషన్ కొట్టివేత**



**ఢిల్లీ:** సబర్మతి ఆశ్రమం ఆధునికీకరణ అంశంపై మహాత్మా గాంధీ మునిమనవడు తుషార్ గాంధీ వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. దీనిని భావోద్వేగాలతో ముడిపెట్టొద్దని సూచించింది. ఇంతకీ విషయం ఏంటంటే..?గుజరాత్ అహ్మదాబాద్‌లోని సబర్మతి ఆశ్రమాన్ని రూ.1200కోట్లతో ఆధునికీకరించాలని గతంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దానిని 2022లో గుజరాత్ హైకోర్టు సమర్థించింది. అయితే తుషార్ గాంధీ ఈ నిర్ణయాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. గుజరాత్ ప్రభుత్వ ప్రతిపాదిత ప్రాజెక్టు ఆశ్రమం టోపోగ్రఫీ మారిపోతుందని..నైతికత దెబ్బతింటుందని పేర్కొన్నారు. ఈ పిటిషన్ విచారణలో భాగంగా అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ''మీ భావోద్వేగాలను ఈ అంశంతో ముడిపెట్టవద్దు. మనం ముందుకు వెళ్తున్నాం. ఈ దేశం ముందుకు వెళ్తోంది. ఇలాంటి అంశాలను ఇతర కోణాల్లో చూడాలి'' అని కోర్టు ఆ పిటిషన్‌ను తోసిపుచ్చింది. తాము అన్ని అంశాలను పరిశీలించామని, అభ్యంతరం చెప్పడానికి ఏమీ లేదని వ్యాఖ్యానించింది.

# బాణసంచా గోదాంలో పేలుడు..
**21కి చేరిన మృతులు**



**బనస్కంతా:** గుజరాత్‌లో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. బనస్కంతా జిల్లాలోని ఓ బాణసంచా గోదాంలో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో మృతుల సంఖ్య 21కి పెరగ్గా.. ఆరుగురికి గాయాలైనట్లు పోలీసులు వెల్లడించారు. ఈ పేలుడు ధాటికి కూలిన భవన శిథిలాల కింద మరికొందరు చిక్కుకున్నట్లు తెలుస్తోంది.బనస్కంతా జిల్లా కేంద్రానికి 30 కి.మీల దూరంలోని దీసా పారిశ్రామిక ప్రాంతంలోని గోదాములో మంగళవారం ఉదయం 9.45గంటల సమయంలో ఈ దుర్ఘటన చోటుచేసుకుందని అధికారులు తెలిపారు. మృతులు మధ్యప్రదేశ్‌లోని హర్దా, దెవాస్ జిల్లాలకు చెందినవారిగా గుర్తించినట్లు జిల్లా కలెక్టర్ మిహిర్ పటేల్ తెలిపారు. 19 మంది మృతదేహాలను గుర్తించామని.. మిగతా ఇద్దరి వివరాలను గుర్తించేందుకు డీఎన్ఏ నమూనాలను సేకరించినట్లు తెలిపారు. పేలుడు తీవ్రతకు కార్మికుల శరీర భాగాలు 200300 మీటర్ల దూరం వరకు ఎగిరిపడ్డాయి. ఆ భవనం శ్లాబ్ కూలిపోయింది. దీంతో అదే ఆవరణలో నివసిస్తున్న కార్మికుల కుటుంబ సభ్యులు సైతం ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై గుజరాత్ మంత్రి రిషికేశ్ పటేల్ మీడియాతో మాట్లాడారు. ఏడు అగ్నిమాపక బృందాలు, ఎనిమిది అంబులెన్సులు, ఎస్‌డీఆర్ఎఫ్ బృందం, నాలుగు బుల్డోజర్లతో సహాయక చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. పేలుడు తర్వాత గోడౌన్ స్లాబ్ కూలిపోవడంతో ప్రాణనష్టం సంభవించిందని ఎస్పీ అక్షయ్‌రాజ్ మక్వానా తెలిపారు. పేలుడుకు గల కారణాన్ని తెలుసుకొనేందుకు ఫోరెన్సిక్ బృందాలు ప్రయత్నిస్తున్నాయన్నారు. ఈ గోదాంలో అక్రమంగా బాణసంచా నిల్వ చేస్తున్నారని తేలింది. పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి, దర్యాప్తు కోసం ఐదు బృందాలను ఏర్పాటు చేశారు. డిప్యూటీ ఎస్పీ స్థాయి అధికారి నేతృత్వంలో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను సైతం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీసా సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ (SDM) నేహా పంచల్ మాట్లాడుతూ.. గోదాంలో మొదట్లో బాణసంచా నిల్వ చేసేందుకు లైసెన్స్ ఉందని.. కానీ డిసెంబర్ 31, 2024న గడువు ముగిసిన తర్వాత లోపాల కారణంగా దాన్ని పునరుద్ధరించలేదన్నారు. లైసెన్స్ గడువు ముగిసిన తర్వాత వారు పునరుద్ధరణ కోసం దరఖాస్తు చేసుకున్నారు. యూనిట్‌లో సరైన సౌకర్యాలు లేవని అధికారులు గుర్తించి.. లైసెన్స్ పునరుద్ధరణ ప్రక్రియ నిలిపివేసినట్లు తెలిపారు.

**ప్రధాని మోదీ దిగ్భ్రాంతి..**

ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ, గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రధాని సహాయ నిధి నుంచి రూ.2లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.4లక్షల చొప్పున ఆర్థికసాయం ప్రకటించారు. క్షతగాత్రులకు చెరో రూ.50వేలు చొప్పున ప్రకటించారు. మరోవైపు, మధ్యప్రదేశ్ సీఎం ఈ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. తమ రాష్ట్రం నుంచి కార్మికులు అక్కడ మృతి చెందడంతో వారికి రూ.2లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా, క్షతగాత్రులకు రూ.50వేలు చొప్పున సాయం ప్రకటించారు.



హాల్లో బిసి చలో ఢిల్లీ పేరుతో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బుధవారం జరగనున్న ధర్నా కార్యక్రమంలో పాల్గొనేందుకు హైదరాబాద్ శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఢిల్లీకి బయలుదేరిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండ సురేఖ, విప్ లు అది శ్రీనివాస్, బీర్ల అయిలయ్యా, ఎమ్మెల్యేలు రాజ్ ఠాగూర్, శ్రీహరి, శంకరయ్య తదితరులు.
- విశ్వంభర, హైదరాబాద్

## ఆర్థిక వనరుల సమీకరణ కోసం పర్యావరణాన్ని
# నాశనం చేయడం భావ్యం కాదు



**విశ్వంభర, హైదరాబాద్ :** హైదరాబాద్ కంచా గ్రామం, గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూములు వేలం వేయాలని రేవంత్ రెడ్డి సర్కార్ తీసుకున్న నిర్ణయించడంపై కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి సోషల్ మీడియా వేదికగా స్పందించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్లక్ష్య చర్యను తాను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. పర్యావరణ విధ్వంసాన్ని వెంటనే ఆపాలని రేవంత్ ప్రభుత్వానికి ఆయన సూచించారు. హైదరాబాద్ పర్యావరణానికి ఎంతో తోడ్పాటును అందిస్తున్న ఈ ప్రదేశాలను రక్షించాలని సీఎం రేవంత్ రెడ్డిని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కోరారు. ఈ 400 ఎకరాల భూమిని వేలం వేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కరెక్ట్ కాదని ఆయన తన అభిప్రాయాన్ని వెల్లిబుచ్చారు. జీవవైవిధ్యాన్ని నాశనం చేయడం దారుణమని ఆయన పేర్కొన్నారు. నిధుల సమీకరణ కోసం ఈ తరహా చర్యలు చేపట్టడం ఏంటని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. ఈ నిర్ణయం అమలు అయితే గొప్ప వృక్షజాలంతోపాటు జంతుజాలం తుడిచిపెట్టుకు పోవడం ఖాయమన్నారు. ప్రతిపక్షాల గొంతు నొక్కడం..విద్యార్థులను అణచివేయడం..చెట్లను నరికివేయడంతోపాటు పచ్చదనం, జీవవైవిధ్యాన్ని నాశనం చేయడం దారుణమని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం వేలం వేయాలని నిర్ణయం తీసుకున్న ఈ 400 ఎకరాల భూమికి ఆనుకుని జీవవైవిధ్యానికి నెలవైన అనేక వృక్షజాలం, జంతుజాలం, సరస్సులు ఉన్నాయని పేర్కొన్నారు.ఈ ప్రాంత జీవవైవిధ్యాన్ని నాశనం చేస్తున్నప్పుడు.. జాతీయ పక్షులైన నెమళ్ల వేస్తోన్న కేకలు వినడం హృదయ విదారకంగా ఉందన్నారు. హెచ్.సీ.యూ వంటి ఎంతో పేరున్న విద్యా సంస్థలను ఆక్రమించుకోవాలనే ఆలోచనను కిషన్ రెడ్డి ఖండించారు. విద్యార్థుల గొంతులను నొక్కడం భావ్యం కాదన్నారు. ఇప్పటికే ఇదే అంశంపై సీఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి కొద్ది రోజులు క్రితం లేఖ రాశారు. 400 ఎకరాల ప్రభుత్వ భూముల వేలం ప్రక్రియను వెంటనే నిలిపేయాలని ఆ లేఖ కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు.

# రాజకీయాలు నాకు ఫుల్‌టైమ్ జాబ్ కాదు
**- యోగి ఆదిత్యనాథ్**

**లక్నో :** ప్రధాని నరేంద్ర మోడీ వారసత్వం గురించి మహారాష్ట్ర అధికార, ప్రతిపక్షాల మధ్య వాగ్వాదాలు జరిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తన రాజకీయ జీవితంపై యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ''నేను రాష్ట్రానికి ముఖ్యమంత్రిని. పార్టీ నన్ను యూపీ ప్రజల కోసం నియమించింది. అందుకే రాష్ట్రాభివృద్ధి కోసం పని చేస్తున్నాను. ఇక పాలిటిక్స్ నాకు ఫుల్‌టైమ్ జాబ్ కాదు. వాస్తవానికి నేను ఒక యోగిని' అని ఆయన పేర్కొన్నారు. ప్రతి పనికి ఒక కాలపరిమితి ఉంటుందని.. అదే విధంగా తన రాజకీయ జీవితానికి కూడా పరిమితి ఉంటుందని అన్నారు. జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో మట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బీజేపీ హైకమాండ్‌తో తనకు విభేదాలు ఉన్నాయని వస్తున్న వార్తలను యోగి ఖండించారు. తనకు పార్టీ ఇచ్చిన అవకాశం వల్లే ఇక్కడ కూర్చున్నానని.. పార్టీ పెద్దలతో విభేదాలు ఉంటే ముఖ్యమంత్రి స్థానంలో కొనసాగేవాడిని కాదని అన్నారు. ఎవరో ఒకరు తప్పుడు ప్రచారాలు చేస్తూనే ఉంటారని.. వాటిని తాను పట్టించుకోనని స్పష్టం చేశారు.
ఆదివారం నాగ్‌పూర్‌లోని సంఘ్ ప్రధాన కార్యాలయాన్ని ప్రధాని నరేంద్ర మోడీ సందర్శించడంపై శివసేన (యూబీటీ) నేత సంజయ్ రౌత్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గత పదేళ్లలో ఎన్నడూ ఆర్ఎస్ఎస్ కార్యాలయానికి వెళ్లని ప్రధాని ఇప్పుడు వెళ్లడం వెనక ముఖ్యమైన కారణం ఉండొచ్చని అన్నారు. ఆయన పదవీవిరమణ చేయాలని యోచిస్తున్నారని.. తన రిటైర్మెంట్ ప్రణాళికల గురించి ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్‌తో చర్చలు జరపడానికే అక్కడికి వెళ్లి ఉంటారని అభిప్రాయం వ్యక్తంచేశారు. దేశ రాజకీయ నాయకత్వంలో ఆరెస్సెస్ మార్పు కోరుకొంటోందని, మోడీ వారసుడు మహారాష్ట్ర నుంచే వస్తాడని అన్నారు. ఆయన వ్యాఖ్యలను మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ కొట్టిపడేశారు. ఈ నేపథ్యంలో యోగి ఆదిత్యనాథ్ మాటలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.



# కంచ గచ్చిబౌలి భూముల విషయంలో జోక్యం చేసుకోండి
**○ కేంద్ర అటవీ శాఖ మంత్రికి తెలంగాణ బీజేపీ విజ్ఞప్తి**

**ఢిల్లీ :** రంగారెడ్డి జిల్లాలోని కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూములపై రాజకీయంగా దుమారం రేగుతోంది. భూముల వేలాన్ని ఉపసహంహరించుకోవాలని డిమాండ్ చేస్తోంది బీజేపీ. దీనిపై ఢిల్లీ స్థాయిలో పోరాటం చేస్తోంది. ఇప్పటికే తెలంగాణ నేతల బృందం.. కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్‌ను కలిసి లేఖను అందజేసింది. తాజాగా తెలంగాణ బీజేపీ నేతలు.. కేంద్ర పర్యావరణం, అడవుల శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్‌ను కలిశారు. కంచ గచ్చిబౌలి భూముల విషయంలో జోక్యం చేసుకోవాలని ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి పేరిట లేఖను అందజేశారు.కంచ గచ్చిబౌలి గ్రామంలో ప్రభుత్వం వేలం వేయదలిచిన భూమిలో.. దట్టమైన చెట్లు, గడ్డి భూములు, వృక్ష సంపద, సరస్సులతో కూడిన అడవి ఉందని బీజేపీ ఎంపీలు కేంద్ర అటవీ శాఖ మంత్రికి అందజేసిన లేఖలో పేర్కొన్నారు.
దీనికి తోడు అడవిలో 'పుట్టగొడుగుల శిలలుగా' పేరొందిన ప్రత్యేకమైన రాతి నిర్మాణాలు ఉన్నాయని ప్రస్తావించారు. దాదాపు 237 జాతుల పక్షులు, నెమళ్ళు, మచ్చల జింకలు, నక్షత్ర తాబేళ్లు, ఇండియన్ రాక్ పైథాన్ వంటి వాటికి ఈ అటవీ ప్రాంతం ఒక ముఖ్యమైన పర్యావరణ ఆవాసం అని లేఖలో రాసుకొచ్చారు. అడవి లక్షణాలను కలిగి ఉన్న అన్ని ప్రాంతాలు.. "డీమ్డ్ ఫారెస్ట్స్" జాబితాలోకే వస్తాయని.. 12.12.1996 న గౌరవనీయ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పులో ఉందని లేఖలో ప్రస్తావించారు.
ప్రస్తుతం వివాదంలో ఉన్న భూమి రెవెన్యూ లేదా అటవీ రికార్డులలో అధికారికంగా అడవిగా వర్గీకరించబడనప్పటికీ.. దాని లక్షణాలు, పర్యావరణ విలువ ఆధారంగా అటవీ ప్రాంతంగా బేరీజు వేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.గౌరవనీయ సుప్రీంకోర్టు నిర్దేశించిన చట్టం ప్రకారం, కాంచా గచ్చిబౌలి గ్రామంలో ఉన్న 400 ఎకరాల భూమి డీమ్డ్ ఫారెస్ట్‌గా అర్హత పొందిందని లేఖలో పొందుపరిచారు. అందువల్ల ఆ భూమి అటవీ సంరక్షణ చట్టం 1980 కింద రక్షిత పరిధిలోకి వస్తుందని ఎంపీలు కేంద్రం అటవీ శాఖ మంత్రికి ఇచ్చిన లేఖలో ప్రధానంగా హైలెట్ చేశారు. అయితే, తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (TGIIC) అక్కడ లేఅవుట్ వేసి.. వృక్షసంపదను చట్టవిరుద్ధంగా తొలగించడం ప్రారంభించిందని ఫిర్యాదు చేశారు. దీనిపై రాష్ట్రం... కేంద్ర ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతి పొందలేదని లేఖలో పేర్కొన్నారు. అడవిని తొలగించి లేఅవుట్ అభివృద్ధి చేసే ప్రక్రియను ప్రారంభించే ముందు పర్యావరణానికి ఎంతో మేర హాని జరుగుతుందని కూడా రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేయలేదని పేర్కొన్నారు. ఈ విషయంలో జోక్యం చేసుకుని అటవీ సంపదను కాపాడుకోవడానికి తగిన చర్యలు తీసుకోవాలని కేంద్రమంత్రి భూపేంద్ర యాదవ్‌ను.. బీజేపీ ఎంపీల బృందం అభ్యర్థించింది.



# జన గణనకు జై కొడదాం




> మనదేశంలో దశాబ్దానికి ఒకసారి జన గణన జరగడం సర్వసాధారణం పరిపాలన సౌలభ్యం ఆర్థిక అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు వనరుల సమ పంపిణీ దేశాభివృద్ధికి ప్రణాళిక రచించడం తదితరుల అంశాల దృశ్య జనగణన ఎంతో ప్రాధాన్యం సంతరించుకున్నది మన దేశంలో 2011లో చివరిసారిగా జన గణన జరిగింది ఆ తర్వాత 2021 లో జరగాల్సిన జనాభా లెక్కల ప్రక్రియ కరోనా మహమారి కారణంగా వాయిదా పడుతూ వస్తున్నది.

దేశంలో పరిస్థితులు చక్కబడడంతో ఈ ఏడాది లేదా వచ్చే ఏడాది మొదట్లో కచ్చితంగా జనగణన ప్రక్రియ చేపట్టవలసిన అవసరం ఉన్నది ఎందుకంటే దేశ జనాభా లెక్కలపై ఒక స్పష్టత వస్తేనే డీలిమిటేషన్ తో పాటు మహిళా రిజర్వేషన్ చట్టం అమలుకు మార్గం సుఖం అవుతుంది అయితే ఇప్పటికి జనగణపై ఎలాంటి ప్రకటన చేయలేదంటే కేంద్ర ప్రభుత్వానికి ఈ అంశంపై స్పష్టత లేదని మనకు అర్థమవుతున్నది. దేశంలో జన గణనతో పాటు డీలిమిటేషన్ ప్రక్రియలకు ఎంతో చరిత్ర ఉన్నది.ప్రతిపదేళ్లకు ఒకసారి జనగణన జరిగినట్టే దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత ఇప్పటివరకు నాలుగు సార్లు డీ లిమిటేషన్ ప్రక్రియ జరిగింది .భిన్నత్వంలో ఏకత్వం కలిగిన మన దేశంలో ఆ సేతు హిమాచలం వరకు అన్ని ప్రాంతాలకు సమన్యాయం సమ ప్రాతినిధ్యం కల్పించేందుకు సమతుల్యత పాటించేందుకుగాను

డీ లిమిటేషన్ ప్రక్రియను అమలు చేశారు. స్వాతంత్ర అనంతరం 1951 లో మొదటిసారి జన గణన ప్రక్రియ చేపట్టారు ఆ మరుసటి ఏడాది 1952 లో జస్టిస్ చంద్రశేఖర్ అయ్యర్ నేతృత్వంలో మొట్టమొదటి డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు చేశారు ఆ కమిషన్ సిఫార్సుల ఆధారంగా అందులో 52 లో మొదటిసారిగా నియోజకవర్గాలు ఏర్పాటు చేశారు ఆ తర్వాత 1961 లో జనాభా లెక్కల ఆధారంగా పనుల1962 లో రెండోసారి నియోజకవర్గాల పునర్విభజన చేశారు ఈసారి 494 ఈరోజు వర్గాలను 522 కు పెంచారు ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఉన్న రాష్ట్రాలలో అసెంబ్లీ నియోజకవర్గాలు కూడా పెంచారు.

1956లో రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఉమ్మడి ఏపీ ఏర్పడినాక జరిగిన మొట్టమొదటి డీలిమిటేషన్ ప్రక్రియ ఇదే కావడం గమనార్హం అనంతరం 1971లో జనగణ ఆధారంగా 1976లో మూడోసారి నియోజకవర్గం పునర్విభజన చేశారు జస్టిస్ కేల్ కపూర్ నేతంలోని డీలిమిటేషన్ కమిషన్ సిఫార్సులు ఆధారంగా లోక్సభ నియోజకవర్గాల సంఖ్య 522 నుంచి 543 కు పెంచారు.

అంతేకాదు 2001 వరకు లోక్సభ నియోజకవర్గాల సంఖ్యను యధాతధిగా ఉంచాలని 42వ రాజ్యాంగ సవరణ చేశారు. అప్పటికే 1971 జనగణన ఆధారంగా ఉత్తర దక్షిణ రాష్ట్రాల్లో జనాభా వ్యత్యాసాన్ని గ్రహించిన నాటి కేంద్ర ప్రభుత్వం కొన్నేళ్లపాటు యధాతద స్థితిని కొనసాగించాలని 42వ రాజ్యాంగ సవరణ చేసింది. పాతికేళ్ల తర్వాత 2001 జనాభా లెక్కల ఆధారంగా డీలిమిటేషన్ చేపట్టారు. జస్టిస్ కుల్దీప్ సింగ్ కమిషన్ సిఫార్సుల మేరకు లోక్సభ నియోజకవర్గం 2026 తర్వాత జరిగే మొదటి జనగాన్న ఆధారంగా మాత్రమే డీలిమిటేషన్ ప్రక్రియ చేపట్టాలని 84వ రాజ్యాంగ సవరణ చేశారు.

ఇప్పుడు కేంద్ర ప్రభుత్వము జనగణన చేపట్టేందుకు సన్నహాలు చేస్తుండటంతో సరికొత్త వివాదం రాజుకున్నది. ప్రస్తుత జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ ప్రక్రియ చేపట్టే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తుండడంతో దక్షిణాదిన ఆందోళన వ్యక్తం అవుతున్నాయి .తాజా జనాభా లెక్కల ప్రకారం నియోజకవర్గ సంఖ్య పెంచితే దక్షిణాదికి భారీ నష్టం జరుగుతుందని నూటికి నూరుపాలు నిజం. జనాభా నియంత్రణ పాటించాలన్న కేంద్ర ప్రభుత్వం ఆదేశాలను దక్షిణాది రాష్ట్రాలు అమలు చేశాయి. గత రెండు దశాబ్దాలుగా దక్షిణాది రాష్ట్రాలు జనాభా నియంత్రణలో విజయ సాధించగా ఉత్తరాదిలో భారీగా జనాభా పెరిగింది .ఈ నేపథ్యంలో దక్షిణాదిల నియోజకవర్గాల సంఖ్య చాలా తక్కువగా ఉత్తరాదిలో భారీగా పెరిగే అవకాశం ఉన్నది .ఇదే జరిగితే జనాభా నియంత్రణ పాటిస్తూ అభివృద్ధిలో దూసుకెళ్తున్న దక్షిణాదికి అన్యాయం జరిగినట్టు అవుతుంది. పార్లమెంట్లో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం గణనీయంగా తగ్గుతుంది దక్షిణాది అవసరం లేకుండానే కేంద్ర ప్రభుత్వం ఏర్పడుతుంది తద్వారా ఢిల్లీలో మన వాణి బాణి వినిపించే అవకాశం లేకుండా పోతుంది. అందుకే 1971 జనాభా ఆధారంగా ప్రస్తుతం కొనసాగుతున్న నిష్పత్తి ప్రకారమే ఆయా రాష్ట్రాలు నియోజకవర్గాల సంఖ్యను పెంచాలని వాదన వినిపిస్తున్నాయి.దేశంలో ఇప్పటికే వందల 71 నాటి జనాభా లెక్కల ఆధారంగా లోక్సభ నియోజకవర్గాలు కొనసాగుతున్నాయి 2026 తర్వాత జరిగే జనగణన వరకు దీనిని పొడిగించారు వాస్తవానికి 84 రాజ్యాంగ సవరణ ప్రకారము 2026 తర్వాత జరిగే మొదటి జనగణ ఆధారంగా డీలిమిటేషన్ ప్రక్రియ చేపట్టాలి. ఇప్పుడు జరగబోయేది 2021 జనాభా లెక్కలు అంటే రాజ్యాంగ సవరణ ప్రకారం ప్రస్తుతం జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన చేపట్టేందుకు వీలు లేదు అందుకు రాజ్యాంగం అనుమతించదు.2026 లో తర్వాత జరగబోయే జనగణన అంటే 2021 లెక్కల ప్రకారం పునర్విభజన జరగాల్సి ఉన్నది .ఏపీ పునర్విభజన చట్టం ప్రకారము రెండు తెలుగు రాష్ట్రాలలో అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్య కూడా పెరగాల్సి ఉన్నది. అందుకు ముందుగా జనగణన జరగాలి. జనాభా లెక్కలు తీస్తేనే డీలిమిటేషన్ అయినా మహిళా రిజర్వేషన్ అయిన అమలుకు ఆస్కారం ఉంటుంది. అందువల్ల రాజకీయ పార్టీలు మేధావులు ఆలోచన పరులు తొలత జనగణన జరపాలని డిమాండ్ చేయాలి. అలా చేస్తేనే రాజ్యాంగ సవరణ చేసి 2031 వరకు ముందే డీలిమిటేషన్ మహిళా రిజర్వేషన్ సులభంగా అమలు చేసుకోవచ్చు. ఇదంతా జరగాలంటే కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం 2025లో జనగణన మొదలుపెట్టి 2026లో ప్రకటించాల్సింది. ఆ దిశగా ప్రభుత్వం అమలు చేసిందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాం..




- బొంగు వెంకటేష్ గౌడ్
బిసి పీపుల్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు

# అదో నిశ్శబ్ద మహమ్మారి.. జాగ్రత్త

## రీల్స్ అతిగా చూస్తున్నారా.. కంటిచూపుపై తీవ్ర ప్రభావం

> నేటి సామాజిక మాధ్యమాలయుగంలో రీల్స్‌చూడటం ఓ వ్యసనంలా మారిపోయింది. కొంచెం టైం దొరికితే చాలు అంతా స్మార్ట్‌ఫోన్‌లో రీల్స్, షార్ట్ వీడియోలు చూడటంలోనే మునిగిపోతున్నారు. అయితే, దీంతో విలువైన సమయం వృథా కావడమే కాదు.. ఆరోగ్యానికీ ముప్పేనంటూ పలు అధ్యయనాలు గగ్గోలు పెడుతున్నాయి. షార్ట్ వీడియోలు అతిగా చూడటంతో 'బ్రెయిన్ రాట్' బారిన పడుతున్నట్లు ఇటీవల వచ్చిన వార్తలు తీవ్ర ఆందోళనకు గురిచేయగా.. తాజాగా కంటి సమస్యలూ(Eye Disorders) పెరుగుతున్నట్లు ప్రఖ్యాత కంటి వైద్య నిపుణుల హెచ్చరికలు మరింత కలవరపెడుతున్నాయి. ఇంతకీ వైద్యులేమంటున్నారు? ఈ సమస్యకు తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటంటే?



స్మార్ట్‌ఫోన్‌తో మనిషి జీవితంతో విడదీయరాని బంధాన్ని పెనవేసుకోవడం ద్వారా మితిమీరిన స్క్రీన్‌టైమ్‌తో సమస్యలు కొనితెచ్చుకున్నట్లేనని వైద్యులు చెబుతున్నారు. ముఖ్యంగా అదేపనిగా సామాజిక మాధ్యమాలైన ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, యూట్యూబ్‌లలో షార్ట్స్, వీడియోలను చూస్తున్న వారిలో తీవ్రమైన కంటి సమస్యలు పెరుగుతున్నట్లు వెల్లడించారు. ఈ సమస్య అన్ని వయసుల వారిలోనూ ఉందని.. మరీ ముఖ్యంగా చిన్నారులు, యువతలో దృష్టి లోపాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం ఢిల్లీలోని యశోభూమి ఇండియా ఇంటర్నేషనల్ కన్వెన్షన్ అండ్ ఎక్స్‌పో సెంటర్‌లో జరిగిన ఆసియా పసిఫిక్ అకాడమీ ఆఫ్ ఆప్తాల్మాలజీ, ఆల్ ఇండియా ఆప్తాల్మాలాజికల్ సొసైటీ సంయుక్త సమావేశంలో ప్రముఖ నేత్ర వైద్యులు పలు కీలక అంశాలను వెల్లడించారు.

### అదో నిశ్శబ్ద మహమ్మారి.. జాగ్రత్త

అధిక స్క్రీన్ టైమ్‌తో కంటిపై పడే డిజిటల్ ఒత్తిడి ఓ నిశ్శబ్దపు మహమ్మారి అని ఆసియా పసిఫిక్ అకాడమీ ఆఫ్ ఆప్తమాలజీ (ఏపీఏవో) 2025 కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ లలిత్ వర్మ అన్నారు. ఈ సందర్భంగా ఆయన కీలక హెచ్చరికలు జారీ చేశారు. ''ముఖ్యంగా రీల్స్ చూస్తూ గంటల తరబడి ఎలక్ట్రానిక్ పరికాలకు అతుక్కుపోవడంతో పిల్లల్లో కళ్లు పొడిబారిపోవడం (డ్రై ఐ సింగ్రోమ్), హ్రస్వదృష్టి (మయోపియా) పెరగడం, కళ్లు ఒత్తిడికి గురికావడంతో పాటు చిన్నప్పుడే మెల్లకన్ను రావడం వంటి కేసులు గణనీయంగా పెరుగుతున్నాయి. ఇటీవల ఒక విద్యార్థి కంటి దురద, మసకగా కనిపిస్తుందంటూ మా వద్దకు వచ్చాడు. పరీక్షించి చూడగా.. ఇంట్లో ఎక్కువగా రీల్స్ చూడటం వల్ల అతడి కళ్లలో తగినంతగా కన్నీళ్లు రావడం లేదని గుర్తించాం. దీంతో వెంటనే అతడికి కంటి చుక్కలు వేసి.. 20 20 20 నియమాన్ని పాటించాలని సూచించాం'' అని వివరించారు.

### రీల్స్ చిన్నవే.. ప్రభావం జీవితాంతం..

రీల్స్ చిన్నగానే ఉండొచ్చు.. కానీ కంటి ఆరోగ్యంపై అవి చూపే ప్రభావం మాత్రం జీవితాంతం ఉంటుందని ఆల్‌ఇండియా ఆప్తమాలాజికల్ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ హర్బన్ష్‌లాల్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఈ సమస్య తీవ్రతను వివరించారు. ''చిన్న, ఆకర్షణీయమైన రీల్స్‌ను ఎక్కువసేపు దృష్టి నిలిపేలా డిజైన్ చేస్తున్నారు. స్థిరంగా అలా చూడటం వల్ల బ్లింకింగ్ రేటు 50శాతం తగ్గుతోంది. ఇది కళ్లు పొడిబారడానికి, దృష్టిలోపాలకు దారితీస్తుంది. ఈ అలవాటు నియంత్రణ లేకుండా కొనసాగితే మాత్రం దీర్ఘకాలిక దృష్టి సమస్యలకు, శాశ్వతకంటి సమస్యలకు దారితీస్తుంది'' అని హెచ్చరించారు. రోజూ గంటలతరబడి స్క్రీన్స్‌కు అతుక్కుపోయే పిల్లల్లో ముందస్తు మయోపియా వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. పెద్ద వారు కూడా ఈ బ్లూ లైట్‌కు గురికావడం వల్ల తరచూ తలనొప్పి, మైగ్రేట్, నిద్రలేమి వంటి సమస్యల బారినపడుతున్నట్లు పేర్కొన్నారు. ఇటీవల అధ్యయనాల ప్రకారం 2050 నాటికి ప్రపంచ జనాభాలో 50శాతం కన్నా ఎక్కువ మంది మయోపిక్‌తో బాధపడే అవకాశం ఉంటుందని అంచనా.

### కంటిచూపే కాదు.. సంబంధాలూ దెబ్బతింటున్నాయ్ ..

అధిక స్క్రీన్ టైమ్‌తో సామాజిక, మానసిక ఇబ్బందులు సైతం పెరుగుతున్నట్లు ఏఐవోఎస్ అధ్యక్షుడు, సీనియర్ ఆప్తమాలజిస్ట్ డాక్టర్ సమర్ బసక్ ఆందోళన వ్యక్తం చేశారు. అధిక వేగం, దృశ్యపరంగా ఉత్తేజపరిచే కంటెంట్‌ను అదేపనిగా చూస్తుండటం వల్ల కంటిపై ఒత్తిడి, మెల్లకన్ను, కంటి చూపు మందగించడం వంటి సమస్యలతో ముఖ్యంగా విద్యార్థులు, వర్కింగ్ ప్రొఫెషనల్స్ ఎక్కువ సంఖ్యలో ఇబ్బంది పడుతున్నారని అధ్యయనాలు చెబుతున్నాయన్నారు. నిరంతరం రీల్స్ చూడటం వల్ల సామాజిక ఒంటరితనం, మానసిక అలసట, మానసిక ఇబ్బందులకు గురైనట్లు గమనిస్తున్నట్లు చెప్పారు. రీల్స్‌లో మునిగిపోవడంతో వాస్తవిక ప్రపంచాన్ని విస్మరించడం, కుటుంబ సంబంధాలు దెబ్బతినడం, చదువు, పనిపై దృష్టి తగ్గడం వంటి ఆందోళనకరమైన పరిస్థితులు నెలకొంటున్నాయని తెలిపారు.

### 20-20-20 రూల్ పాటిస్తే మేలు!..

కృత్రిమ కాంతి, వేగవంతమైన దృశ్య మార్పులు కంటిపై దుష్ప్రభావాన్ని చూపుతాయని ఏఐవోఎస్ కాబోయే అధ్యక్షుడు, సీనియర్ ఆప్తమాలజిస్ట్ డాక్టర్ పార్థా బిశ్వాస్ అన్నారు. ఇది పూర్తిస్థాయి ప్రజారోగ్య సంక్షోభంగా మారకముందే తీవ్రంగా పరిగణించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. అధికంగా రీల్స్ చూడటం వల్ల కలిగే ప్రతికూల ప్రభావాలను ఎదుర్కొనేందుకు 202020 రూల్‌ను పాటించాలని నేత్ర వైద్యులు సిఫార్సు చేస్తున్నారు.

మితిమీరిన, నియంత్రణలేని రీల్స్ వీక్షణంతో కంటి సమస్యలు పెరుగుతున్నాయని. తక్షణ నివారణ చర్యలు తీసుకోవాలని వైద్యులు ప్రతి ఒక్కరికీ విజ్ఞప్తి చేస్తున్నారు.

బ్లింక్ రేటు పెంచడం, స్క్రీన్‌లను చూస్తున్నప్పుడు తరచుగా బ్లింక్ చేయడానికి ప్రయత్నించడం, స్క్రీన్ సమయాన్ని తగ్గించడం, క్రమం తప్పకుండా స్క్రీన్ బ్రేక్‌లు వంటి చర్యలతో దీర్ఘకాలిక నష్టాన్ని నివారించవచ్చు.

### ఏమిటీ 20-20-20 రూల్?..

ప్రతి ఇరవై నిమిషాలకోసారి ఇరవై సెకన్ల విరామం తీసుకోండి. ఆ సమయంలో 20 మీటర్ల దూరంలో ఉన్న వస్తువుపై మీ దృష్టిని కేంద్రీకరించండి. లేదా గంటకు అయిదు నిమిషాల పాటు మీ కళ్లకు తగినంత విశ్రాంతినివ్వండి.

## మీ పిల్లలకు మీరే బెస్ట్ ఫ్రెండ్ కావాలంటే..

# ఇలా చేయండి

**జీవితంలో తల్లిదండ్రుల పాత్రను తనివితీరా ఆనందించడం ఓ అద్భుత అనుభవం. చాలా మంది పేరెంట్స్‌కు ఉండే గొప్ప కోరికల్లో ఒకటి బిడ్డకు మంచి స్నేహితుడిగా ఉండటమే. ఈ రిలేషన్ సాధారణ తల్లిదండ్రులు, పిల్లల మధ్య ఉండే బంధానికి మించినది. నమ్మకం, కమ్యూనికేషన్, పరస్పర గౌరవాన్ని పెంచుతుంది. కానీ మీ బిడ్డతో స్నేహాన్ని ఎలా నిర్మించుకోగలరు?**

### చెప్పేది వినండి..

మీ పిల్లలు ఏదైనా విషయాన్ని చెప్తున్నప్పుడు శ్రద్ధగా వినండి. తమపై కేర్ చూపిస్తున్నారని మీ బిడ్డ నమ్మడంలో ఇది ముఖ్య పాత్ర పోషిస్తుంది. తొందరపడి తీర్మానాలకు వెళ్లే బదులు, సలహా ఇచ్చే బదులు, చెప్పేది వినడానికి సమయం కేటాయించండి. ఐ కాంటాక్ట్ చేస్తూ.. ఆలోచనాత్మకంగా స్పందించండి. చురుకుగా వినడం వల్ల మీకు వారు విలువైనవారని పిల్లలు ఫీల్ అవుతారు. తమను అర్థం చేసుకుంటున్నారని భావిస్తారు. అన్ని విషయాలు చెప్పుకునేందుకు ఇంట్రెస్ట్ చూపుతారు. మీ మధ్య బంధం బలపడి.. బహిరంగంగా చర్చించేందుకు ప్రయత్నిస్తారు.

### అభిప్రాయాలు అడగండి..

పిల్లలు పెరిగేకొద్దీ సొంత అభిప్రాయాలను, ప్రాధాన్యతలను పెంచుకుంటారు. మీరు ఏది ఉత్తమమని నమ్ముతున్నారో దాని వైపు వారిని నడిపించడం ఉత్సాహం కలిగించవచ్చు. కానీ వారి ఎంపికలను గౌరవించడం ముఖ్యం. వారు మీ అభిప్రాయాలకు భిన్నంగా ఉన్నప్పటికీ, వారి అభిప్రాయాలను వ్యక్తపరచడానికి అనుమతించండి. అప్పుడే వారి వ్యక్తిత్వాన్ని గౌరవిస్తున్నారని నమ్ముతారు. మీ మార్గదర్శకత్వాన్ని కోరుకుంటారు.

### ఒకే రకమైన ఆసక్తులు..


మీ బిడ్డతో బంధం ఏర్పరచుకోవడానికి ఉత్తమ మార్గాలలో ఒకటి సాధారణ ఆసక్తులు, అభిరుచులను పంచుకోవడం. కలిసి స్పోర్ట్స్ ఆడటం, వంట చేయడం, పెయింటింగ్ వంటి ఉమ్మడి అభిరుచిని ఆస్వాదించడం. ఈ కార్యకలాపాలు కనెక్షన్, వినోదం కోసం అవకాశాలను సృష్టిస్తాయి. తద్వారా సానుకూల జ్ఞాపకాలను ఏర్పరుచుకుంటారు. మీతో మాట్లాడటానికి ఎదురుచూస్తుంటారు. ఇది కాలక్రమేణా స్ట్రాంగ్ బాండ్ ఏర్పడేలా చేస్తుంది.

### సొంత అనుభవాలు...

సాధారణంగా పిల్లలు తమ తల్లిదండ్రులను తప్పు పట్టలేని వారిగా చూస్తారు. ఇది మీ మధ్య దూరాన్ని పెంచవచ్చు. అలా కాకుండా తప్పులు, సవాళ్లు సహా సొంత అనుభవాల గురించి బిడ్డకు చెప్పండి. మీ బాల్యంలోని కథలను పంచుకోవడం, అప్పటి పరిస్థితుల గురించి మీ భావాలను చర్చించడం ద్వారా మీ బిడ్డ పోరాటాలను అర్థం చేసుకునే ఫ్రెండ్‌గా మారొచ్చు. మీతో నిజాయితీగా ఉండగలదు. భావోద్వేగ సంబంధాన్ని పెంచుకోవచ్చు.

### గౌరవమైన సరిహద్దు..

మీ బిడ్డకు మంచి స్నేహితుడిగా ఉండటం అంటే అన్ని నియమాలు, సరిహద్దులను వదిలేయడం కాదు. తల్లిదండ్రులుగా మీ పాత్రను కొనసాగిస్తూ.. అదే సమయంలో వారి అవసరాలు, భావాలపై సానుభూతి చూపడం కూడా ముఖ్యం. దాంతోపాటు నియమాలకు గల కారణాలను వివరించండి. సరిహద్దుల గురించి చర్చలలో పాల్గొనేలా చేయండి. పిల్లలు తమ శ్రేయస్సు కోసమే ఈ రూల్స్ ఉన్నాయని అర్థం చేసుకున్నప్పుడు.. వాటిని గౌరవించే అవకాశం ఎక్కువగా ఉంటుంది.



## శ్రీరామనవమి శోభయాత్ర పోస్టర్ విడుదల

### ఆవిష్కరించిన ఉత్సవ సమితి కన్వీనర్ గౌతమ్ రావు



**విశ్వంభర, హైదరాబాదు:** ఏప్రిల్ 6 వ తేదీన జరిగే శ్రీరామనవమి శోభయాత్రకు అధిక సంఖ్యలో పాల్గోనాలని అంబర్ పేట అసెంబ్లీ శ్రీరామనవమి ఉత్సవ సమితి కన్వీనర్ డా. ఎన్. గౌతమ్ రావు పేర్కొన్నారు. అంబర్పేట డీడీ కాలనీలోని అహోబిల్ మఠ్ లో శ్రీరామనవమి శోభయాత్ర గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా గౌతమ్ రావు మాట్లాడుతూ మన చరిత్రలో శ్రీరామనవమికి ఎంతో చరిత్ర ఉందని ఆయన అన్నారు. హిందువులు భారీ సంఖ్యలో హాజరై ఈ శోభయాత్రను జయప్రదం చెయ్యాలని గౌతమ్ రావు కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఉమా రమేష్ యాదవ్, మాజీ కార్పొరేటర్ ఆడప చంద్రమౌళి నేతలు గోవర్ధన్ రెడ్డి అజయ్, కృష్ణ గౌడ్, శ్యామ్ రాజ్, రమేష్ యాదవ్, బుచ్చి రెడ్డి, జగన్, తదితరులు పాల్గోన్నారు.

## యూనివర్సిటీ భూముల వేలం ఒక నియంతృత్వ చర్య

### ముందస్తు అరెస్టులను ఖండించిన సిపిఎం




**విశ్వంభర, షాద్ నగర్:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్ సి యూ) 400 ఎకరాల భూమి అమ్మకాన్ని ఆపాలని పోరాడుతుంటే.. విద్యార్థులను ముందస్తు అరెస్టు చేయడం దుర్మార్గం అని సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి ఎన్ రాజు అన్నారు. మంగళవారం సిపిఎం పార్టీ మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఉన్న భూములను కాపాడాలని చలో సెంట్రల్ యూనివర్సిటీ కార్యక్రమాన్ని పోలీసులు ముందస్తు అరెస్టు చేయడాన్ని వారు తీవ్రంగా విమర్శించారు. గత తెరాస ప్రభుత్వం పదేళ్ల పాలనలో వేల కోట్ల రూపాయల అప్పులు చేసి అభివృద్ధికి కాకుండా ఖర్చులకు దారి మళ్లించి ఇప్పుడు నా కాంగ్రెస్ ప్రభుత్వం ఆ అప్పుల భారం తట్టుకోలేక కాంగ్రెస్ ప్రభుత్వం భూములు అమ్ముతూ ప్రజలను మోసం చేస్తుంది. ప్రయత్నం చేస్తుంది భవిష్యత్ తరాలను దృష్టిలో పెంచుకొని సెంట్రల్ యూనివర్సిటీ ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కాబట్టి యూనివర్సిటీ భూములను కాపాడడం కోసం ప్రజలు, ప్రజా సంఘాలు, విద్యావంతులు, మేధావులు ఐక్యంగా పోరాటాలు నిర్వహించి యూనివర్సిటీ భూములను కాపాడే విధంగా పోరాటాలు నిర్వహిస్తారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు శ్రీను నాయక్, ఈశ్వర్, రాయి కంటి గోపాల్, తదితరులు అరెస్టు చేసిన వారిలో ఉన్నారు.

## హక్కులు హరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### 400 ఎకరాల భూమిని యూనివర్శిటీ పేరుతో రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలి




**విశ్వంభర, హైదరాబాదు:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీకి చెందిన 400 ఏకరాల భూములను వేలం వేయాలని తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకంగా విద్యార్థులు పోరాడుతున్నారు. ఈ క్రమంలో రాష్ట్ర శాసనసభలో సి.ఎం. తప్పుడు ప్రచారం చేశారు. కార్పోరేట్ శక్తులకు భూములను అమ్మిన రాష్ట్ర ప్రభుత్వం హెచ్.సి.యు. భూములను అమ్మేందుకు అక్కడ అడవులను చదును చేయాలనే పేరుతో బుల్డోజర్, జెసిబిలను దింపి చెట్లను తొలగించే కార్యక్రమం చేపట్టింది. జెసిబిలను అడ్డుకున్న విద్యార్థి నాయకులను అక్రమంగా అరెస్టు చేసింది. ఎస్ఎఫ్ఐ నాయకులు ఎర్రం నవీన్‌ను అక్రమంగా అరెస్టు చేసి అర్ధరాత్రి వరకు ఏక్కడ ఉన్నాడో చెప్పకుండా, ఫోన్ లాక్కోని అర్ధరాత్రి హించించి రిమాండ్ చేయటం, విద్యార్థులపై నిర్బంధాన్ని ప్రయోగించటం, పోలీసు బలగాలతో యూనివర్శిటీని నిర్బంధించటం వంటి సంఘటనలకు నిరసనగా శాంతియుత కార్యక్రమాలకు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపునిస్తే పోలీసులు అర్ధరాత్రి నుండి జిల్లాలలో ఎస్ఎఫ్ఐ నాయకులను 298 మందిని ముందస్తు అరెస్టు చేయటం దుర్మార్గపు చర్య. మా పాలనలో నిర్బంధాలు ఉండవని అధికారంలో వచ్చిన వెంటనే ప్రగతి భవన్ కంచెలు తొలగించి ఇప్పుడు ఏకంగా ఇండ్లలోకి వెళ్ళి మరీ అరెస్టు చేయటాన్ని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటి ఖండిసస్తుంది. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుంది. ఇటువంటి చర్యలతో విద్యార్థులు చేస్తున్న ఉద్యమాలను ఆపలేరని విద్యార్థి సంఘాల నేతలు అన్నారు.

## సన్నబియ్యం పథకం చారిత్రాత్మకం

**విశ్వంభర, సిద్దిపేట:** సన్నబియ్యం పథకం చారిత్రాత్మకమని, తెల్లరేషన్ కార్డు కలిగిన పేదలకు ఈనెల నుంచి ప్రతీనెల సన్నబియ్యం అందజేస్తామన్నారు కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్ ఛార్జి పూజల హరికృష్ణ. కాంగ్రెస్ ప్రజాపాలన, సంక్షేమ పాలనకు ఈ పథకమే నిదర్శనమని తెలిపారు. జిల్లా కేంద్రంలోని 10, 14, 34, 43 వార్డులతోపాటు రూరల్ మండలం పుల్లూరులో డీసీఎస్ఓ తనుజ, డీటీ రాజేశం, ఆ పార్టీ సీనియర్ నాయకులు మార్క సతీష్, అత్తు ఇమామ్, గరిపల్లి రాములుతో కలిసి మంగళవారం సన్నబియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం రేవంత్ రెడ్డి సన్నబియ్యం పథకాన్ని ప్రవేశపెట్టారని కొనియాడారు. ఈ పథకం చరిత్రలో నిలిచిపోతుందన్నారు.

# అక్రమ అరెస్టులకు బెదరం, రేవంత్ రెడ్డి ఖబడ్దార్

- ఆల్ ఫ్రీ స్కీమ్ లతో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్
- తెరాస అప్పులు చేసింది, కాంగ్రెస్ భూములు అమ్ముతోంది!
- ప్రభుత్వ భూములు అమ్మితే భవిష్యత్ తరాల గతేంది?
- హెచ్ సి యు 400 ఎకరాల భూమి అమ్మకం పై ప్రభుత్వం పునరాలోచించాలి
- భారతీయ జనతా పార్టీ కేశంపేట మండల శాఖ



విశ్వంభర, కేశంపేట: తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచేసిన తెరాస, ఇప్పుడు ఆ అప్పులను తీర్చలేక ప్రభుత్వ భూములను అమ్మే కుట్రకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైంది. హెచ్ సి యు 400 ఎకరాల భూమి అమ్మకం ఇందుకు తాజా ఉదాహరణ. సిగ్గులేకుండా ప్రభుత్వ భూములను అమ్ముతూ ప్రశ్నించే గొంతుకలను అరెస్టు చేయడం బాధాకరం. అందులో కేశంపేట బీజేపీ కార్యకర్తలను ఇండ్ల దగ్గర అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా రొల్లు రఘురాం గౌడ్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎలాగైనా గెలవాలని ఫ్రీ ఫ్రీ ఫ్రీ స్కీమ్ లు పెట్టి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు వారి నిజ స్వరూపం బయట పెట్టుకుందన్నారు. ప్రజలకు ఇచ్చిన మోసపూరిత హామీలకు ప్రభుత్వ భూములను తెగనమ్మి భవిష్యత్ తరాలకు అంధకారం మిగిల్చనున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఉచిత పథకాలు ప్లానింగ్ లేకుండా, అప్పులపైనే నడిపారు రైతు బంధు, రైతు భీమా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలతో ప్రజలకు తాత్కాలిక మేలు కలిగించినా, దీని వల్ల రాష్ట్రం అప్పు ఊబిలో పడిపోయింది. పదేళ్ల తెరాస పాలనలో రాష్ట్ర ఖజానా ఖాళీ తెరాస హయాంలో 6 లక్షల కోట్లకు పైగా అప్పులు చేశారు. రెవెన్యూ ఆదాయాన్ని పెంచే దారులు వెతకకుండా, అప్పులపైనే ఆధారపడ్డారు. హెచ్ సి యూ 400 ఎకరాల భూమిని అమ్మి విద్యార్థుల భవిష్యత్తును చీకటిలోకి నెట్టేందుకు సిద్ధమైంది. ఇది కేవలం విద్యార్థుల సమస్య మాత్రమే కాదు, తెలంగాణ భవిష్యత్తును కాపాడుకోవాల్సిన సమయం వచ్చింది. తెలంగాణ ప్రజలు మేల్కొనాలి తెలంగాణ ప్రజల ఆస్తులను అమ్మే కుట్రను తక్షణమే నిలిపివేయాలని బీజేపీ కేశంపేట డిమాండ్ చేస్తోందని రఘురాం గౌడ్ తెలిపారు. ప్రజల హక్కులను, భవిష్యత్తును కాపాడుకోవడానికి పోరాటం చేయనున్నట్లు పేర్కొన్నారు. పసుల నరసింహ యాదవ్, కంచుకోట మహేష్, కంచుకోట నర్సింలు, తట్టేపల్లి నరసింహ, లెంక పోతుల విఠల్ గౌడ్, పాలది శ్రీనివాస్ గుప్త,మల్లుమ్మర్ శివాజీ, పాండు రంగా రెడ్డి, దన్నెడి కుమార్ యాదవ్, కరెడ్ల నరేందర్ రెడ్డి, వేంకటేశ్వర జి. కుమారస్వామి గుప్త, రమేష్ గౌడ్, జెట్టూరి గోపాల్ రెడ్డి, సామ శంకర్ రెడ్డి, గోగికర్ నర్సింగ్, పగిడిపాళ కోటి, కర్నాటి వినోద్ గౌడ్ లను అక్రమంగా మంగళవారం అరెస్ట్ అరెస్ట్ చేశారు.

## రేషన్ షాపులలో సన్న బియ్యం పంపిణీ

### - పంపిణీ చేసిన తోటకూర వజ్రేష్ యాదవ్



**విశ్వంభర, బోడుప్పల్:** మేడ్చల్ జిల్లా పేద ప్రజల సంక్షేమే ప్రభుత్వ లక్ష్యమని ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. మంగళవారం నాడు బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో రేషన్ దుకాణాల వద్ద రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని వజ్రేష్ యాదవ్ ప్రారంభించారు. ప్రజా సంక్షేమంకై కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ప్రజా ప్రయోజనార్థం ఎన్నో పథకాలు తీసుకువచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్నదని అన్నారు. కానీ ప్రతిపక్షాలు ఓర్వలేక తమపై అనేక ఆరోపణలు చేస్తూ బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని ప్రజలు వాటిని నమ్మవద్దని, ఇచ్చిన హామీల ప్రకారం నేడు సన్నబియ్యం రేషన్ దుకాణాల వద్ద ఇవ్వడం జరుగుతుందని వజ్రేష్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి, బోడుప్పల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, తెలంగాణ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పొన్నం తరుణ్ గౌడ్, మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, బోడుప్పల్ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి విశ్వం గుప్తా, మాజీ కార్పొరేటర్ రసాల వెంకటేష్ యాదవ్, కీసరగుట్ట డైరెక్టర్ రాపోలు శంకరయ్య, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మహిళా అధ్యక్షురాలు సమతా యాదవ్, సీనియర్ నాయకులు పొద్దుటూరి నర్సింగరావు గుప్తా, దేవరకొండ వీరాచారి, బొమ్మక్ రమేష్, పులకండ్ల జంగారెడ్డి, హరినాథ్ రెడ్డి, నత్తి మైసయ్య, జ్ఞానేశ్వర్, జై రాములు, దాన గళ్ళ యాదగిరి, రాపోలు ఉపేందర్, పొన్నం సాయి గౌడ్, శివ యాదవ్, తదితరులు పాల్గొన్నారు

## రామన్నపేటలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం



**విశ్వంభర, రామన్నపేట:** తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల కేంద్రంలోని చౌక ధరల దుకాణం నెంబర్ 1 గ్రామపంచాయతీ ప్రక్కన నేడు బుధవారం ఉదయం 11:30 గంటలకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం చే ప్రారంభోత్సవం కలదు. కావున ఈ కార్యక్రమంలో రామన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, విద్యార్థి నాయకులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రామన్నపేట-వలిగొండ మార్కెట్ వైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రామన్నపేట మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, రామన్నపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ జమీరొద్దీన్ లు ఒక ప్రకటనలో కోరారు.రామన్నపేటలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం

## ప్రజాపాలనపై నాయకుల హర్షం



**విశ్వంభర, సిద్దిపేట:** సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో ప్రజాపాలన, సంక్షేమ పాలన నడుస్తోందని హర్షం వ్యక్తం చేశారు. అర్బన్ మండల అధ్యక్షుడు కొలిమి భిక్షపతి అర్బన్ మండలంలోని బూరుగుపల్లి గ్రామంలో నియోజకవర్గ ఇన్ ఛార్జి పూజల ఆదేశాలతో సీనియర్ నాయకుడు సడిమెల బాలయ్యతో కలిసి మంగళవారం సన్నబియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సన్నబియ్యం పథకాన్ని పేదలందరూ వినియోగించుకోవాలని కోరారు. నిరుపేదల ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. కాంగ్రెస్ అంటేనే పేదల పక్షమని కొనియాడారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు బందెల కనకయ్య, రామచంద్రనగర్ ఇన్ ఛార్జి చెంగోని రేణుక, మస్తాన్ సిద్దా గౌడ్, ఎల్లం, సందీప్, మహిళా అధ్యక్షురాలు బందెల శ్యామల, పరశురాములు,

## ప్రజా పంపిణీ వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పు

- పేదల ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట
- నియోజకవర్గ వ్యాప్తంగా అట్టహాసంగా సన్న బియ్యం పంపిణీ
- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**విశ్వంభర, కల్వకుర్తి:** రాష్ట్రంలో పేదల ఆహార భద్రతకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందనీ దారిద్య్ర రేఖకు దిగువన ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ చేసి దేశంలో ఎక్కడా లేనివిధంగా చరిత్రను సృష్టించిందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం కల్వకుర్తి నియోజకవర్గం లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అట్టహాసంగా చేపట్టారు. నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలు, గ్రామాల్లో ఆయా మండలాల ఎమ్మార్వోలు, చౌక ధర దుకాణాల సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆయా మండలాల కార్యకర్తలు, అధికారులు, పెద్ద ఎత్తున పాల్గొని ప్రారంభించారు. నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే నారాయణరెడ్డి రేషన్ దుకాణాల్లో సన్నబియ్యాన్ని పంపిణీ చేశారు.

**దేశంలో ఎక్కడాలేని విధంగా..**

రెండు రోజుల కిందట హుజూర్‌నగర్ వేదికగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభమైన సన్న బియ్యం పంపిణీ ఇప్పుడు నియోజకవర్గంలో కూడా ప్రారంభం అయ్యిందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ప్రజల నుండి మహిళల నుండి కనీవిని ఎరుగని రీతిలో మంచి స్పందన లభిస్తుందని ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్ర జనాభాలో 85 శాతం మంది పేదలకు ప్రజా పంపిణీ వ్యవస్థ కింద నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ కానుండటం విశేషం అన్నారు. రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పుకు శ్రీకరం చుట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన దక్షుడని అన్నారు.

## సన్న బియ్యం పంపిణీ చారిత్రకం ఎమ్మెల్యే మురళీ నాయక్

విశ్వంభర, ఇనుగుర్తి: పేదలకు సన్న బియ్యం పంపిణీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టడం చారిత్రకమని ఎమ్మెల్యే డా.భూక్య మురళీ నాయక్ అన్నారు. ఇనుగుర్తిలో ఎమ్మెల్యే మంగళవారం సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గతంలో ఏ ప్రభుత్వం సన్న బియ్యం పేదలకు పంపిణీ చేయలేదని ఆహార భద్రత వ్యవస్థను చక్కదిద్ది పేదలు కడుపునిండా అన్నం తినడానికి సన్న బియ్యం పథకం ప్రవేశపెట్టామ న్నారు. . కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. కాంగ్రెస్ పార్టీ ఇనుగుర్తి పట్టణ అధ్యక్షులు గంజి రాజేందర్ రెడ్డి ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. పలు కుటుంబాలను పరామర్శించారు. కార్యక్రమంలో కేసముద్రం ఏఎంసీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, డి సి ఎస్ ఓ ప్రేమ్ కుమార్, స్పెషల్ ఆఫీసర్ కృష్ణకుమారి, ఆర్ ఐ నరసింహారావు, ఏఎంసీ డైరెక్టర్ కొట్టం రాము, పీసీసీ, డిసిసి, మండల నాయకులు దస్రు నాయక్ మహేందర్ రెడ్డి, అశోక్ గౌడ్, కట్టయ్య, సతీష్, నాగేశ్వరరావు, ఒర్రె కవిత, మురళి, శ్యామ్, శ్రీనివాస్, హరికృష్ణ రేషన్ డీలర్లు సురేష్, భారతమ్మ, వెంకన్న, మధుసూదన్ రెడ్డి, రాములు, రాజు, నర్సయ్య, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

### ఉచిత పథకాల కోసం భూముల వేలం అన్యాయం




**విశ్వంభర, ఆమనగల్లు:** ఉచిత పథకాల కోసం యూనివర్సిటీ విద్యార్థుల భూముల వేలం ఒక నియంతృత్వ చర్య అని ఆమనగల్లు మున్సిపాలిటీ బీజేపీ నాయకులు అన్నారు.మంగళవారం ఉదయం బిజెపి, బీజేవైఎం నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూముల వేలం పాటను ఆపాలని, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలం పాటను ఆపకపోతే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇల్లు ముట్టడిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం మా పై ఎన్ని ఒత్తిడిలు తెచ్చిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను వదిలిపెట్టే పరిస్థితే లేదన్నారు. అరెస్టు అయిన వారి లో ఆమనగల్లు మున్సిపాలిటీ బిజెపి పార్టీ అధ్యక్షులు కర్నాటి విక్రమ్ రెడ్డి, ఆమనగల్లు మున్సిపాలిటీ వైస్ చైర్మన్ దుర్గయ్య మాజీ కౌన్సిలర్స్ గోరటి నరసింహ, చెక్కల లక్ష్మణ్, చెన్నకేశవులు, మేడిశెట్టి శ్రీధర్, గోజి ఆనంద్, రవి రాథోడ్, శ్రీను యాదవ్ తదితరులు ఉన్నారు.

### మృతురాలి కుటుంబానికి రూ. 5 వేల ఆర్థిక సాయం



**విశ్వంభర, కడ్తాల్:** కడ్తాల పట్టణానికి చెందిన ముత్యాల పోచమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గుప్తా రూ. 3,000 లు, గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా రూ. 2000 లు కలిపి మొత్తం రూ. 5,000 ల ఆర్థిక సహాయాన్ని మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. మృతురాలి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ రైతు కోఆర్డినేటర్ మంగళపల్లి నరసింహ, బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి మూడ రవికుమార్, నాయకులు సిద్దిగారి దాసు, సురేష్, తుప్పరి శ్రీశైలం, సోను, సిద్దిగారి మణికంఠ, కరుణాకర్, రాఘవ, శంకర్, విష్ణు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సన్న బియ్యం పంపిణీ


### - వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంటా




**విశ్వంభర, మహబూబాబాద్:** కేసముద్రం మండలం కల్వల గ్రామంలో మార్కెట్ చైర్మన్ గంటా సంజీవరెడ్డి సన్న బియ్యం ప్రారంభించారు. మన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ప్రతి పేదవాళ్ళు మూడు పూటలా అన్నం తినాలని సహృదయంతో సన్న బియ్యం ఇవ్వడానికి శ్రీకారం చుట్టారని, పేదవాళ్ళు సంతోషం వ్యక్తపరిచారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదలకు ఎప్పటికీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గండి శ్రీనివాస్ మండల నాయకులు తిరుమల ఎల్లా గౌడ్, గంట బాలకృష్ణారెడ్డి, గంట రామ్మోహన్ రెడ్డి, కొంతం శ్రీనివాస్, పోడేటి దినేష్, ఓరుగంటి వెంకన్న, శ్రీను, మోడం వెంకన్న, పెద్దగాని రవి, బొడ్డు బిక్షం, నాగయ్య, అశోకు, వీరస్వామి, అశోక్, చంద్రం, యాకన్న పాల్గొన్నారు.

## నిరుపేదలకు వరం సన్నబియ్యం పథకం

### మాలోతు మంగీలాల్ నాయక్




**విశ్వంభర, జూలూరుపాడు:** నిరుపేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోతు మంగీలాల్ నాయక్ అన్నారు. మంగళవారం బేతాళ పాడు గ్రామపంచాయతీ పరిధిలోని చౌక ధరల దుకాణం షాప్ లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎలక్షన్ సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలలో సన్న బియ్యం కార్యక్రమం ఒకటి అని అన్నారు. నిరుపేద కుటుంబాలలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఓబీసీ అధ్యక్షులు ఆర్కే నాయుడు, ప్రియాంక, మెంతుల కృష్ణ, మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలోని పలు గ్రామాలలో సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిన మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్. (విశ్వంభర, మహబూబాబాద్)

## సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకం



**విశ్వంభర, ఆమనగల్లు:** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో పేదప్రజల సంక్షేమంలో భాగంగా తెలంగాణలోని రేషన్ కార్డ్ లబ్ధిదారులకు నాణ్యమైన సన్న బియ్యాన్ని పంపిణీ చేయడం దేశ చరిత్రలోనే నిలిచిపోతుందని అన్నారు. మంగళవారం ఆమనగల్ పట్టణం లో కాంగ్రెస్ నాయకులు అధికారులతో కలిసి పలు రేషన్ షాపులలో రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్ ఐ చెన్న కేశవులు, జూనియర్ అసిస్టెంట్ సులోచన, మండల అధ్యక్షుడు తెల్గమల్ల జగన్, పట్టణ అధ్యక్షుడు వసపుల మనయ్య, ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కృష్ణ నాయక్, ఖాదర్, అలీమ్, మహేశ్, పరిద్, కరీం, పూసల సత్యం, నాసర్, కండే సాయి, రఫి, షర్ఫుదీన్, సురేష్ నాయక్, ఫిరోజ్, కృష్ణ యాదవ్ పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం



**విశ్వంభర, కడ్తాల్:** కడ్తాల్ మండలంలో ఏప్రిల్ 2న మాజీ మంత్రి హరీశ్ రావు పర్యటించనున్నారు. ఆయన పర్యటనను విజయవంతం చేసేందుకు గాను కడ్తాల్ మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అధ్యక్షతన ఆయన నివాసంలో మంగళవారం నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఇటీవల మాజీ మంత్రి కేటీఆర్ ఆమనగల్లులో పర్యటించగా ఇప్పుడు హరీశ్ రావు ముద్విన్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ దశరథ్ నాయక్ గృహాన్ని ప్రారంభించి, సేవాలాల్, మహాత్మాగాంధీ, అంబేద్కర్ విగ్రహాలను ప్రారంభిస్తారని ఈ కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకొని హరీష్ రావు పర్యటించడానికి భారీ ఏర్పాట్లు చేస్తున్నామని కార్యక్రమం విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే జయపాల్ యాదవ్ కోరారు. కార్యక్రమంలో ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, మాజీ జెడ్పిటిసి దశరథ నాయక్, అనురాధ పత్య నాయక్, ఏఎంసీ మాజీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్, మాజీ సర్పంచ్ లక్ష్మి నరసింహ రెడ్డి, మండల అధ్యక్షులు అర్జున్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో సన్న బియ్యం పంపిణీ పేదలకు వరం

### పంపిణీ చేసిన తీగల అనిత హరినాథ్ రెడ్డి



**విశ్వంభర, మహేశ్వరం:** రాష్ట్రంలో నిరుపేదలకు ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేయడం పేదలకు వరం లాంటిదని ఉద్యమకారుల రంగారెడ్డి జిల్లా మాజీ చైర్మన్ తీగల అనిత హరినాథ్ రెడ్డి అన్నారు. మహేశ్వరం మండలం పెద్దపులి నగరం గ్రామంలో మంగళవారం మాజీ సర్పంచ్ మాజీ ఎంపీటీసీ మాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కావలి. దశరథ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్న బియ్యం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ చైర్మన్ అనిత రెడ్డి హాజరై మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కావలి దశరథ తో కలిసి సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తీగల అనితహరినాథ్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న సన్న బియ్యం పంపిణీ నిర్ణయం చరిత్రలోనే శాశ్వతంగా నిలిచిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ, మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కావలి దశరథ, గ్రామ శాఖ అధ్యక్షులు గణపురం రాజు, మహమ్మద్ అన్వర్ ఖాన్ వైస్ ప్రెసిడెంట్, కొత్తపల్లి సిద్దులు గౌడ్ మాజీ వార్డ్ సభ్యులు, మహమ్మద్ బిస్మిల్లా ఖాన్, మహమ్మద్ సాకేర్ ఖాన్, కావలి శ్రీశైలం, మహమ్మద్ అబ్బాస్ ఖాన్, షేక్ ఫైజాల్, మహమ్మద్ ఫిరోజ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా ప్రహరీ గోడ కూల్చివేత



**విశ్వంభర, ఘట్కేసర్:** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని ఘనపూర్ ఘట్కేసర్ రెవెన్యూ పరిధి లో సర్వే నెంబర్ 1093/2/1/1/2/1/1 907 గజాలలో మాలోతు ఉమకు చెందినటువంటి భూమిలో 900 గజాలకు సంబంధించి చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించారు. పక్కా ప్లాట్ నెంబర్ లో 1116, 1115, 1088 సర్వే నెంబర్ లో గల ఔటర్ రింగ్ రోడ్ లో కొన్ని భూములు పోగా సత్యం రెడ్డి అనే వ్యక్తి ఇందులో 200 గజాల ప్లాటు ఉందంటూ మాలోత్ ఉమకు సంబంధించిన చుట్టూ ఉన్న ప్రహరీ గోడను ఆదివారం సాయంత్రం పదిమంది తో కలిసి కూల్చడం జరిగింది. శ్రీనివాస్ నాయక్ ఆ ప్లాట్ లలో 200 గజాల స్థలం డాక్యుమెంట్ చూపెట్టుమని, తీసుకువస్తే 200 గజాల ప్లాట్ ఇస్తానని అన్నారు. ఇదే విషయంలో మా ప్రహరీ గోడను అనుమతి లేకుండా కూలగొట్టినందుకు అతనిపై చర్య తీసుకోవాలని పోచారం ఐటీ కారిడాల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు సర్వే చేయించి న్యాయం చేయాలని మాలోతు ఉమ కోరారు.

# పార్లమెంట్ లో బిసి బిల్లు అడ్డుకుంటున్న కిషన్ రెడ్డి, సంజయ్

- బిసిలకు బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఒక న్యాయం, ఇతర రాష్ట్రాల్లో మరో న్యాయమా?
- ఈ సమావేశల్లోనే పార్లమెంట్ లో 42 శాతం బిసి బిల్లును ఆమోదించాలి
- లేకుంటే తెలంగాణ ఉద్యమం తరహాలో మరో బిసి ఉద్యమం
- అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గుంజ శ్రీనివాస్




విశ్వంభర, హైదరాబాదు: అగ్రవర్ణాలకు 10 శాతం రిజర్వేషన్ల కల్పించిన కేంద్ర ప్రభుత్వం అదే తరహాలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బిసి లకు కల్పించిన 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించేందుకు రాజ్యాంగ సవరణ చేయాలని అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, ఐ.ఎన్.టి.యు.సి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గుంజ శ్రీనివాస్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తరతరాలుగా అన్యాయానికి గురువుతున్న అణగారిన వర్గాలకు న్యాయం చేసేందుకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో రాష్ట్ర శాసన సభ చేసిన తీర్మానాన్ని ఈ పార్లమెంట్ సమావేశాలల్లో ఆమోదింప జేయాల్సిన బాధ్యత రాష్ట్ర బిజెపి నాయకులదేనని లేకపోతే వారిని రాష్ట్రంలో ఎక్కడికక్కడ అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు. తమిళనాడు తరహలో 9వ షెడ్యూల్ లో బిసి రిజర్వేషన్లు చేర్చి స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ కల్పించాలని ఆయన కోరారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో బిసి బిల్లుకు మద్దతు ఇవ్వగా, ముస్లిం రిజర్వేషన్ల సాకుతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ద్వంద విధానాలు అవలంబిస్తోందన్నారు. దీనిని అడ్డుకోవాల్సిన బాధ్యత కేంద్రమంతులు జి. కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లతో-పాటు 6మంది ఎంపిలదేనని తెలిపారు. 50 శాతం రిజర్వేషన్ల సీలింగ్ కాలం చెల్లిందని, అగ్రవర్ణ రిజర్వేషన్లకు ఒక న్యాయం, బిసి రిజర్వేషన్లకు ఇంకొక న్యాయమా? అని ఆయన ప్రశ్నించారు. పార్లమెంట్ లో బిసి బిల్లును ఆమోదింపజేసేందుకు కేంద్ర ప్రభుత్వాన్ని, బిజెపి అగ్రనాయకులను ఒప్పించే బాధ్యతను తెలంగాణ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, బిసి ఉద్యమ నాయకుడిగా చెప్పకునే రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్యలు తీసుకోవాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. లేకపోతే వారు తల్లి పాలు తాగి రొమ్ము గుద్దిన వారవుతారని, వారికి రాష్ట్రంలో తగిన గుణపాఠం తప్పదని గుంజ శ్రీనివాస్ హెచ్చరించారు. కుల గణన విషయంలో మోసం చేసినట్లు 42 శాతం బిసి రిజర్వేషన్ కూడా మోసం చేస్తే సహించేదిలేదన్నారు. 42 శాతం బిసి బిల్లును పార్లమెంట్ ఆమోదించిన అనంతరమే కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తెలంగాణాలో అడుగుపెట్టాలని, లేనట్లయితే ప్రజలు వారిని తరిమితరిమి కొడతారని ఆయన హెచ్చరించారు. ఎన్నికల సమయంలో బిసి సిఎం అంటూ నినాదాలిచ్చిన బిజెపి ఇప్పుడు మాత్రం బిసిలకు సర్పంచ్ సీట్లు కూడా దక్కకుండా చేస్తుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో బిసి బిల్లు ఆమోదం పొందనట్లయితే తెలంగాణాలో త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు తీవ్ర అన్యాయం జరిగే ప్రమాదం ఉందని ఆయన పేర్కొన్నారు. బిసి బిల్లును ఆమోదించడంతో పాటు దేశవ్యాప్తంగా జనగణనలో బిసి కులగణన చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఉచిత సన్న బియ్యం పథకం ప్రారంభం



**విశ్వంభర, ఎల్బీనగర్**: తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఉచిత సన్న బియ్యం పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించడం పేదలకు వరమని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, ఆర్కే పురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్నా గణేష్ నేత పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు టీపీసీసీ సభ్యుడు దేప భాస్కర్ రెడ్డి సూచన మేరకు ఆర్కేపురం డివిజన్ ఎన్టీఆర్ నగర్ లో రేషన్ షాప్ వద్ద చిలుక ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే పథకమన్నారు. ఈ పథకం ద్వారా 3.10 కోట్ల మంది ప్రజలకు లబ్ధి చేకూరుతుందన్నారు. ప్రజా ప్రభుత్వం అతి త్వరలోనే 10 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బండి మధుసూధన్ రావు, కుంచారపు సురేంద్ర కుమార్ (సురేష్), తలాటి రమేష్ నేత, ఎన్ఎస్ యుఐ శివ, గోదా కళ్యాణ్ యాదవ్, పెద్దవూర సైదులు, లింగ స్వామి గౌడ్, పగడాల శ్రీశైలం, సందీప్, బొడ్డుపల్లి మహేందర్, జయశ్రీ, శ్యామ్ సుందర్, జెల్లా జగన్నాథం, ప్రశాంత్, నంద్యాల విప్లవ్, వసుదేవుల నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్ల కఠిన శిక్ష



విశ్వంభర, ఎల్బీనగర్: బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఓ నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించారు. ఈ సంఘటన చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలో బాలికను వేధించిన కేసులో నమోదైన పోక్సో కేసులో నిందితుడికి ఇరవై ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించారు. చైతన్యపురిలో పక్క ఇంట్లో ఉంటున్న ఒక మైనర్ బాలికను ఆమె తల్లిదండ్రులు ఇంట్లో లేని సమయంలో గదిలో బంధించి ఆ బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన సంఘటన 2023లో జరిగింది. ఈ కేసులో నిందితుడు సూర్యాపేట జిల్లా తుంగతుర్తి కి చెందిన 19 ఏండ్ల యువకుడు చైతన్యపురి డివిజన్ ద్వారకాపురంలో నివాసం ఉంటున్నాడు. బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన కేసులో న్యాయస్థానం మహేష్ ను దోషిగా నిర్ధారిస్తూ తీర్పు ప్రకటించింది. పోక్సో చట్టం కింద నమోదైన కేసు ఎల్.బి.నగర్‌లోని రంగారెడ్డి జిల్లా న్యాయస్థానంలో ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక న్యాయమూర్తి నిందితుడుని దోషిగా నిర్ధారిస్తూ ఇరవై ఏళ్ల కఠిన కారాగార శిక్ష, రూ. 5 వేల జరిమానా విధించారు. అదేవిధంగా బాధితురాలికి రూ.5 లక్షల పరిహారం అందించాలని ఈ కేసులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు సునీత, డి.రఘు వాదనలు వినిపించారు.

## గ్రీన్ హిల్స్ కాలనీ పార్కులో పంచాంగ శ్రవణం



**విశ్వంభర, ఎల్బీనగర్:** ఆర్కే పురం డివిజన్ గ్రీన్ హిల్స్ కాలనీ పార్కులో పంచాంగ శ్రవణ కార్యక్రమం అభ్యుదయ మహిళా మండలి, గ్రీన్ హిల్స్ కాలనీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నాగోల్ కు చెందిన ఆదిశేష శర్మ పంచాంగ శ్రవణమును శ్రోతులకు వినిపించారు. ఆత్మీయ అనుబంధాన్ని గుర్తుచేసే పండుగ ఉగాది అని ఆరు రుచులతో ఆరంభం మనసుకు తెచ్చేను తరగని సంతోషం పచ్చడిలాగే మీ జీవితం షడ్రుచులతో సంఘమంగా మారాలని అన్నారు. సరికొత్త ఆశలు నిండైన నవ్వుల ఆనందం శ్రేయస్సు సంతృప్తిని కొత్త కళలతో, కొత్త ఆశలతో, కొత్త భావాలతో, కొత్త ఆలోచనలతో జీవితంలో మరింత ముందుకు పోవాలని, మరింత ఎదగాలని కోరుకుంటూ ప్రతి ఒక్కరికి విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రోడ్ నెంబర్ - 3 లోని అనాధ శరణాలయానికి ఉగాది పండుగ సందర్భంగా పిండి వంటలు, పులిహోర అందజేశారు. ఈ కార్యక్రమంలో అభ్యుదయ మహిళా మండలి అధ్యక్షురాలు పుష్పలత రెడ్డి, సెక్రెటరీ అర్చన , ట్రెజరర్ కృష్ణవేణి, వైస్ ప్రెసిడెంట్లు గీతారెడ్డి, విజయలక్ష్మి, కాలనీ ప్రముఖులు పాశం సురేందర్ రెడ్డి, సతీష్, ధనంజయ , సేతు మాధవ, కే .వి. రావు, పైలా సంజీవరెడ్డి, యాదయ్య గౌడ్, పంతులు అదిశేషా శర్మ బండ్లగూడ, నరసి రెడ్డి, లింగస్వామి గౌడ్, వేణు గోపాల్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులు బంద్ చేయాలి - మాజీ డిప్యూటీ మేయర్ ఇబ్రామ్ శేఖర్



**విశ్వంభర, బడంగ్ పేట్:** బాలాపూర్ గ్రామంలో, బెల్ట్ షాపులు బంద్ చేయ్యాలని, గంజాయి లేకుండా చెయ్యాలని గ్రామంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు, చట్టానికి వ్యతిరేకంగా నడుస్తున్న ఈ రెండింటిని గ్రామ పరిదిలో బంద్ చెయ్యలని ఏక గ్రీవ తీర్మాణం చేసామని బడంగ్ పేట్ మాజీ డిప్యూటీ మేయర్ ఇబ్రామ్ శేఖర్ తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రాజకీయ పార్టీలు కుల సంఘాలు గత నెల 31 తేదీన సమావేశం ఏర్పాటు చేసి బెల్ట్ షాపులు బంద్ చేయాలని తీర్మానం చేయడం జరిగిందని తెలిపారు. 24 గంటలు అంబులెన్స్ సేవలు లాగా, మద్యం గంజాయి 24 గంటలు దొరుకుతున్నాయని అన్నారు. ఉదయాన్నే మందు తాగడం ద్వారాఅలవాటై బానిసలుగా మారి కుటుంబాలు నాశనం అయిపోతున్నాయని అన్నారు.ఆరోగ్యపరంగా, ఆర్థికపరంగా క్షీణించి, చివరకు అన్ని రకాలుగా నష్టపోయి ప్రాణాలు పోగొట్టుకొనే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. గంజాయి, మందు తీసుకోవడం వల్ల వావి వరసలు లేకుండా అత్యాచారానికి పాల్పడుతున్నారని అన్నారు. మహబూబ్ నగర్ లో సోమవారం ఒక మహిళపై ఎనిమిది మంది అత్యాచారం చేసిన సంఘటన ఇలా మద్యానికి, గంజాయికి బానిసైనవారే ఇలాంటి ఘటనలు చేస్తున్నారని అన్నారు. వెంటనే బెల్ట్ షాపులపై ఉక్కుపాదం మోపాలని ఆయన కోరారు.

## గ్రూప్ - 1 ర్యాంకర్ ను అభినందించిన ఎమ్మెల్యే సబితా



**విశ్వంభర, మీర్ పెట్:** తెలంగాణ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన గ్రూప్ - 1 ఫలితాలలో మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన సిద్దాల లావణ్య, బీరప్పల కుమార్తె కృత్తిక రాష్ట్రస్థాయిలో 5 వ ర్యాంకు సాధించి తన ప్రతిభను చాటింది. ఆమె విజయాన్ని గౌరవిస్తూ మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే, పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి శాలువాతో సత్కరించి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మట్టిలో మెరిసిన మాణిక్యం లాంటి కృత్తిక, కష్టానికి లభించే ఫలితానికి ప్రతీక. ఆమె భవిష్యత్తులో ఉన్నతమైన పదవిని చేపట్టబోతుండటం గర్వకారణం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, కార్పొరేషన్‌కు చెందిన పలువురు నాయకులు, ప్రముఖులు పాల్గొని కృత్తికను అభినందించారు

**ఆర్కే పురం డివిజన్ వాసవి కాలనీలోని అష్టలక్ష్మి దేవాలయం ఆధ్వర్యంలో రూపొందించిన ఉగాది తెలుగు సంవత్సరం క్యాలెండర్ను ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం వ్యవస్థాపక చైర్మన్ గౌరీశెట్టి చంద్రశేఖర్ గుప్తా, చైర్మన్ సురేష్ గుప్తా, జగన్ గుప్తా అయిత అంజయ్య గుప్తా తదితరులు పాల్గొన్నారు. ( విశ్వంభర, ఎల్బీనగర్)**



## గ్రూప్ వన్ లో సత్తా చాటిన మల్లేష్ కు సన్మానం



**విశ్వంభర, ఆమనగల్లు:** ఆమనగల్ మున్సిపాలిటీ గుర్రం గుట్ట కాలనీకి చెందిన వ్యవసాయదారులు కావటి యాదయ్య, పార్వతమ్మ కుమారుడు కావటి మల్లేష్ యాదవ్ ఇప్పటికే మూడు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికై తన ప్రతిభను చాటుకున్నాడు. ఇటీవల వెలువడిన గ్రూప్ 1 మెరిట్ లిస్టులో రాష్ట్రస్థాయిలో 187వ ర్యాంకు, మల్టీజోన్ 2 విభాగంలో 92వ ర్యాంకు సాధించాడు. ఉన్నత ఉద్యోగం సాధించాలన్న లక్ష్యంతో గ్రూప్ 1 లో కష్టపడి ఉత్తమ ర్యాంకు సాధించడం పట్ల ఆమనగల్ పట్టణానికి చెందిన కావటి మల్లేష్ యాదవ్ కు బిజెపి సీనియర్ నాయకులు ఆమనగల్ మాజీ జడ్పిటిసి కండె హరిప్రసాద్ సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు మాజీ ఎంపీపీ తల్లోజు లలిత, వెంకటయ్య, మాజీ కౌన్సిలర్లు బైకని శ్రీశైలం, విజయకృష్ణ, గోరటి నరసింహ, మాజీ సర్పంచ్ బక్కి కుమార్, జనిగల గిరి, వరికుప్పల శ్రీనివాస్, కరుణాకర్, సందీప్, రాజశేఖర్, భరత్, శ్రీను, యాదగిరి తదితరులు

## అధైర్య పడొద్దు అండగా ఉంటా - రాధాకృష్ణ ట్రస్ట్ చైర్మన్ దశరత్ నాయక్



**విశ్వంభర, కడ్తాల్:** కడ్తాల్ మండలంలోని పల్లెచెలక తండా గ్రామపంచాయతీలో ఇటీవల మృతి చెందిన పలు మృతుల కుటుంబాలకు జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ 20వేల రూపాయాల ఆర్థిక సాయం అందించింది. మంగళవారం ట్రస్ట్ చైర్మన్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ పల్లెచెలక తండాలో మృతి చెందిన విస్లావత్ రాజు, విస్లావత్ శ్రీను, విస్లావత్ రాము, మేరావత్ వెంకటయ్య కుటుంబాలను పరామర్శించారు. అనంతరం ఒక్కో కుటుంబానికి 5వేల రూపాయల చొప్పున నాలుగు కుటుంబాలకు 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని తన ట్రస్ట్ ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు లోకేష్ నాయక్, లాల్ కోట నరసింహ గౌడ్, హరిచంద్ నాయక్, మాజీ ఎంపిటిసి ప్రియా రమేష్, మాజీ ఉపసర్పంచ్ శారద పాండు, తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధు రుణాలను రికవరీ చేయాలి

### మాల మహానాడు మండల అధ్యక్షులు వీరస్వామి



**విశ్వంభర, జూలూరుపాడు:** గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో దళితులకు ఇచ్చిన దళిత బంధు రుణాలను రెవెన్యూ అధికారులు రికవరీ చేసుకోవాలని మాల మహానాడు మండల అధ్యక్షులు బడుగు వీరస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో లబ్ధి పొందిన దళితులు బిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయాక తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న రాజీవ్ యువ వికాసం పథకానికి అప్లై చేసుకుంటున్నారని అన్నారు. ఎవరైతే బిఆర్ఎస్ ప్రభుత్వంలో దళిత బంధువు లబ్ధి పొందీ తిరిగి అప్లై చేసుకున్నారో వారిపై రెవెన్యూ రికవరీ యాక్ట్ చట్టం కింద ఇచ్చిన యూనిట్ ను రికవరీ చేసుకోవాలని కోరారు. ఏ ప్రభుత్వం వచ్చినా వీరే తమ రాజకీయ అండదండలతో పైరవీలు నిర్వహించి పథకానికి అర్హులుగా గుర్తించుకుంటున్నారు. ఇలాంటి వారినే ఇచ్చుకుంటూ పోతే నిరుపేదలైన వారికి ప్రభుత్వ పథకాలు ఏ విధంగా చేకూరుస్తాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## హెచ్‌సీయూ భూములు కాపాడుకుందాం

### హైదరాబాద్ నగరాన్ని రక్షించుకుందాం
### బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్ కుమార్




**విశ్వంభర, హైదరాబాదు:** ఉచిత హామీలిచ్చి ప్రజాపాలన అని చెప్పి మోసం చేసి కమిషన్లకు అలవాటు పడ్డ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సెంట్రల్ యూనివర్సిటీ పరిధిలో గల 400 ఎకరాల ప్రభుత్వ భూమిని అమ్మకాని పెట్టడాని, వెంటనే నిలిపివేయాలని, అదేవిధంగా నిన్న రాత్రి విద్యార్థుల పైన జరిగిన దాడికి నిరసనగా సెంట్రల్ యూనివర్సిటీ భూముల వద్దకు హైదర్గూడా నుండి బయలుదేరగా బిజెపి ఎమ్మెల్యేలతో కలిసి ర్యాలీ గా వెళ్తూ ఉంటే బీజేపీ నాయకులను అరెస్ట్ చేసి కంచన్బాగ్ పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకల దీపక్ రెడ్డి సెంట్రల్ జిల్లా కోశాధికారి సూర్యప్రకాష్ సింగ్ నర్సింగ్ గౌడ్ నర్సింగ్ ముదిరాజ్ యశ్వంత్ శివ తదితరులు అరెస్టు అయినారు.

## ముఖ్యమంత్రి సహాయనిది పేదలకు వరం

### - ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**విశ్వంభర, మీర్ పెట్:** ముఖ్యమంత్రి సహాయనిది నిరుపేదలకు ఎంతో వరమని మాజీ మంత్రి, మహేశ్వరం శాసన సభ్యురాలు పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఆర్కేపురం డివిజన్ కి చెందిన యుగంధర్ శర్మ అనారోగ్యంతో బాధపడి చికిత్స చేయించుకున్నాడు. ముఖ్యమంత్రి సహాయనిధికి అప్లై చేసుకోగా మంజూరైన రూ. 48000 వేల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్కేపురం డివిజన్ అధ్యక్షులు పెండ్యాల నగేష్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ, నాయకులు సాజీద్, మహేందర్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, పెంబర్తి శ్రీనివాస్, వలిగొండ దీపు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిచడమే ప్రజా ప్రభుత్వ ఉదేశ్యం



**విశ్వంభర, నందిగామ:** నందిగామ మండల కేంద్రంలో మంగళవారం సన్నబియ్యం పంపిణీ పథకాన్ని షాద్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా నందిగామమండల కేంద్రంలోని రేషన్ షాప్ వద్ద రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా సన్న బియ్యం పంపిణీ చేసే కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టడం గర్వించదగ్గ విషయం అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడం మా ప్రభుత్వ ఉద్దేశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు జంగ నరసింహులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాదయ్య, మార్కిట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు కుమారస్వామి గౌడ్, కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి, నందిగామ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు పిట్టల రాములు, మరియు కాంగ్రెస్ కార్యకర్తలు రామ్ రెడ్డి,కావాలి కృష్ణ, రవి, సుమన్, తదితరులు పాల్గొన్నారు

### సన్నబియ్యం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**విశ్వంభర, సిద్దిపేట:** ప్రజాపాలన ప్రభుత్వంలో ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేపట్టిందన్నారు డీసీసీ ప్రధాన కార్యదర్శి చింతల రాజ్ వీర్. ఈ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నారాయణరావుపేట మండలంజక్కాపూర్గ్రామంలోఆపార్టీనాయకులతోకలిసిమంగళవారం సన్నబియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజు వీర్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలు తినని విధంగా దొడ్డు బియ్యం పంపిణీ చేసిందని విమర్శించారు. దీంతో చాలావరకు దొడ్డు బియ్యం పక్కదారి పట్టాయని చెప్పారు. రేషన్ కార్డులు లేని వారికి ప్రభుత్వం త్వరలోనే డిజిటల్ కార్డులు ఇస్తుందని చెప్పారు. గ్రామాలు, పట్టణాల్లోని పేద ప్రజలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు, సొంతంగా వ్యాపారాలు చేసుకునేందుకు ప్రభుత్వం కార్పొరేషన్ల ద్వారా రూ. 50 వేల నుంచి రూ. 4లక్షల వరకు రుణాలను ఇస్తుండటంపై నిరుద్యోగులు సంతోషంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాగుల అశోక్, గ్రామ వైస్ ప్రెసిడెంట్ మట్ల రాజు, మైనారిటీ అధ్యక్షుడు ఎండీ ఇబ్రహీం, మండల సోషల్ మీడియా కన్వీనర్ పల్లె ప్రశాంత్, సీనియర్ నాయకులు కంకణాల రమేష్, నిరుగొండ దేవయ్య, రేషన్ షాప్ డీలర్లు దొంతుల కిషన్, బదనపురం కిష్టయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### సన్నబియ్యం పథకం ప్రారంభం



**విశ్వంభర, హైదరాబాద్:** కేంద్ర ప్రభుత్వ సహకారంతో 5 కేజీలు, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 1 కేజీ సన్న బియ్యం ను ప్రభాత్ నగర్ లోని రేషన్ షాప్ లో సన్నబియ్యం పథకం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిది గా స్థానిక కార్పొరేటర్ రంగా నర్సింహ గుప్తా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా రంగా నర్సింహ గుప్తా గారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ఇంకో ఆరు సంవత్సరాలు ఉచిత బియ్యం అందించనుందని తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం 40 రూపాయలు భరిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం 10 రూపాయలు మాత్రమే ఖర్చు చేస్తోందని అన్నారు. ప్రజలకు మంచి ఆహారం, ఆరోగ్యం అందించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం సహకారంతో 5 కేజీల సన్న బియ్యం ఇస్తున్నందుకు వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, బీజేపీ నాయకులు వినోద్ యాదవ్, నవీన్ యాదవ్, వెంకన్న, వేణు గోపాల్ చారీ, నరేందర్ రెడ్డీ, కులదీప్, రమణ, రాజేష్, భాస్కర్, నితిన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వైశ్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం




**విశ్వంభర, సరూర్ నగర్:** తెలుగు నూతన సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా హైదరాబాద్ వైశ్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొత్తపేట అష్టలక్ష్మి ఆలయంలో విశ్వావసు నామ సంవత్సర ఉగాది పంచాంగ శ్రవణ కార్యక్రమం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాద్ వైశ్య యూత్ అసోసియేషన్ పూర్వ అధ్యక్షులు దండు రాజు, గౌరవ అతిథిగా అష్టలక్ష్మి ఆలయ చైర్మన్ సురేష్ కుమార్ సోమ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మ ప్రచారం సాంస్కృతిక పరిరక్షణ, వైదిక విజ్ఞానాన్ని, సనాతన సాంప్రదాయాలను భావి తరాలకు అందించాలనే కాంక్షతో కృషి చేస్తున్న హైదరాబాద్ వైశ్య యూత్ అసోసియేషన్ సభ్యులను అభినందించారు. హైదరాబాద్ వైశ్య యూత్ అసోసియేషన్ పంచాంగం యొక్క గొప్ప ప్రారంభోత్సవం సాంప్రదాయ వైబ్‌లతో, సభ్యులకు దర్శనం, తరువాత ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో హైదరాబాదు వైశ్య యూత్ అసోసియేషన్ అధ్యక్షులు దేవేందర్, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, కోశాధికారి బాల వంశీకృష్ణ, హైదరాబాద్ వైశ్య యూత్ అసోసియేషన్ 2024-2025 అధ్యక్షులు నరేష్ గుప్త , ప్రధాన కార్యదర్శి నాగార్జున, కోశాధికారి ఉదయ్ భాస్కర్, ప్రాజెక్టు అడ్వైజర్స్ శరత్ చంద్ర బొగ్గారపు, అరవింద్ గుడిశెట్టి, వెంకటేష్ శేరి ప్రాజెక్టు చైర్మన్స్ వినీత్ ఉప్పల, విష్ణు నార్ల, సందీప్ చొక్కారపు ప్రాజెక్టు కో ఆర్డినేటర్స్ సంతోష్, సందీప్, శివకృష్ణ పంపాటి, ప్రశాంత్ నాగుబండి, నరేష్ గట్టు వీరితో పాటు నల్ల సంతోష్ కుమార్, శ్రీనివాస్, వరుణ్ బొగ్గారపు, సెక్రటరీ వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పథకం ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

### ప్రతి పేద కుటుంబంలో ఆనందం నింపిన తెలంగాణ ప్రభుత్వం



విశ్వంభర, మహేశ్వరం: తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న ఉచిత సన్న బియ్యం పథకం ప్రారంభోత్సవం కార్యక్రమం దిగ్విజయంగా రూపు దాల్చుకుంది. మహేశ్వరం నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచెన్న గారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం 9 గంటల నుండి అమీర్పేట్, మాణిక్యమ్మ గూడ, చిన్న తుప్పెర, పోరండ్ల, దుబ్బచెర్ల, పెండ్యాల గ్రామాలలో కాంగ్రెస్ నాయకుల మధ్య సన్న బియ్యం పథకం ప్రారంభించడం జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి సన్న బియ్యం కార్యక్రమం చేపట్టడంతో గ్రామాలలో ప్రతి పేద కుటుంబం ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహేశ్వరం నియోజకవర్గం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య, మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవుల యాదయ్య, అమీర్పేట్ గ్రామ మాజీ సెక్రెటరీ గుండమోని అంజయ్య, అమీర్పేట్ గ్రామ ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు ఆవుల రఘుపతి, అమీర్పేట్ గ్రామ శాఖ అధ్యక్షులు రాజేందర్, అమీర్పేట గ్రామ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ చైర్మన్ గోల్కొండ శ్రీనివాస్, అమీర్పేట గ్రామ ఎస్సిసిఎల్ అధ్యక్షులు ఎన్. బాలరాజు, అమీర్పేట్ గ్రామ మాజీ వార్డ్ మెంబర్ సభ్యులు కడల భాస్కర్, మహేశ్వరం నియోజకవర్గం సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర చంద్రమోహన్, గ్రామ పెద్దలు, మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు, రేషన్ డీలర్లు, గ్రామస్తులు, వివిధ హోదాలో ఉన్న నాయకులు, అమీర్పేట్ గ్రామ యూత్ కాంగ్రెస్ నాయకులు సిహెచ్ బాలకృష్ణ, అమీర్పేట్ సోషల్ మీడియా అధ్యాక్షులు ఎర్ర నవీన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## విమానయాన శాఖ మంత్రి రాంమోహన్ నాయుడుతో భేటీ అయిన ఎంపీలు



**విశ్వంభర, న్యూఢిల్లీ,** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ కే.ఆర్.సురేష్ రెడ్డి, డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర, విప్ దీవకొండ దామోదర్ రావు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ బండి పార్థసారథి రెడ్డిలు పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రాంమోహన్ నాయుడుతో భేటీ అయ్యారు. పార్లమెంట్ ప్రాంగణంలోని మంత్రి ఛాంబర్ లో మంగళవారం సాయంత్రం ఎంపీలు ఆయనతో సమావేశమై తెలంగాణలో విమానశ్రయాల ఏర్పాటుపై చర్చించారు. మామూనూర్ (వరంగల్) విమానాశ్రయం పనులు మొదలు పెట్టి త్వరితగతిన పూర్తి చేయాల్సిందిగా కోరారు. నిజాం కాలంలో నిర్మించిన మామూనూర్ నుంచి గతంలో విమాన సర్వీసులు నడిచాయని, ఇక్కడ నుండి తిరిగి విమానాలు ప్రారంభిస్తే వరంగల్, దాని పరిసర జిల్లాలకు చెందిన ప్రయాణీకులకు సౌకర్యవంతంగా ఉంటుందని ఎంపీలు సురేష్ రెడ్డి, రవిచంద్ర, దామోదర్ రావు, పార్థసారథి రెడ్డిలు మంత్రి రాంమోహన్ నాయుడుకు వివరించారు. అలాగే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రానికి సమీపాన ప్రతిపాదిత విమానశ్రయం ఏర్పాటు ప్రక్రియను మరింత వేగవంతం చేయాల్సిందిగా వారు మంత్రిని కోరారు. సింగరేణి సంస్థ ప్రధాన కార్యాలయంతో పాటు నవభారత్, ఐటీసీ, మణుగూరు హెవీ వాటర్ ప్లాంట్ సహా పలు పరిశ్రమలు నెలకొన్నాయని, దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయానికి వచ్చేపోయే భక్తులకు ఇక్కడ ఏర్పాటు చేసే విమానాశ్రయం సౌకర్యవంతంగా ఉంటుందని మంత్రి నాయుడుకు బీఆర్ఎస్ ఎంపీలు సురేష్ రెడ్డి, రవిచంద్ర, దామోదర్ రావు, పార్థసారథి రెడ్డిలు వివరించారు. అదేవిధంగా ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లా కేంద్రాల సమీపాన ప్రతిపాదిత విమానశ్రయాల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వాల్సిందిగా ఎంపీలు కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారు.

## ప్రజా పంపిణీ వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పు

### రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి



విశ్వంభర, మహేశ్వరం/కందుకూర్: దేశంలో ఏ రాష్ట్రంలో పంపిణీ చేయని విదంగా ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం కార్యక్రమాన్ని మంగళవారం కందుకూరు మండల పరదిలోని బాచుపల్లిలో మాజీ ప్రజా ప్రతినిధులు ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు చెవులపల్లి క్రిష్ణ నాయకులతో కలసి రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాండురంగా రెడ్డి మాట్లాడుతూ పేదల ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేసింది. అణగారిన బడుగు బలహీన వర్గాల దళిత గిరిజన బీసీ మైనారిటీ ప్రజలకు ఆహార భద్రత కల్పించాలి అన్నదే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ సంకల్పం. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సంబంధించి ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తుందని అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మెదటి నుండి పేద ప్రజల పక్షపాతి అని అన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్) పథకాన్ని డెబ్బై మూడు సంవత్సరాల క్రితం 1957లో మాజీ ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ప్రవేశపెట్టారని అని అన్నారు.ఈ కార్యక్రమం లోమాజీ సర్పంచ్ లు కప్పాటి భూపాల్ రెడ్డి, ఆరోగ్య రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మద్దెల శ్రీశైలం, కత్తుల వెంకటేష్, కత్తుల శ్రీశైలం, ఆనగోని నగేష్ గౌడ్, నవీన్ గౌడ్, మలగల విజయ్, కుమార్, శంకరయ్య యాదవ్, తదితరులు పాల్గన్నారు.

## ఇన్స్యూరెన్స్ కంపెనీలకు అప్పగించే చర్యలను తిప్పికొట్టాలి

- **సంక్షేమ బోర్డు అడ్వైజరి కమిటీలో అన్ని కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలి.**
- **విలీన సభలో ఐ.కృష్ణ ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు డిమాండ్.**




**విశ్వంభర, మహబూబాబాద్**: భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ఐఎఫ్ టి యు తో పాటు అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ఎన్నో పోరాటాల ఫలితంగా భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టం 1996 లో వచ్చిందని ఇందులో కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించకుండా సంక్షేమ నిధులను ప్రభుత్వాలు దుర్వినియోగం చేస్తూ, ప్రైవేట్ కంపెనీలకు దారాదత్తం చేస్తూ కార్మికులకు అందాల్సిన సంక్షేమ సౌకర్యాలను అమలు చేయకుండా అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని, ఇందువల్ల కార్మికులకు తీరని నష్టం జరుగుతుందని, దీనికి వ్యతిరేకంగా భవన మరియు ఇతర నిర్మాణాల కార్మికులందరూ ఉద్యమించాలని పిలుపునిచ్చారు. నామమాత్రంగా ఉన్న కార్మిక చట్టాల కోరలను లేబర్ కోడ్ ల పేరుతో పికేసి పెట్టుబడిదారులకు కట్టు బానిసలుగా మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భవన నిర్మాణ కార్మికులకు హక్కులు, కనీస వేతనాలు, పెన్షన్, పిఎఫ్ సౌకర్యం లు లేవని అరాకోర లేబర్ కార్డు లు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని విమర్శించారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమాన్ని ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీల కు అప్పగించి చేతులు దులుపు కోవాలనే ప్రభుత్వ ఆలోచన అత్యంత దుర్మార్గమైందని ఇది భవన నిర్మాణ కార్మికుల మనుగడకు ఉరితాడు లాంటిద ని అన్నారు. నిర్మాణరంగంలో కార్మికుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి క్లైములకు నిధులను పెంచాలని, పనిగంటలను తగ్గించాలని, 50 ఏళ్ళు నిండిన వారికి 6 వేల పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా పార్టీ కార్యాలయం భట్టుఅంజయ్య భవనంలో ఏర్పాటుచేసిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.జనార్ధన్, జె .సీతారామయ్య, జి .అనురాధలు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఎత్తయిన మేడలు, భారీ ప్రాజెక్టులు రోడ్లు, తదితర నిర్మాణాల్లో పనిచేస్తున్న కార్మికులు దేశవ్యాప్తంగా కోట్లాది మంది ఉన్నారని భవన నిర్మాణాల కార్మికులందరూ నిత్యం అత్యంత ప్రమాదకరమైన పరిస్థితుల్లో పని చేస్తూ దుర్భర దారిద్రమైన జీవితాలను గడుపుతున్నారని తెలిపారు. భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా, సంఘటితంగా సమర శీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ భవన నిర్మాణ కా ర్మిక సంఘం(ఐఎఫ్టీయూ) తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం(ఐఎఫ్టీయూ) విలీనసభ జిల్లా కేంద్రం మహబాద్ లో మాధవన్న నగర్ లో బట్టు అంజయ్య భవన్ లో జరిగింది. ఈ విలీనసభకు ఇరుసంఘాల అధ్యక్షులు మాదంశెట్టి నాగేశ్వ రరావు, గంటా నాగయ్యలు అధ్యక్షత వహించారు. సభకు ముందు మహబాద్ జిల్లా కేంద్రంలో గాంధీ పార్క్ నుండి బస్టాండ్ మీదుగా బట్టు అంజయ్య భవన్ వరకు కార్మిక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు శివ్వారపు శ్రీధర్, రాష్ట్ర నాయకులు సామ పాపయ్య , హెచ్.లింగన్న, గౌని నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు పర్వత కోటేష్, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు ఎండి. జబ్బర్, లక్ష్మయ్య, బాలమల్లు, దేశోజు మధు, కామల్ల శ్రీను, పటేల్, బోడ నాగేశ్వరరావు, సురేష్, ఇంజా శ్రీనివాస్, ఎర్రం శ్రీనివాస్ గుండ్ల రామన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ని మర్యాదపూర్వకంగా కలిసిన జర్నలిస్టులుగాయాలు



**విశ్వంభర, మిర్యాలగూడ:** తెలంగాణలో ఎమ్మెల్యే కోటా కింద ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన బహుజన సామాజిక వర్గానికి చెందిన గిరిజన ముద్దుబిడ్డ, ప్రజలందరి నోట్లో నాలుకలాగా ఉండే ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన వేద న్యూస్ మిర్యాలగూడ నియోజకవర్గ ఇన్చార్జ్ కొత్తపల్లి సైదులు, క్యూ న్యూస్ & శనార్తి దామచర్ల మండలం పాత్రికేయుడు కొత్తపల్లి రాంబాబు సోదరులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజన వర్గానికి ఎప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడు ఎమ్మెల్సీగా ఎన్నిక కావడం సంతోషంగా ఉందని, వారు మరిన్ని మంచి పదవులు అధిరోహించాలని, మంత్రివర్గ విస్తరణలో చోటు దక్కించుకోవాలని ఆశిస్తున్నామని అన్నారు.

### దేవుని పడకల్లో సన్న బియ్యం పంపిణీ



**విశ్వంభర, తలకొండపల్లి:** తలకొండపల్లి మండలం దేవునిపడకల్ గ్రామం లో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం లో దేవునిపడకల్ మాజీ సర్పంచ్ కడమోని శ్రీశైలం గ్రామంలోని రేషన్ షాపులో రేషన్ కార్డులు ఉన్న లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. సన్న బియ్యం పథకానికి శ్రీకారం చుట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కడమోని శ్రీశైలం గ్రామస్తులతో కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ లక్ష్మి నారాయణ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు తుమ్మల కృష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

### బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా యాదాసు యాదయ్య



**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల కేంద్రంలోని రామన్నపేట బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా రామన్నపేట మండలం, మునిపంపుల గ్రామానికి చెందిన యాదాసు యాదయ్య ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా అతని మిత్రులు, శ్రేయోబిలాషులు, తోటి న్యాయవాదులు హృదయ పూర్వక అభినందనలు తెలిపారు.

### మాహేశ్వరం నియోజకవర్గ ప్రజలకు భరోసా సబితా ఇంద్రారెడ్డి



విశ్వంభర, మహేశ్వరం: మహేశ్వరం మండలం సిరిగిరి పురం గ్రామంలోగత కొంత కాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఎర్రమేకల పద్మమ్మ నగరంలోని నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నరు. వారికి ఆర్థిక పరమైన ఇబ్బందుల దృష్ట్యా నేనున్నానంటూ మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి చొరవతీసుకుని రూ. 2,00,000ల ఎల్ ఓ సి అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా ఏ అవసరం వచ్చిన నేనున్నానంటూ భరోసా కల్పిస్తూ ధైర్యం చెప్పారు. వారికి ధన్యవాదాలు తెలిపిన ఎల్ ఓ సి లబ్దిదారు పద్మమ్మ భర్త పర్వతాలు కార్యక్రమంలోమహేశ్వరం బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు దుద్దు క్రిష్ణ యాదవ్, మండల యూత్ ప్రెసిడెంట్ దయాలు శ్రీను, మిద్దింటి సురేష్, తెల్జీరి, శ్రీశైలం యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



**పేద ప్రజల పక్షపాతి, ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిచడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్నబియం పథకాన్ని మధు యాష్కీ ఆదేశాల మేరకు చైతన్యపురి డివిజన్ లో ప్రారంభించడం జరిగిందని క్యాంపెయినింగ్ కమిటీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ దాము మహేందర్ యాదవ్ తెలిపారు. (విశ్వంభర, ఎల్బీనగర్)**

## ఇళ్ల కూల్చివేతలు షాక్‌కు గురిచేశాయి యూపీ ప్రభుత్వంపై సుప్రీం ఆగ్రహం



**ఢిల్లీ:** ఇళ్ల కూల్చివేతల అంశమై ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. ఆ తీరు దిగ్భ్రాంతికరమని వ్యాఖ్యానించింది. బాధితులకు ఆశ్రయం పొందే హక్కు కూడా లేదా..? అని ప్రశ్నించింది . అధికారులు కూల్చేసిన వేసిన ఇంటి బయట ఒక చిన్నారి ఏడుస్తూ ఉన్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారడం గురించి న్యాయమూర్తి మాట్లాడుతూ.. ఇటువంటి దృశ్యాలు చూసి ప్రజల హృదయాలు కలత చెందుతున్నాయన్నారు.''కూల్చివేతలు పూర్తిగా అమానవీయం. చట్టవిరుద్ధం. దేశంలో రూల్ ఆఫ్ లా ఒకటి ఉంది. ఈ తరహాలో నివాస భవనాల కూల్చివేత ఒక ఫ్యాషన్ కాకూడదు. బాధితులకు ఆరువారాల్లో రూ.10 లక్షల చొప్పున పరిహారం చెల్లించాలి'' అని ప్రయాగ్‌రాజ్ అభివృద్ధి సంస్థను ఆదేశించింది. ప్రయాగ్‌రాజ్‌లో చట్టప్రక్రియను పాటించకుండా కూల్చివేతలు చేపట్టడాన్ని గతంలోనూ సుప్రీం తీవ్రంగా స్పందించింది. ఇది తప్పుడు సంకేతాలను పంపుతోందని అసహనం వ్యక్తంచేసింది.2023లో పోలీస్ ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన గ్యాంగ్‌స్టర్ అతీక్ అహ్మద్‌కు చెందిన భూమిగా భావించి, అందులోని నివాసాలను రాష్ట్ర ప్రభుత్వం తప్పుగా కూల్చివేసిందని బాధితులు తమ పిటిషన్‌లో పేర్కొన్నారు. వారిలో ఒక న్యాయవాది, ఒక ప్రొఫెసర్‌తో పాటు మరికొందరు ఆ బాధితులు ఉన్నారు. అయితే కూల్చివేతలకు సంబంధించి వారు వేసిన పిటిషన్లను గతంలో అలహాబాద్ హైకోర్టు తోసిపుచ్చింది. దాంతో వారు సుప్రీంను ఆశ్రయించారు.

## నక్సల్స్ ప్రభావిత జిల్లాలు 12 నుంచి ఆరుకు తగ్గాయి: అమిత్‌షా



**ఢిల్లీ:** ఛత్తీస్‌గఢ్ అడవుల్లో భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య తరచూ ఎదురు కాల్పుల ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఇటీవల జరుగుతున్న వరుస ఘటనల్లో పలువురు మావోయిస్టులు ప్రాణాలు కోల్పోతుండగా..మరికొందరు ప్రభుత్వానికి లొంగిపోతున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలో ప్రస్తుతం నక్సల్స్ ప్రభావిత జిల్లాలు 12 నుంచి ఆరుకు పరిమితమైనట్లు పేర్కొన్నారు. దీంతో మనం మరో మైలు రాయిని చేరుకున్నామన్నారు. దేశంలో మావోయిస్టుల హింస, భావజాలాన్ని నిర్మూలించి శాంతిని నెలకొల్పాలని ప్రధాని మోడీ నిర్ణయించుకున్నారని.. ఇందులో భాగంగా సురక్షిత భారత్‌ను నిర్మించడానికి తాము కృషి చేస్తున్నామని అన్నారు. వచ్చే ఏడాది మార్చినాటికి నక్సలిజాన్ని పూర్తిగా పెకిలించివేస్తామని పునరుద్ఘాటించారు. హోంమంత్రిత్వ శాఖ రూపొందించిన నివేదికల ప్రకారం.. దేశంలో నక్సల్స్ ప్రభావిత జిల్లాలు 12 ఉన్నాయి. నివేదికల ప్రకారం..2015లో ఇవి 35 ఉండగా..2018 నాటికి 30కి తగ్గాయి. 2021నాటికి 25కు వచ్చాయి. తాజాగా భద్రతా దళాలు చేపడుతున్న వరుస దాడుల వల్ల ఇవి 6కు చేరాయి. బస్తర్ ప్రాంతంలో సోమవారం భద్రతా సిబ్బంది, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఓ మహిళా మావోయిస్టు మృతి చెందింది. తాజా ఘటనతో కలిపి ఈ ఏడాది ఇప్పటివరకు ఛత్తీస్‌గఢ్‌లో 135 మంది మావోయిస్టులు భద్రతా సిబ్బంది కాల్పుల్లో చనిపోయారు. ఇందులో 119 మంది ఒక్క బస్తర్ డివిజన్‌లోనే మరణించినట్లు అధికారులు తెలిపారు. గత శనివారం సుక్మా, బీజాపుర్‌లో జరిగిన రెండు ఘటనల్లో 18 మంది మావోయిస్టులు మృతి చెందారు. మరో వైపు సోమవారం 50మంది మావోయిస్టులు తాము లొంగిపోతున్నట్లు ప్రకటించారు.

## చైనాలో ఎగిరే ట్యాక్సీలకు గ్రీన్ సిగ్నల్..



**బీజింగ్:** ఎగిరే ట్యాక్సీల విషయంలో చైనా కీలక ముందడుగు వేసింది. పైలట్ అవసరం లేని ఫ్లయింగ్ ట్యాక్సీలను కమర్షియల్‌గా వినియోగించేందుకు అక్కడి సివిల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ చైనా అనుమతిచ్చింది. ఈహ్యాంగ్ హోల్డింగ్స్, హెఫీ హే ఎయిర్‌లైనస్ సంస్థలకు ఈ మేరకు ఎయిర్ ఆపరేటర్ సర్టిఫికెట్‌ను జారీ చేసింది. అర్బన్ ఏరియాల్లో పర్యటక స్థలాల సందర్శనకు ప్రయాణికుల డ్రోన్లను వినియోగించుకునేందుకు అనుమతించినట్లు సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్ తన కథనంలో పేర్కొంది. ఏదైనా కంపెనీ కార్యకలాపాలు ప్రారంభించాలంటే ఎయిర్ ఆపరేటర్ సర్టిఫికెట్ తప్పనిసరి. టైప్ సర్టిఫికెట్, ప్రొడక్షన్ సర్టిఫికెట్, ఎయిర్ వర్తీనెస్ సర్టిఫికెట్ వంటి అనుమతులు అనంతరం ఈ సర్టిఫికెట్‌ను జారీ చేస్తారు. ఈ నేపథ్యంలో ఈ రెండు కంపెనీలు తమ కార్యకలాపాలు ప్రారంభించేందుకు మార్గం సుగమం అయ్యింది. త్వరలోనే ఎయిర్ ట్యాక్సీలు రివ్వున గాల్లోకి ఎగరనున్నాయి. క్వాంటమ్ కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, 6జీ నెట్‌వర్క్ వంటి వాటితో పాటు తక్కువ ఎత్తులో ఎగిరే డ్రోన్లు, బ్లింప్స్ (గాలితో నిండిన బెలూన్లు), ఫ్లయింగ్ కార్లను చైనా ప్రమోట్ చేస్తోంది. దేశ ఆర్థిక వ్యవస్థను మరింత విస్తరించడంలో ఇది కూడా కీలక భూమిక పోషిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. ప్రస్తుతం ఈ ఎయిర్‌ట్యాక్సీలకు సంబంధించి చైనా జర్నలిస్టు ఒకరు పోస్ట్ చేసిన వీడియో వైరల్‌గా మారింది.

# యూపీ పాఠశాలల్లో తమిళం, తెలుగు నేర్పిస్తున్నాం: యోగి



**లక్నో:** జాతీయ విద్యా విధానం (ఎన్‌ఈపీ)లో భాగమైన త్రిభాషా సూత్రం అమలుపై తమిళనాడు- కేంద్రంలోని బీజేపీ మధ్య గత కొన్ని రోజులుగా తీవ్ర వివాదం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ రాష్ట్రంలోని పాఠశాలల్లో తమిళం, తెలుగు, కన్నడ భాషలనూ బోధిస్తున్నట్లు పేర్కొన్నారు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. 'యూపీలోని కొన్ని పాఠశాలల్లో తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ, బెంగాలీ, మరాఠీ వంటి భాషలను బోధిస్తున్నాం. దీని కారణంగా మా రాష్ట్రం ఏమైనా చిన్నదైపోతుందా?. లేదు కదా..! దీనివల్ల కొత్త ఉపాధి అవకాశాలు, ఉద్యోగాలను సృష్టించగలుగుతున్నాం' అని యోగి పేర్కొన్నారు. ఈ సందర్భంగా తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ పై ఆయన విమర్శలు చేశారు. స్వార్థపూరిత రాజకీయ ప్రయోజనాల కోసమే త్రిభాషా విధానంపై వివాదాలు రాజేస్తున్నారని ఆరోపించారు. ఇది యువత ఉపాధి అవకాశాలను తీవ్రంగా దెబ్బతీస్తుందన్నారు. యోగి వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత కార్తీ చిదంబరం స్పందించారు. ''యూపీలో తమిళంలో పాఠాలు చెప్పేందుకు ఎంత మంది ఉపాధ్యాయులు ఉన్నారనే వివరాలను రాష్ట్ర ప్రభుత్వం తెలియజేస్తుందా?'' అని ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. తమిళ భాషను నేర్చుకునేందుకు ఎంత మంది విద్యార్థులు నమోదు చేసుకున్నారనే వివరాలను కూడా బయటపెట్టాలన్నారు. తమిళనాడులోని విద్యార్థులు హిందీని తప్పనిసరిగా నేర్చుకోవాల్సిన అవసరం లేదని ఈ సందర్భంగా కార్తీ పేర్కొన్నారు. రాష్ట్రానికి వచ్చే కార్మికులు తమిళం నేర్చుకుని రారని, హిందీ బలవంతంగా రుద్దాలనే మీ ఆలోచన ఆపేయాలని మండిపడ్డారు. త్రిభాషా విధానంపై ఇటీవల కూడా యోగి, స్టాలిన్‌ల మధ్య మాటల యుద్ధం నడిచింది. ఓటు బ్యాంకు ప్రమాదంలో పడింది కాబట్టే స్టాలిన్ దీన్ని వ్యతిరేకిస్తున్నారని యోగి విమర్శించారు. దీనికి తమిళనాడు సీఎం బదులిస్తూ.. తమకు పాఠాలు నేర్పడం పొలిటికల్ డార్క్ కామెడీలా ఉందంటూ ఎద్దేవా చేశారు. జాతీయ విద్యావిధానంలోని (ఎన్‌ఈపీ-2020) త్రిభాషా సూత్రంపై రాజకీయ దుమారం రేగుతోంది. కొత్త విధానంలో భాగంగా మూడు భాషలను విద్యార్థులు నేర్చుకోవాల్సిందేనని, అందులో రెండు జాతీయ భాషలు ఉండాలని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. అయితే, హిందీని అందరిపై బలవంతంగా రుద్దడానికే కేంద్రం దీనిని తెరపైకి తెచ్చిందని కొన్ని రాష్ట్రాలు ఆరోపిస్తున్నాయి. దీంతో త్రిభాషా సూత్రంపై దేశవ్యాప్తంగా పెద్దఎత్తున చర్చ జరుగుతోంది.

## మయన్మార్ లో మరోసారి భూకంపం



**మయన్మార్:** మయన్మార్ ను మరోసారి భూకంపం వణికించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేల్ పై 4.5గా నమోదైంది. ప్రాణ భయంతో ప్రజలు బిక్క చచ్చిపోయారు. దీని ఆస్తి, ప్రాణ నష్టం వివరాలు తెలియాల్సి ఉంది. అయితే ఇటీవలే మయన్మార్ ను భారీ భూకంపం అతలాకుతలం చేసిన సంగతి తెలిసిందే. మార్చి 28న రిక్టర్ స్కేలుపై 7.7గా నమోదు కాగా... మయన్మార్, బ్యాంకాక్లో వందలాది భవనాలు పేకమేడల్లా కుప్పకూలి పోయాయి. ఒకే రోజు మూడుసార్లు అధిక తీవ్రతతో భూకంపాలు సంభవించడంతో భారీ ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లింది. ఈ భూకంప ధాటికి 2700 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా.. 4500 మందికి పైగా గాయపడ్డారు. మరో 500 మంది ఆచూకీ లభ్యం కావాల్సి ఉంది. శిథిలాల కింద భారీ సంఖ్యలో జనం చిక్కుకుపోయారని అధికారులు భావిస్తున్నారు. కాగా మయన్మార్, థాయ్ లాండ్కు సహాయం చేసేందుకు ప్రపంచ దేశాలు ముందుకు వచ్చాయి. ప్రభావిత ప్రాంతాల్లో ఆహారం, నీరు, షెల్టర్ అందేలా చర్యలు తీసుకుంటున్నారు.

## ఆరోగ్య శాఖపై ట్రంప్ కొరడా.. ఉద్యోగులకు తొలగింపు నోటీసులు!




**వాషింగ్టన్:** అమెరికాలో ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్యను తగ్గించడమే లక్ష్యంగా పెట్టుకున్న ట్రంప్ యంత్రాంగం.. తాజాగా ఆరోగ్య విభాగంలో కోతలు మొదలుపెట్టింది. ఆరోగ్యం, మానవ సేవల విభాగం ఉద్యోగులకు తొలగింపు నోటీసులు పంపడం ప్రారంభించింది. హెచ్‌హెచ్‌ఎస్, ఇతర ప్రభుత్వ ఏజెన్సీల్లోని కార్మికులను తగ్గించాలని ట్రంప్ చర్యలు తీసుకున్న రోజుల వ్యవధిలోనే ఈ పరిణామం చోటుచేసుకుంది. అంటువ్యాధుల పర్యవేక్షణ, ఆహారం, ఆసుపత్రుల తనిఖీ, సగానికిపైగా దేశ జనాభా ఆరోగ్య బీమా కార్యక్రమాలను పర్యవేక్షించడంలో అమెరికా ఆరోగ్య విభాగం కీలకంగా వ్యవహరిస్తుంది. అయితే, ఈ డిపార్ట్‌మెంట్ పునర్వ్యవస్థీకరణలో భాగంగా 10వేల మంది ఉద్యోగులను తొలగించనున్నట్లు ఆరోగ్యశాఖ మంత్రి రాబర్ట్ ఎఫ్ కెనడీ జూనియర్ ఇటీవల ప్రకటించారు. తద్వారా ఏడాదికి దాదాపు 1.8 బిలియన్ డాలర్లు ఆదా అవుతుందన్నారు. కార్మిక శక్తిని 82 వేల నుంచి 62 వేలకు తగ్గించుకోనున్నట్లు తెలుస్తోంది. వీరిలో ముందస్తు పదవీ విరమణ తీసుకునే వారు సహా బైఅవుట్ ఆఫర్ పొందేవారు ఉన్నారు.ఈ కోతల ప్రభావం

## భారత్- చైనా సంబంధాలకు 75 ఏళ్లు.. జిన్‌పింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు



**బీజింగ్:** భారత్- చైనా దౌత్య సంబంధాలకు 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇరుదేశాలు మరింత సన్నిహితంగా కలిసి పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ మేరకు భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో పరస్పర అభినందన సందేశాలను ఇచ్చిపుచ్చుకున్నారు. ఇరుదేశాల మధ్య సంబంధాలు ఏనుగు- డ్రాగన్‌లా అభివృద్ధి చెందాలని అన్నారు. 2020లో తూర్పు లద్దాఖ్‌లో సైనికుల మధ్య తీవ్ర ఘర్షణతో ఇరు దేశాల మధ్య స్తంభించిన సంబంధాలను పునరుద్ధరించే ప్రయత్నాలు కొనసాగుతున్న తరుణంలో ఈ పరిణామం చోటుచేసుకోవడం విశేషం.పొరుగు దేశాలు శాంతియుతంగా ఉండేందుకు మార్గాలను అన్వేషించాలన్న జిన్‌పింగ్.. కీలకమైన అంతర్జాతీయ వ్యవహారాల్లో సంప్రదింపులు, సమన్వయాన్ని మరింతగా పెంచుకొనేందుకు, సరిహద్దు ప్రాంతాల్లో శాంతిని సంయుక్తంగా కాపాడేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. మరోవైపు.. భారత్- చైనా మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి నేటికి 75 ఏళ్లు అని చైనా విదేశాంగశాఖ అధికార ప్రతినిధి గువో జియాకున్ అన్నారు. చైనా అధ్యక్షుడు, ప్రధాని.. భారత రాష్ట్రపతి, ప్రధానిలతో అభినందన సందేశాలు ఇచ్చిపుచ్చుకున్నట్లు మీడియా సమావేశంలో వెల్లడించారు. రెండు దేశాలూ పురాతన నాగరికతలు కలిగి ఉన్నాయని, ప్రధానంగా అభివృద్ధి చెందుతున్న దేశాలు అన్నారు. గ్లోబల్ సౌత్‌లో ముఖ్యమైన సభ్యులైన ఇరు దేశాలూ ఆధునికీకరణలో కీలక దశలో ఉన్నాయని పేర్కొన్నారు.

## పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి.. ఎర్రబ్యాడ్జీలతో ఏపీఎస్‌ఆర్టీసీ ఉద్యోగులు రెండ్రోజుల నిరసన

**విశ్వంభర, విజయవాడ:** తమ సమస్యలు పరిష్కారించాలని కోరుతూ ఏపీ వ్యాప్తంగా అన్ని బస్ డిపోల్లో ఏపీఎస్‌ఆర్టీసీ ఉద్యోగులు రెండు రోజుల పాటు ఎర్రబ్యాడ్జీలతో నిరసన తెలియజేయనున్నారు. ఎన్‌ఎంయూఏ ఆధ్వర్యంలో రెండురోజుల పాటు ఉద్యోగులు నిరసన వ్యక్తం చేయనున్నారు. ఆర్టీసీ ఉద్యోగుల సస్పెన్షన్లు, తొలగింపులు లేకుండా 1/2019 సర్క్యులర్‌ను అమలు చేయాలని ఉద్యోగులు కోరుతున్నారు. గత నాలుగేళ్లుగా నిలిచిపోయిన పదోన్నతులు వెంటనే చేపట్టాలన్నారు. ఈ మేరకు ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావుకు ఎంఎంయూఏ నేతలు వినతి పత్రం అందించారు. ''మహిళా ఉద్యోగులకు ప్రభుత్వ జీవో ప్రకారం పిల్లల సంరక్షణ సెలవు మంజూరు చేయాలి. నాన్ ఆపరేషనల్ ఉద్యోగుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి. ఈహెచ్‌ఎస్ స్థానంలో పాత వైద్య విధానాన్ని పునరుద్ధరించాలి. ఎలక్ట్రిక్ బస్సులను ప్రభుత్వం లేదా సంస్థ ద్వారా కొనుగోలు చేయాలి. నైట్ అవుట్ అలవెన్సును రూ.150 నుంచి రూ. 400 వరకు పెంచాలి'' అని వినతి పత్రంలో కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఎంఎంయూఏ నేతలు కోరారు.



## ఎన్టీఆర్ జిల్లాలో పింఛన్‌దారుల సొమ్ముతో పరారైన వెల్ఫేర్ అసిస్టెంట్



**విశ్వంభర, కంచికచర్ల:** ఎన్టీఆర్ జిల్లాలోని కంచికచర్లలో పింఛన్‌దారులకు ఇవ్వాల్సిన సొమ్ముతో వ్యక్తి పరారయ్యాడు. కంచికచర్ల పట్టణానికి చెందిన సంక్షేమ కార్యదర్శి (వెల్ఫేర్ అసిస్టెంట్) తోట తరుణ్ కుమార్ పింఛన్‌దారులకు ఇవ్వాల్సిన సుమారు రూ. 7.55 లక్షలతో పరారైనట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి (ఎంపీడీవో) లక్ష్మీ కుమారి తెలిపారు.వివరాల్లోకి వెళ్తే.. గంపలగూడెం మండలం పెనుగోలనుకు చెందిన తోట తరుణ్ కుమార్ కంచికచర్లలో గత 6 నెలలుగా సంక్షేమ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. పింఛన్‌దారులకు ఇవ్వాల్సిన నగదును కార్యాలయం నుంచి తీసుకెళ్లిన అతను.. మంగళవారం ఉదయం పింఛన్ ఇవ్వడానికి రాకపోవడంతో ఎంపీడీవోకు అనుమానం కలిగింది. తరుణ్‌కుమార్ స్వగ్రామం పెనుగోలనులో ఉన్న ఇంటికి ఫోన్ చేయగా అతను స్పందించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఎంపీడీవో తెలిపారు. తరుణ్ కుమార్‌పై శాఖాపరమైన చర్యలకు ఉన్నతాధికారులకు సిఫార్సు చేస్తామని ఎంపీడీవో వెల్లడించారు.

## అవసరం లేకపోయినా ఎక్స్‌రేలు, స్కానింగ్‌లు చేస్తున్నారు: మంత్రి సత్యకుమార్




**విశ్వంభర, విజయవాడ:** రోగులను వైద్యులు మానవతా దృష్టితో చూడాలని ఏపీ వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. ఎన్టీఆర్ ఆరోగ్య వర్సిటీలో ఏపీ మెడికల్ కౌన్సిల్ నూతన సభ్యులు ప్రమాణస్వీకార కార్యక్రమానికి మంత్రి హాజరయ్యారు. నూతన సభ్యులతో ప్రమాణం చేయించారు. కౌన్సిల్ నుంచి ఆరుగురు సభ్యులను నామినేటెడ్ పోస్టుల్లో భర్తీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ.. ''అవసరం లేకపోయినా ఎక్స్‌రేలు, స్కానింగ్‌లు రాస్తున్నారు. సాధారణ ప్రసవం కాకుండా సిజేరియన్ చేస్తున్నారు. టెస్టులు రాస్తేనే వైద్యులు బాగా చేశారన్న అపోహలో ప్రజలు ఉన్నారు. ప్రజలకు అవగాహన కల్పించాలి.. వైద్యులు చిరునవ్వుతో పలకరించాలి. జాతీయ వైద్య మండలి నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలి'' అని అన్నారు.

## వక్ఫ్ (సవరణ)బిల్లుపై చర్చలో పాల్గొంటాం.. బిల్లుకు వ్యతిరేకంగా ఓటువేయాలని విపక్ష పార్టీలు కీలక నిర్ణయం



**ఢిల్లీ:** వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును బుధవారం కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టేందుకు సిద్ధమైన వేళ 'ఇండియా' కూటమి పార్టీలు కీలక సమావేశం నిర్వహించారు. ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయాలని ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు సమాచారం. మంగళవారం సాయంత్రం ఢిల్లీలో జరిగిన భేటీలో కాంగ్రెస్, శివసేన (యూబీటీ), సీపీఎం సహా పలువురు విపక్ష పార్టీలకు చెందిన నేతలు సమావేశమై లోక్‌సభలో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. ఈ బిల్లుపై చర్చలో క్రియాశీలంగా పాల్గొనాలని, కానీ.. వ్యతిరేకంగా ఓటేయాలని నేతలు నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. ఈ భేటీ అనంతరం లోక్‌సభలో ప్రతిపక్షాలు చర్చలో పాల్గొంటాయని.. కానీ, వ్యతిరేకంగా ఓటు వేయనున్నట్లు శివసేన (యూబీటీ) ఎంపీ ప్రియాంకా చతుర్వేది చెప్పినట్లు సమాచారం.వక్ఫ్ (సవరణ) బిల్లుపై మోదీ సర్కార్ రాజ్యాంగ విరుద్ధమైన, విభజన అజెండాను ఓడించేందుకు అన్ని ప్రతిపక్ష పార్టీలు ఐక్యంగా ఉన్నాయని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. పార్లమెంటులో విపక్షాలన్నీ కలిసి పనిచేస్తాయని 'ఎక్స్'లో పోస్టు పెట్టారు.మరోవైపు, కాంగ్రెస్ పార్టీ తన ఎంపీలకు విప్ జారీ చేసింది. వచ్చే మూడు రోజులూ సభ్యులంతా సభకు హాజరుకావాలని సూచించింది. ఇదిలా ఉండగా.. వక్ఫ్ (సవరణ) బిల్లును కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టనున్న వేళ దిల్లీ పోలీసులు అప్రమత్తమయ్యారు. అసాంఘిక శక్తుల వల్ల శాంతిభద్రతలకు ముప్పువాటిల్లకుండా పలు సున్నితమైన ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. ఆయా ప్రాంతాల్లో శాంతిభద్రతలను కాపాడేందుకు రాత్రి గస్తీని ముమ్మరం చేశామన్నారు. అదనపు బలగాలను మోహరించారు.

## కళాకారుడిని నాశనం చేయడం ఎలా..? కుణాల్ కామ్రా పోస్ట్



**ముంబయి:** మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ శిండే సహా పలువురి ప్రముఖులపై వ్యంగ్యంగా వ్యాఖ్యలు చేసి.. స్టాండప్ కమెడియన్ కుణాల్ కామ్రా వివాదంలో చిక్కుకున్నారు. తనపై విమర్శలు వస్తోన్న నేపథ్యంలో తాజాగా ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని ఉద్దేశించి పలు పాయింట్లతో పోస్టు పెట్టారు. ''కళాకారుడిని నాశనం చేయడం ఎలా..? అనే ప్లేబుక్‌ను ప్రభుత్వం ఉపయోగిస్తోంది. కళాత్మక వ్యక్తీకరణ, భావ వ్యక్తీకరణ స్వేచ్ఛను అణచివేసేందుకు ప్రభుత్వం దానిని ఉపయోగిస్తోంది. ఈ క్రమంలో కొన్ని చర్యలు తీసుకుంటుంది. ఆ తర్వాత కళాకారుడికి రెండు అవకాశాలే మిగులుతాయి. ఆత్మను అమ్ముకుని డబ్బుకు తలాడించే తోలుబొమ్మలా మారిపోవడమో లేక నిశ్శబ్దంగా కనుమరుగైపోవడమో'' అని కుణాల్ తన పోస్టులో రాసుకొచ్చారు. ఇటీవల ముంబయిలోని యూనికాంటినెంటల్ హోటల్‌లోని హాబిటాట్ కామెడీ స్టూడియోలో కుణాల్ కామ్రా హాస్య వినోద కార్యక్రమం నిర్వహించారు. ఇందులో మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిండేను ''గద్దార్'' (ద్రోహి) గా అభివర్ణిస్తూ 'దిల్‌తో పాగల్ హై' హిందీ చిత్రంలోని ఒక సినీ గీతానికి పేరడీని కామ్రా ఆలపించడం ఈ వివాదానికి కారణమైంది. ఉప ముఖ్యమంత్రిపై అవమానకర వ్యాఖ్యలు చేశారన్న కారణం చూపుతూ పోలీసులు ఆయనపై ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారు. ఆ వ్యాఖ్యలకు నిరసనగా హాబిటాట్ స్టూడియోపై దాడి చేసి వేదికను ధ్వంసం చేసిన 40 మంది శివసేన కార్యకర్తలపై పోలీసులు కేసు నమోదు చేశారు-.ఈ వ్యవహారంలో విచారణ నిమిత్తం పోలీసులు కుణాల్‌కు రెండుసార్లు సమన్లు ఇచ్చారు. విచారణకు గైర్హాజరుకావడంతో ముంబయి మహీమ్‌లోని ఆయన నివాసం వద్దకు సోమవారం పోలీసులు వెళ్లారు. అక్కడ కుణాల్ లేకపోవడంతో చట్ట ప్రకారం తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. ఇదిలా ఉండగా పోలీసులు తన కోసం రావడంపై కుణాల్ ఎక్స్‌లో స్పందించారు. ''నేను గత పదేళ్లుగా ఆ ఇంట్లో నివసించడం లేదు. ఆ చిరునామాకు వెళ్లడం వల్ల సమయం, ప్రజా వనరులు వృథా కావడం తప్ప ఎలాంటి ఉపయోగం లేదు'' అని పేర్కొన్నారు.

## యూట్యూబర్ పాస్‌పోర్ట్ రిలీజ్‌కు సుప్రీం నో



**ఢిల్లీ:** 'ఇండియాస్ గాట్ లాటెంట్ షోలో అసభ్యకర వ్యాఖ్యల విషయంలో యూట్యూబర్ రణవీర్ అల్లాబాదియా దర్యాప్తును ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అతడి పాస్‌పోర్ట్‌ను రిలీజ్ చేయడానికి సుప్రీం కోర్టు నిరాకరించింది. ఈ కేసులో దర్యాప్తు ముగిసిన తర్వాత పాస్‌పోర్ట్ రిలీజ్ చేయాలనే పిటిషన్‌ను పరిశీలిస్తామని వెల్లడించింది. ముంబయి, గువాహటి, జైపుర్‌లలో అతడిపై నమోదైన కేసులపై అరెస్ట్ నుంచి మధ్యంతర రక్షణ కల్పిస్తూ..ఇచ్చిన ఉత్తర్వులను పొడిగిస్తున్నట్లు పేర్కొంది.పోలీసులకు తన పాస్‌పోర్టు సరెండర్ చేయాలని కోర్టు గతంలో చేసిన ఆదేశాలను సవరించాలని కోరుతూ అల్లాబాదియా న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఇకపై తన షోలలో అమర్యాదకర వ్యాఖ్యలు చేయనని.. బాధ్యతగా నడుచుకుంటానని హామీ ఇచ్చారు. పాస్‌పోర్ట్ లేకపోవడం వల్ల తాను విదేశాలకు వెళ్లలేకపోతున్నానని.. దీని వల్ల తన జీవనోపాధి ప్రభావితం అవుతుందని ఆయన పేర్కొన్నారు. ఇటీవల ఓ హాస్య కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ యూట్యూబర్ రణవీర్ అల్లాబాదియా అతని తల్లిదండ్రుల గురించి, శృంగారం పైన ప్రశ్నించి వివాదాల్లో చిక్కుకున్నాడు. ఈ వ్యాఖ్యలపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవ్వడంతో మహారాష్ట్ర సైబర్ విభాగం ఈ షో సభ్యులపై కేసు నమోదు చేసింది. ఈ కేసు సుప్రీం కోర్టుకు వెళ్లడంతో అత్యున్నత న్యాయస్థానం అల్లాబాదియాపై ఆగ్రహం వ్యక్తం చేసింది. అశ్లీలత, అసభ్యతకు పారామీటర్లు ఏమిటని రణ్‌వీర్ తరఫు న్యాయవాదిని కోర్టు ప్రశ్నించింది. పాపులారిటీ ఉన్నంత మాత్రాన ఏది పడితే అది మాట్లాడటానికి సమాజం అనుమతించదని స్పష్టం చేసింది. దేశం విడిచి వెళ్లొద్దని , పాస్‌పోర్టు సరెండర్ చేయాలని ఆదేశించింది. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకూ ఎలాంటి షోలు చేయవద్దని పేర్కొంది.

రంపచోడవరం ఏరియా ఆస్పత్రిలో పసికందు అదృశ్యం..

## పోలీసుల అదుపులో మహిళ



**విశ్వంభర, రంపచోడవరం:** అల్లూరి జిల్లా రంపచోడవరం ఏరియా ఆస్పత్రిలో పసికందు అదృశ్యం కలకలం రేపింది. వై.రాయవరం మండలం పాముగుందికి చెందిన సాదల కళావతి గుత్తేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆడబిడ్డకు జన్మనిచ్చింది. పాపకు కామెర్లు రావడంతో రంపచోడవరం ఏరియా ఆస్పత్రికి తీసుకొచ్చారు. అదే సమయంలో గుర్తు తెలియని మహిళ వారి వద్దకు వచ్చి.. పాపను ఇంక్యుబేటర్‌లో పెట్టాలని చెప్పింది. ఆస్పత్రి సిబ్బంది అని భావించిన శిశువు తల్లిదండ్రులు.. పాపను ఆమెకు అప్పగించారు. 5 రోజుల బిడ్డతో సహా ఆమె అక్కడినుంచి పరారైంది. ఈ దృశ్యాలు ఆస్పత్రిలోని సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యాయి. విషయాన్ని గ్రహించిన శిశువు తల్లిదండ్రులు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు.రంపచోడవరం డీఎస్పీ ప్రశాంత్‌కుమార్ ఆధ్వర్యంలోని బృందం వెంటనే దర్యాప్తు ప్రారంభించింది. ఆస్పత్రికి చేరుకున్న పోలీసులు అక్కడి సీసీ ఫుటేజీని పరిశీలించారు. గులాబీ రంగు దుస్తులు ధరించిన గుర్తు తెలియని మహిళ పాపను ఆస్పత్రి నుంచి బయటకు తీసుకెళ్తున్నట్లు గుర్తించారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు బృందాలుగా ఏర్పడి పాప ఆచూకీ కోసం గాలింపు చేపట్టారు. అల్లూరి జిల్లా కేంద్రం నుంచి భద్రాచలం వెళ్లే ఆర్టీసీ బస్సులో చింతూరు సమీపంలో శిశువును అపహరించి తీసుకెళ్తున్న మహిళను గుర్తించిన పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల అదుపులో ఉన్న మహిళ, పసికందును రంపచోడవరం ఏరియా ఆస్పత్రికి తరలించారు. పాపను తల్లిదండ్రులకు అప్పగించారు. నిందితురాలు తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురానికి చెందిన అశ్వినిగా పోలీసులు గుర్తించారు.

### బాలిక హత్య కేసులో నిందితుడికి ఉరిశిక్ష..

### చోడవరం కోర్టు సంచలన తీర్పు



**విశ్వంభర, చోడవరం:** అనకాపల్లి జిల్లా చోడవరం కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. బాలిక హత్య కేసులో నిందితుడు శుభాచారి శేఖర్ (31)కి మరణశిక్ష విధించింది. ఈ మేరకు చోడవరం 9వ అదనపు జిల్లా జడ్జి కె.రత్నకుమార్ తీర్పు వెలువరించారు. 2015లో దేవరాపల్లికి చెందిన ఏడేళ్ల బాలికను శుభాచారి శేఖర్ బీరు బాటిల్‌తో గొంతు కోసి చంపేశాడు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం నేడు మరణశిక్ష విధిస్తూ తుది తీర్పు వెలువరించింది. చోడవరం కోర్టు చరిత్రలో ఉరిశిక్ష విధించడం ఇదే తొలిసారి.

### ఏపీ సీఐడీ మాజీ చీఫ్ సంజయ్‌కు సుప్రీంకోర్టు నోటీసులు



**ఢిల్లీ:** ఏపీ సీఐడీ మాజీ చీఫ్ సంజయ్‌కు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. అగ్నిమాపక విభాగంలో అవినీతి కేసులో ఆయనపై ఏపీ ప్రభుత్వం ఇటీవల ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఈ కేసులో సంజయ్‌కు ఏపీ హైకోర్టు ముందస్తు బెయిల్ ఇచ్చింది. ఉన్నత న్యాయస్థానం తీర్పును రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ అమానుతుల్లా, జస్టిస్ పి.కె. మిశ్రా ధర్మాసనం.. ఏపీ ప్రభుత్వ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయాలని సంజయ్‌కు నోటీసులు జారీ చేసింది. అనంతరం తదుపరి విచారణను నెలాఖరుకు వాయిదా వేసింది.

## టీడీపీ, జనసేన ఎంపీలకు విప్ జారీ



**విశ్వంభర, అమరావతి:** పార్లమెంట్ సమావేశాల్లో భాగంగా లోక్‌సభలో బుధవారం వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై చర్చ జరగనుంది. దీంతో ఎన్డీఏ కూటమి ఎంపీలంతా సభకు హాజరుకావాలని కేంద్ర ప్రభుత్వం విప్ జారీ చేసింది. ఏపీ టీడీపీ, జనసేన ఎంపీలకు సైతం విప్ జారీ చేసింది. లోక్ సభ సమావేశాలకు తప్పక హాజరుకావాలని సూచించింది.కాగా ఈ బిల్లుకు కూటమి ఎంపీలు మద్దతు తెలుపుతున్నారు. ఇండియా కూటమి ఎంపీలు వ్యతిరేకిస్తున్నారు. అయితే లోక్ సభ, రాజ్య సభలో ఎన్డీయే కూటమితో మెజార్టీగా ఉంది. ఈ బిల్లుకు లోక్‌సభలో అనుకూలంగా 298 మంది ఎంపీలు ఓటు వేసే అవకాశం ఉందని తెలుస్తోంది. 233 మంది ఎంపీలు వ్యతిరేకిస్తున్నారు. 11 మంది ఎంపీలు తటస్టంగా ఉండాలని ఇప్పటికే నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఇక రాజ్యసభలో ఎన్డీయేకు 122, విపక్షాలకు 116 ఎంపీల బలం ఉంది. దీంతో ఉభయసభల్లో వక్ఫ్ సవరణ బిల్లుకు సులువుగా ఆమోదముద్ర పడే అవకాశం ఉందని అంటున్నారు.

# ఇంటి నిర్మాణాలకు రూ. 3,220 కోట్ల సాయం



**విశ్వంభర, అమరావతి:** రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఆదివాసీ గిరిజనులకు కూటమి ప్రభుత్వం గుడ్ న్యూస్ తెలిపింది. ఇంటి నిర్మాణాల్లో పడుతున్న కష్టాలు, ఆర్థిక ఇబ్బందులను గుర్తించింది. ఆర్థిక సాయం అందించేందుకు చర్యలు చేపట్టింది. రాష్ట్రంలో అసంపూర్తిగా ఉన్న 5.99 లక్షల ఇళ్ల నిర్మాణాలకు రూ. 3,220 కోట్లు అదనపు ఆర్థిక సాయం ప్రకటించింది. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 1.0 పథకం, అర్బన్ బి.ఎల్. సి., గ్రామీణ్, జన్ మన్ స్కీముల కింద 2016-2024 మధ్య కాలంలో 7.32 లక్షల మంది ఇళ్లు పూర్తి చేయాలనే లక్ష్యం పెట్టుకుంది. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇంటి యూనిట్ విలువకు అదనంగా ప్రతి షెడ్యూల్ కులం వారికి రూ. 50 వేలు, వెనక బడిన తరగతుల వారికి రూ. 50 వేలు, షెడ్యూలు తెగలకు రూ. 75 వేలు, ఆదివాసీ గిరిజనులకు రూ. లక్ష చొప్పున ప్రభుత్వం అదనపు ఆర్థిక సాయం అందించనుంది.ఈ అదనపు ఆర్థిక సాయాన్ని నాలుగు విడతలలో (బేస్మెంట్ స్థాయి, రూఫ్ లెవెల్ స్థాయి, స్లాబు స్థాయి, ఇల్లు పూర్తి స్థాయి) లబ్దిదారుల వ్యక్తిగత ఖాతాలకు నేరుగా ఆర్థిక సాయం జమ చేస్తుంది. లబ్దిదారులందరూ వినియోగించుకొని, సత్వరమే ఇంటి నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పి. రాజబాబు తెలిపారు.

# ఇటలీ యువతిపై అత్యాచారం
# యువకుడి అరెస్టు రిమాండ్ కు తరలింపు

**విశ్వంభర, మీర్ పేట్:** ఇటలీ యువతిపై అత్యాచారం జరిగిన సంఘటన పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మంగళవారం మహేశ్వరం జోన్ ఏసిపి లక్ష్మికాంత్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం జర్మన్ దేశానికి చెందిన యువతి(22), ఆమె స్నేహితుడు మిలన్ ఇద్దరు పిల్లలు నెల రోజుల క్రితం ఇటలీలో చదువుకొని హైద్రాబాద్ లోనీ మీర్ పేట్ లో నివాసం ఉంటున్న శరత్ వద్దకు వచ్చారు. వీరు అందరు కలిసి హైద్రాబాద్ లోని పలు పర్యాటక ప్రదేశాలను పర్యటించారు. సోమవారం స్నేహితుడు శరత్ వరంగల్ జిల్లాలోని అతని బంధువులకు ఆరోగ్యం బాగాలేదని తెలిసి అక్కడకు వెళ్ళాడని తెలిపారు. శరత్ లేకపోవటంతో ఇటలీ యువతి, మిలన్ ఇద్దరు కలసి కొన్ని ప్రాంతాలను చూసి రావటం కోసం మీర్ పేట్ పరిదిలో ఉన్న మంద మల్లమ్మ చౌరస్తా వద్దకు సాయంత్రం వచ్చారని తెలిపారు. అదే సమయంలో యాకత్ పురకు చెందిన యువకుడు అస్లాం రంజాన్ పండుగ సంబరాలు ముగించుకొని తన స్నేహితులు మైనర్లతో కలసి సెల్ఫ్ డ్రైవింగ్ కారులో మంద మల్లమ్మ చౌరస్తా వద్దకు రాగానే అక్కడ ఉన్న జర్మన్ దేశానికి చెందిన యువతికి హాయ్ అంటూ చేతిని చూయించారని వారు కూడా హాయ్ చెప్పారని, దీనితో యువతి, మిలన్ల వద్దకు అస్లా వెళ్లి వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీకు హైద్రాబాద్ లోనీ పర్యాటక ప్రదేశాలను చూపిస్తామని వారిని కారులో ఎక్కించుకుని యాకత్ పురా, చార్మినార్, తదితర ప్రాంతాలను చూపించి ఇంకా పహాడి షరీఫ్ ప్రాంతంలో కొన్ని ప్రాంతాలను చూపిస్తామని చెప్పి వారిని మామిడి పల్లిలో గుట్టల మధ్యకు తీసుక వెళ్లినట్లు తెలిపారు. గుట్టల మధ్యకు వెళ్లి అక్కడ అందరు కలసి మీరు ఫోటోలు తీసుకోవాలని చెప్పి యువతిని అస్లామ్ కారులో ముందుకు తీసుకొని వెళ్ళి కారులోనే అగాయిత్యానికి పాల్పడినట్లు ఏసీపీ లక్ష్మికాంత్ రెడ్డి తెలిపారు.

### హెచ్ సియు లో ఇంత గొడవ జరుగుతుంటే హైడ్రా నిద్ర పోతుందా :- ఆప్ కన్వీనర్ డా. సుదాకర్



**విశ్వంభర, బషీర్ బాగ్:** గత కొద్ది రోజులుగా సెంట్రల్ యునివర్సిటీ కంచ గచ్చిబౌలి లో 400 ఎకరాలు కబ్జా కు గురి అవుతుంటే రాష్ట్రం లో చెరువులు కాపాడుతానని ప్రతిజ్ఞ బూనిన హైడ్రా రంగనాద్ ఏం చేస్తున్నారని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుదాకర్ ప్రశ్నించారు. కోట్లాది రూపాయల విలువైన ఈ 400 ఎకరాలలో అడవితోపాటు 3 చెరువులు పీకాక్ లేక్, బఫెల్లో లేకే, క్రేన్ లేక్ లు వున్నాయని, అంటే ఈ నలుగు వందల ఎకరాలు బఫర్ జోన్ లోకి వస్తాయని, అంగుళం స్తలం కూడా బఫర్ జోన్ లో వుంటే వదలం అని చెప్పే రంగనాద్ ఏం చేస్తున్నారని డాక్టర్ దిడ్డి సుదాకర్ ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేసారు. అనేక రకాల జంతువులకు, పక్షులకు నిలయమైన ఈ భూములపై ప్రభుత్వం బెషజాలకు పోకుండా తక్షణం, హెచ్.సి.యు విద్యార్థి సంఘాల నాయకులతోపాటు అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం ఏర్పాటు చేసి ఈ విషయమై చర్చించి ఒక నిర్ణయానికి రావాలని సూచించారు. కాంక్రీట్ నగరం గా మారిపోతున్న హైదరాబాద్ మహా నగరం లో ఆక్సిజన్ అందిస్తున్న పెద్ద పార్కు ను నష్ట పరచకుండా, ఇపుడు ప్రభుత్వం ప్రతిష్టాకరం గా ప్రకటించిన వేల ఎకరాలలో నిర్మించ దలచిన ఫ్యూచర్ సిటీలో ఈ ఐటి హబ్ ని నిర్మించాలని కోరారు. ప్రభుత్వం కాదని హెచ్. సియు భూములను ఆక్రమిస్తామని, నిర్మాణం చేస్తామని మొండి పట్టు పడితే రాష్ట్ర ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించాల్సి వుంటుంది అని డాక్టర్ దిడ్డి సుదాకర్ హెచ్చరించారు.

# స్వాతంత్రం తెచ్చిన నాడు బిజెపి పార్టీ ఏడ ఉన్నది...

విశ్వాంబర హన్మకొండ జిల్లా: హనుమకొండ హంటర్ రోడ్డు లోని కోడెం కన్వెన్షన్ హాల్ నందు ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాల మేరకు గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిదన్ వర్ధన్నపేట నియోజకవర్గ విస్తృత స్థాయి సన్నాహక సమావేశాన్ని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా వర్ధన్నపేట నియోజకవర్గ ఇంచార్జి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ ఛైర్మన్ రాయల నాగేశ్వర్ రావు టెస్కాబ్ ఛైర్మన్ మార్నేనీ రవీందర్ రావు పాల్గొన్నారు....





**ఈ సందర్బంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ:-..**

స్వాతంత్రం తెచ్చిన నాడు బిజెపి పార్టీ ఏడ ఉన్నది...అంబేద్కర్ ని నిందు పార్లమెంటులో అమిత్ షా అవమానపరిచిండు...

ఓటు హక్కు కల్పించి సమానత్వాన్ని కల్పించిన అంబేద్కర్ మాకు దేవుడే... అంబేద్కర్ పై అమిత్ షా అహంకార పూరిత వ్యాఖ్యలు ఆపాలి జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి.ప్రజాస్వామ్యం పై ఏ మాత్రం నమ్మకం లేని బీజేపీ కి పరిపాలించే నైతిక అర్హత లేదు. రాష్ట్ర బీజేపీ ఎంపీల వల్ల మన రాష్ట్రానికి ఎటువంటి ఉపోయోగం లేదు కేవలం మత విద్వేషాలు రెచ్చగొట్టడమే వీళ్ళ పని అన్నారు.నియోజకవర్గ పరిధి లోని మండల, గ్రామ నాయకులు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్ర ను ప్రతి ఒకరూ బాధ్యత పని చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు ...కావున కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఈ ఉద్యమాని గ్రామ గ్రామానికి తీసికెళ్లి ప్రజలను చైతన్యం చేయాలి అని కోరారు...ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు....

# నూతనంగా శాసన మండలి సభ్యులుగా ఎన్నికైన
# కేతావత్ శంకర్ నాయక్ ను సన్మానించిన మాటూరు గ్రామస్తులు



విశ్వంభర, త్రిపురారం;;త్రిపురారం మండలంలోని మాటూరు గ్రామంలోని గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కలిసి నూతనంగా శాసనమండలి సభ్యులుగా ఎన్నికైన కేతావత్ శంకర్ నాయక్ గారిని, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ధానావత్ భాస్కర్ నాయక్ ఆధ్వర్యంలో మాటూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలుమర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శంకర్ నాయక్ గారిని పూల మాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ధానావత్ భాస్కర్ నాయక్ మాట్లాడుతూ ఒక గిరిజన బిడ్డ శాసనమండలి సభ్యులుగా ఎన్నిక కావడం గిరిజన జాతికే గర్వకారణం అని కొనియాడారు. ఇలాంటి గొప్ప అవకాశం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఇట్టి కార్యక్రమానికి త్రిపురారం మండలం యస్.టి. సెల్ అధ్యక్షులు ధానావత్ వెంకట్రాం నాయక్, మాటూరు గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ధానావత్ రతన్ నాయక్, మాటూరు గ్రామ మాజీ ఎంపీటీసీ వాంకుడోతు మంగ్తా నాయక్, మాటూరు గ్రామ మాజీ ఎంపీటీసీ ,పగిడోజు సోమలింగా చారి, మాటూరు గ్రామ డీలర్ ధానావత్ రాములు నాయక్,మాటూరు గ్రామ మాజీ ఉపసర్పంచ్ ధానావత్ శంకర్ నాయక్, కాంగ్రెస్ నాయకులు కలకొండ శివశంకర మల్లయ్య,పోలగాని వెంకయ్య గౌడ్,ధానావత్ కిషన్ (రాము),ధానావత్ ముని,ధానావత్ భాస్కర్*, వాంకుడోతు హర్యానాయక్,ధానావత్ నాగు నాయక్,ధానావత్ నగేష్,వాంకుడోతు రవి,ధానావత్ బాల,ధానావత్ గోపాల్,ధానావత్ శ్రీరామ్,ధానావత్ పేంటియా,వాంకుడోతు స్వామి,వాంకుడోతు కిషన్,ధానావత్ రతన్ అలియాస్ దుబాయ్, ధానావత్ మహేందర్, ధానావత్ రంగా,ధానావత్ చంటి,వాంకుడోతు కృష్ణ,వాంకుడోతు నాగు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీతో ప్రజల్లో ఆనందం.

**విశ్వంభర, కుత్బుల్లాపూర్.**:సన్న బియ్యం పంపిణీతో ప్రజల్లో నుతన ఉత్సహం వెల్లువిరుస్తుందని మేడ్చల్-మల్కాజిగిరి డి.సి.సి ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పేదల పెన్నిధి రేవంత్ రెడ్డి పేద ప్రజలకోసం తీసుకున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంతో ప్రజలకు ఎంతగానో ఉపయోగ పడుతుందని అన్నారు.వారు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి.మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ సూచనలతో మంగళవారం నాడు నియోజిక వర్గంలోని 132 డివిజన్ ప్రాంతంలో ఉన్న రేషన్ దుకాణాల వద్ద డివిజన్ నాయకులతో కలిసి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసారు.ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని రానున్న రోజుల్లో నూతన రేషన్ కార్డులకు కూడా ప్రభుత్వం శ్రీకారం చుట్టనుందని ప్రజలకు వారు సూచించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్.132 డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సుజాత యాదవ్.కాంగ్రెస్ నాయకులు బాలప్ప.శోభా రెడ్డి. పుల్లం.రాజు.విజయలక్ష్మి.పల్లవి.తదితరులు పాల్గొన్నారు




### వల్లభనేని వంశీకి మరోసారి సైతం బిగ్ షాక్



**విశ్వంభర, విజయవాడ:** మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి మరోసారి సైతం బిగ్ షాక్ తగిలింది. భూ కబ్జా కేసులో ఆయన రిమాండ్‌ను ఈ నెల 15 వరకు విజయవాడ జిల్లా కోర్టుపొడిగించింది. పలు కేసుల్లో ఇప్పటికే ఆయన జైలులో ఉన్న విషయం తెలిసిందే. అయితే భూ కబ్జా కేసులో వంశీ రిమాండ్ నేటితో ముగిసింది. దీంతో ఆయనను పోలీసులు కోర్టులో ప్రవేశపెట్టారు. ఈ మేరకు రిమాండ్ పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. కాగా గన్నవరంలో సీతామహాలక్ష్మికి చెందిన 9 ఎకరాల భూమిని కబ్జా చేశారని వంశీపై ఫిర్యాదు అందింది. దీంతో ఆయనపై పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే ఈ కేసులో తనకు బెయిల్ ఇవ్వాలని కోర్టులో వంశీ తరపున పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణను కోర్టు ఎల్లుండికి వాయిదా వేసింది.మరోవైపు గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో వంశీ అనుచరుడు రంగాను సీఐడీ కస్టడీకి ఇస్తూ కోర్టు అనుమతించింది. ఈ మేరకు ఆయనను బుధవారం నుంచి పోలీసులు మరింత లోతుగా విచారించనున్నారు.

## అజ్ఞాతం వీడిన కాకాణి..



**విశ్వంభర, నెల్లూరు:** మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిఎట్టకేలకు అజ్ఞాతం వీడారు. మంగళవారం విచారణకు హాజరుకావాల్సి నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడారు. నెల్లూరు జిల్లాలో మైనింగ్ తవ్వకాలవ్యవహారంలో జరిగిన అవకతవకలపై పోలీసులు కేసు నమోదు చేశారు. కేసులో కాకాని గోవర్ధన్ రెడ్డిని ఏ4గా చేర్చారు. ఈ మేరకు ఆయన నోటీసులు ఇచ్చేందుకు రెండు సార్లు పోలీసులు ప్రయత్నం చేశారు. నెల్లూరులో ఆయన ఇంటి దగ్గర రాలేకపోవడంతో గోడకు నోటీసులు అంటించారు. విచారణకు హాజరుకావాలని సూచించారు. మరోసారి హైదరాబాద్ వెళ్లి కాకాణి బంధువులకు నోటీసులు అందజేశారు. నెల్లూరు రూరల్ పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరుకావాలని సూచించారు.అయితే పోలీసుల విచారణకు కాకాణి హాజరుకాలేదు. కానీ మీడియా ముందుకు వచ్చారు. పోలీసులు తనపై అక్రమంగా కేసులు పెట్టారని ఆరోపించారు. తాను అజ్ఞాతంలోకి వెళ్లలేదని, తాను ఇంట్లోనే ఉన్నానని తెలిపారు. తాను నెల్లూరులో లేని సమయంలో తన ఇంటి గోడకు పోలీసులు నోటీసులు అంటించి వెళ్లారని ఆరోపించారు. బెయిల్ రాకుండా చేయాలనే కుట్రలో భాగంగానే ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేశారని మండిపడ్డారు. కేసులను తాను భయపడే వ్యక్తిని కాదని కాకాణి గోవర్ధన్ రెడ్డి చెప్పారు. తాను మంత్రిగా ఉన్న సమయంలో ఎలాంటి అవినీతికి పాల్పడలేదన్నారు. ఆధారాలు చూపిస్తే రాజకీయాల నుంచి శాశ్వతంగా వైదొలుగుతానని చాలెంజ్ చేశారు. పోలీసుల విచారణకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. 24 గంటలకు పైన సమయం ఇచ్చి రమ్మంటే వెళ్తానని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు.

## పేదలకు సన్న బియ్యం పంపిణీ

### పంపిణీ చేసిన పశ్చిమ ఎమ్మెల్యే నాయిని



**విశ్వంభర, హనుమకొండ**:ప్రతి నిరుపేద కుటుంబానికి సన్నబియ్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వరంగల్ పశ్చిమ శాసనన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. హన్మకొండ లోని 5 వ డివిజన్ రెడ్డి కాలని, 57 వ డివిజన్ గోకుల్ నగర్లో సన్న బియ్యాన్ని లబ్దిదారులకు మంగళవారం పంపిణి చేశారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పేదల ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేసింది. దారిద్య్ర రేఖకు దిగువన ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదలందరూ తినే విధంగా సన్న బియ్యం కార్యక్రమం అందుబాటులోకి తెచ్చారన్నారు. ఉచిత సన్న బియ్యం పంపిణి కోసం ప్రభుత్వం కిలోకు రూ.40 వరకు ఖర్చు చేసిందన్నారు. ధనవంతులు తినే సన్న బియ్యం ఇక పై పేదలు కూడా తినే రోజులు వచ్చాయని నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, కాజీపేట తహసిల్దారు భావ్ సింగ్, రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల రమేష్ బాబు, జిల్లా సంఘం కోశాధికారి మహేష్, బంక సంపత్ యాదవ్, అనిత, తదితరలు పాల్గొన్నారు

### దొంగతనం కేసులో మూడేళ్లు జైలు శిక్ష

### ఎస్ఐ రమేష్ బాబు



**విశ్వంభర, నెల్లికుదురు:** దొంగతనం కేసులో సోమవారం కుంట తండా కు చెందిన బానోత్ నవీన్ కు జె.ఎఫ్.సి.ఎం తొర్రూరు మెజిస్ట్రేట్ ఎం. సరిత 3 సం.ల జైలు శిక్ష రూ. 10వేలు జరిమాన విధించినట్లు ఎస్ఐ చిర్ర రమేష్ బాబు మంగళవారం తెలిపారు. 2024 లో చిన్న ముప్పారం గ్రామానికి చెందిన కాలేరు సురేందర్ ఇంటిలో నవీన్ దొంగతనానికి ప్రయత్నించాడని తెలిపారు. కాగా కేసును పబ్లిక్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి రేవతి దేవి, కోర్టు పిసి వీరస్వామి సంబంధిత కేసును నడిపించినట్లు ఎస్ఐ తెలిపారు.

## రోహిత్ శర్మ కాబట్టే ఇంకా జట్టులో స్థానం ఉంది: మైఖేల్ వాన్




**విశ్వంభర, క్రీడలు :** ఐపీఎల్ 2025 సీజన్‌లో ముంబయి ఎట్టకేలకు బోణీ కొట్టింది. డిఫెండింగ్ ఛాంపియన్స్ కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ముంబయి ఇండియన్స్ విజయం సాధించింది. కానీ రోహిత్ శర్మ మాత్రం మరోసారి విఫలమయ్యాడు. కేవలం 13 పరుగులు మాత్రమే చేసి పెవిలియన్ బాటపట్టాడు. పేలవ ఫామ్‌తో ఇబ్బందిపడుతున్న రోహిత్.. ఈ సీజన్‌లో వరుసగా మూడు మ్యాచ్‌ల్లోనూ ఆకట్టుకోలేకపోయాడు. దీంతో అతడిపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తాజాగా ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ మైఖేల్ వాన్ రోహిత్‌పై కాస్త కఠిన వ్యాఖ్యలు చేశాడు. "రోహిత్ శర్మ ప్రస్తుతం ముంబయి ఇండియన్స్‌కు కెప్టెన్ కాదు. కేవలం బ్యాటర్‌గా మాత్రమే ఉన్నాడు. ఒక్కసారి అతడి గణాంకాలు చూడండి. ఇవే పరుగులు వేరే ఆటగాడు చేసి ఉంటే.. ఈ పాటికే జట్టులో స్థానం కోల్పోవాల్సి వచ్చేది. అతడు రోహిత్ శర్మ కాబట్టే ఇంకా టీంలో కొనసాగుతున్నాడు. ఇలాంటి అద్భుతమైన ఆటగాడి నుంచి ఈ ప్రదర్శన సరికాదు. అతడు కచ్చితంగా పరుగులు చేయాల్సిన అవసరం ఉంది. అలా అని అతడిని టీమ్ నుంచి తప్పించమని చెప్పడం నా ఉద్దేశం కాదు. రోహిత్ శర్మ తిరిగి తన ఫామ్ అందుకోవాలి. ముంబయి తరఫున కచ్చితంగా పెద్ద స్కోర్స్ చేయాల్సిన అవసరం ఉంది'' అని మైఖేల్ వాన్ తన అభిప్రాయం వ్యక్తం చేశాడు.ఈ సీజన్‌లో ఇప్పటి వరకు ముంబయి ఆడిన మూడు మ్యాచుల్లో రోహిత్ శర్మ 0, 8, 13 పరుగులు చేశాడు. మొత్తం 21 రన్స్ మాత్రమే చేయగలిగాడు. చివరి అయిదు ఐపీఎల్ సీజన్లలోనూ రోహిత్ కేవలం ఒకసారి మాత్రమే 400 పరుగుల మార్కును అందుకున్నాడు.

## స్కిన్ క్యాన్సర్‌తో బాధపడినట్లు ప్రకటించిన డబ్ల్యుడబ్ల్యుఈ రెజ్లర్ జాన్ సీనా



**విశ్వంభర, క్రీడలు:** డబ్ల్యు డబ్ల్యు ఈ రెజ్లర్ జాన్ సీనాకు ప్రపంచ వ్యాప్తంగా అభిమానులు ఉన్నారు. ఇటీవల కాలంలో ఆయన పలు హాలీవుడ్ సినిమాల్లోను నటించి మరింత క్రేజ్ సంపాదించుకున్నాడు. తాజాగా "పీపుల్" మ్యాగజైన్‌తో జరిపిన ఇంటర్వ్యూలో జాన్ సీనా తన అనుభవాన్ని పంచుకున్నారు. అందులో తాను స్కిన్ క్యాన్సర్‌తో బాధపడినట్లు ఆసక్తికర విషయాలను తెలిపారు. ఆయన తన బాల్యాన్ని గుర్తు చేసుకుంటూ.. "నేను న్యాబరీపోర్ట్, సాలిస్‌బరీ బీచ్ పక్కన ఉన్న ఒక చిన్న పట్టణంలో పెరిగాను. బీచ్‌సైడ్ కార్నివాల్స్‌లో గడిపిన వేసవికాలపు మధురమైన జ్ఞాపకాలు ఉన్నాయి. కానీ సన్‌స్క్రీన్ లోషన్ ను వాడటం తనకు అలవాటు లేదని తెలిపాడు.కాగా ప్రస్తుతం జాన్ సీనా.. న్యూట్రోజెనా బ్రాండ్‌తో కలిసి "సన్‌స్క్రీన్ యు కాంట్ సీ"అనే క్యాంపెయిన్‌లో భాగంగా పనిచేస్తున్నారు. ఈ క్యాంపెయిన్ ద్వారా సూర్యరశ్మి నుండి చర్మాన్ని రక్షించుకోవడం యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ క్రమంలోనే జాన్ సీనా తన యవ్వనంలో సన్‌స్క్రీన్ ఉపయోగించడం మానేసినట్లు చెప్పారు. ఒకసారి డెర్మటాలజిస్ట్ వద్దకు వెళ్లినప్పుడు, అతని కుడి ఛాతీ పై క్యాన్సర్ స్పాట్ ఉన్నట్లు డాక్టర్లు కనుగొన్నారు. అనంత దానిని తొలగించారు. ఆ తర్వాత ఒక సంవత్సరానికి మళ్లీ అతని కుడి భుజం సమీపంలో మరో క్యాన్సర్ స్పాట్ కనిపించడంతో దానిని కూడా డాక్టర్లు తొలగించారని తెలిపారు. ఈ అనుభవాల తర్వాత తాను చర్మ సంరక్షణ పట్ల జాగ్రత్తలు తీసుకోవడం ప్రారంభించానని, తనకు యవ్వనంలో ఎదురైన సమస్యలు.. నేటి యువతకు ఎదురవ్వకూడదనే.. ఇప్పుడు సన్‌స్క్రీన్ ఉపయోగించడం యొక్క ప్రాముఖ్యతను వివరించే క్యాంపెయిన్ లో పాల్గొంటున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# విరాట్, రోహిత్ A+లోనే కొనసాగే అవకాశం!



**విశ్వంభర, క్రీడలు :** టీమ్ఇండియా దిగ్గజాలైన విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ టీ20 వరల్డ్‌కప్ 2024 విజయం తర్వాత పొట్టి ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో త్వరలో ప్రకటించనున్న బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్టు జాబితాలో వారు A+ నుంచి A గ్రేడ్‌కు వస్తారని క్రీడా వర్గాలు ఊహిస్తున్నాయి. టెస్టు, వన్డే, టీ20 ఈ మూడు ఫార్మాట్లలో ప్రాతినిధ్యం వహిస్తూ రాణిస్తున్న వారికే బీసీసీఐ నుంచి A+ కాంట్రాక్టు దక్కే అవకాశముంది. కానీ మేటి క్రికెటర్లైన రోహిత్, కోహ్లీకి అదే గ్రేడ్ కొనసాగించి బీసీసీఐ గౌరవించనున్నట్లు తెలుస్తోంది!

గతంలో దేశవాళీ క్రికెట్ లో ఆడని కారణంగా శ్రేయస్ అయ్యర్ బీసీసీఐ ఆగ్రహానికి గురయ్యాడు. దీంతో సెంట్రల్ కాంట్రాక్టు జాబితా నుంచి తన స్థానం కోల్పోయాడు. ఈ సీజన్‌లో ముంబై తరఫున రంజీల్లో శ్రేయస్ సత్తా చాటాడు. అయిదు మ్యాచుల్లో 68.57 యావరేజ్, 90.22 స్ట్రైక్ రేట్‌తో 480 పరుగులు చేశాడు. అలాగే సయ్యద్‌ముస్తాక్ అలీ ట్రోఫీలో తొమ్మిది మ్యాచుల్లో 345 పరుగులు రాబట్టాడు. విజయ్‌హజారే ట్రోఫీలో అయిదు మ్యాచుల్లో 325 రన్స్ చేసి రాణించాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలోనూ 243 పరుగులతో భారత జట్టు తరఫున టాప్ స్కోరర్‌గా నిలిచాడు. టీమ్ఇండియా ట్రోఫీ సాధించడంలో కీలకపాత్ర పోషించాడు. ఈ నేపథ్యంలో అతడికి కూడా జాబితాలో చోటు దక్కే అవకాశం ఉన్నట్లు సమాచారం.

'రోహిత్, విరాట్ కోహ్లీ A+ గ్రేడ్‌లోనే కొనసాగుతారు. వారు 7 ఏడుకోట్ల రూపాయల వార్షిక ప్యాకేజీని పొందుతారు. వారు టీ20 ఫార్మాట్ నుంచి రిటైర్ అయినా సరే వారి గ్రేడ్ తగ్గదు. వారు టీమ్ఇండియా కోసం ఎంతో కృషి చేశారు. ఎన్నో విజయాలందించారు. కాంట్రాక్టులో అదే గ్రేడ్ కొనసాగించి క్రికెట్ బోర్డు వారిని గౌరవించాలనుకుంటోంది. శ్రేయస్ అయ్యర్ కూడా తిరిగి సెంట్రల్ కాంట్రాక్ట్ జాబితాలోకి రానున్నాడు' అని బీసీసీఐ వర్గాలు చెబుతున్నాయి.

# లక్నోను చిత్తుచేసిన పంజాబ్ కింగ్స్



**లక్నో:** ఐపీఎల్ 18లో పంజాబ్ కింగ్స్ వరుసగా రెండో విజయం సాధించింది. లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన లఖ్‌నవూ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 171 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన పంజాబ్ 16.2 ఓవర్లలో కేవలం 2 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ప్రభ్‌సిమ్రన్ సింగ్ (69; 34 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్స్‌లు), కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (52*; 30 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లు) అర్ధ శతకాలతో అదరగొట్టారు. శ్రేయస్ సిక్స్ కొట్టి మ్యాచ్‌ను ముగించడంతోపాటు అర్ధ శతకం అందుకున్నాడు. నేహల్ వధేరా (42*; 25 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లు) మెరుపులు మెరిపించాడు. లఖ్‌నవూ బౌలర్లలో దిగ్వేశ్ రాఠీ (2/30) రాణించగా.. మిగతా బౌలర్లు తేలిపోయారు.తొలుత లఖ్‌నవూ బ్యాటర్లలో నికోలస్ పూరన్ (44; 30 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లు), ఆయుష్ బదోని (41; 33 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్స్‌లు) రాణించారు. మార్‌క్రమ్ (28), అబ్దుల్ సమద్ (27), డేవిడ్ మిల్లర్ (19) రన్స్ చేశారు. మిచెల్ మార్ష్ (0), రిషభ్ పంత్ (2) నిరాశపర్చారు. పంజాబ్ బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్ 3, ఫెర్గూసన్, మ్యాక్స్‌వెల్, మార్కో యాన్సెన్, చాహల్ తలో వికెట్ పడగొట్టారు.

## సంచలన నిర్ణయం తీసుకున్న భారత హాకీ క్రీడాకారిణి వందన




**ఢిల్లీ :** భారత హాకీ క్రీడాకారిణి వందన కటారియా షాకింగ్ డెసిషన్ తీసుకుంది. 15 ఏళ్ల సుదీర్ఘ అంతర్జాతీయ హాకీకి వీడ్కోలు పలికింది. మంగళవారం రిటైర్మెంట్ ప్రకటన చేసింది. 'ఈ నిర్ణయం చాలా కష్టతరమైనది. కానీ, ఇదే సరైన సమయమని నాకు తెలుసు. భారత జెర్సీ ధరించడం చాలా గొప్ప గౌరవంగా భావిస్తున్నా. ప్రతి ప్రయాణానికి ముగింపు ఉంటుంది. ఎంతో గర్వంగా, కృతజ్ఞతాభావంతో ఆట నుంచి వైదొలుగుతున్నా.' అని తెలిపింది.వందన ఫిబ్రవరిలో చివరిసారిగా భారత్‌కు ప్రాతినిధ్యం వహించింది. 2009లో ఆమె అంతర్జాతీయ అరంగేట్రం చేసింది. దాదాపు 15 ఏళ్ల సుదీర్ఘ కెరీర్‌లో ఆమె భారత్ విజయాల్లో ఎన్నోసార్లు కీలక పాత్ర పోషించింది. 2016, 2020 ఒలింపిక్స్‌లలో ఆమె పాల్గొంది. 2016, 2023లలో ఆసియా చాంపియన్‌షిప్ గెలవడంలో ఆమెదే ముఖ్య పాత్ర. 2022లో నేషన్స్ కప్ విజయంలో కూడా ఆమె భాగమైంది. అలాగే, మూడు ఆసియా గేమ్స్(2018, 2014, 2022), 2022 కామన్వెల్త్ గేమ్స్‌లో పతకాలు గెలిచిన భారత జట్టులో ఆమె సభ్యురాలు. వందన 320 మ్యాచ్‌ల్లో 158 గోల్స్ చేసింది. టీమిండియాకు అత్యధిక సార్లు ప్రాతినిధ్యం వహించిన ప్లేయర్‌గా నిలిచింది. హాకీకి వందన చేసిన సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం 2021లో అర్జున అవార్డు, 2022లో పద్మశ్రీతో సత్కరించింది.

## 'అప్పుడు రూ.30 అడిగేవాడు.. ఇప్పుడు రూ.30లక్షలు దక్కించుకున్నాడు'



**విశ్వంభర, క్రీడలు :** ముంబయి ఇండియన్స్ తరఫున మరో పేస్ సంచలనం క్రికెట్ ప్రపంచానికి పరిచయమయ్యాడు. మొహాలికి చెందిన అశ్వనికుమార్ ఐపీఎల్‌లో అదిరిపోయే అరంగేట్రం చేశాడు. కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో జరిగిన తన తొలి మ్యాచ్‌లోనే 3 ఓవర్లు బౌలింగ్ వేసి.. 24 పరుగులు ఇచ్చి, 4 వికెట్లు కూల్చి రికార్డు సృష్టించాడు. కోల్‌కతా నడ్డి విరిచి 116 పరుగులకే ఆలౌట్ చేయడంలో కీలక పాత్ర పోషించాడు. ఆడిన తొలి మ్యాచ్‌తోనే అదరగొట్టిన అశ్వని కుమార్‌ను ముంబయి ఇండియన్స్ యాజమాన్యం ఇటీవలే ఐపీఎల్ వేలంలో రూ.30 లక్షలకు దక్కించుకుంది. ఈ సందర్భంగా అశ్వని కుమార్ నాన్న హర్కేశ్ కుమార్ మీడియాతో మాట్లాడాడు. 'నా కుమారుడికి క్రికెటంటే ప్రాణం. ఎప్పటికప్పుడు తన నైపుణ్యం పెంచుకునేందుకు పరితపించేవాడు. ఎండనక, వాననక శ్రమించేవాడు. శిక్షణకు అస్సలు దుమ్మా కొట్టేవాడు కాదు. ట్రైనింగ్ ముగించుకుని ఎప్పుడో రాత్రి పదిగంటలకు ఇంటికి వచ్చి, తిరిగి ఉదయాన్నే అయిదుగంటలకు క్రికెట్ అకాడమీలో ఉండేవాడు. కొన్నిసార్లు సైకిల్ మీద కూడా అంతదూరం వెళ్లేవాడు. మరి కొన్ని సందర్భాల్లో షేర్‌ఆటోలో వెళ్లేందుకు రూ.30 నన్ను అడిగేవాడు. అలాంటి అశ్వని కుమార్‌ను ముంబయి ఇండియన్స్ రూ.30 లక్షలకు వేలంలో దక్కించుకుంది. తాను తీసుకున్న ప్రతిపైసాకూ అతడు న్యాయం చేశాడు. మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన చేసి వికెట్లు పడగొట్టి, ముంబయి విజయానికి కృషి చేశాడు' అని హర్కేశ్ కుమార్ ఆనందం వ్యక్తం చేశాడు.

'అశ్వని కుమార్‌కు క్రికెట్లో జస్ప్రిత్ బుమ్రా , మిచెల్‌స్టార్క్ ఆదర్శం. వాళ్లలాగే బౌలింగ్‌లో రాణించాలని కలలు కనేవాడు. ఐపీఎల్‌లోకి రాక ముందు స్నేహితులు అతడికి బాల్స్ కొనిచ్చి సాయం చేశారు. ఎప్పుడైతే ఐపీఎల్ మెగా వేలంలో రూ.30 లక్షలు దక్కించుకున్నాడో అప్పుడు వెంటనే మాకు చుట్టుపక్కల ఉండే అకాడమీలకు క్రికెట్ కిట్లు, బంతులను విరాళంగా ఇచ్చాడు. తన పేరున్న జెర్సీ వేసుకునేందుకు అశ్వని కలలు కనేవాడు. ఇప్పుడు అతని పేరున్న జెర్సీ వేసుకునేందుకు పిల్లలంతా తప్పకుండా ఆసక్తి చూపుతారు' అని అశ్వని కుమార్ సోదరుడు శివ్‌రానా అన్నాడు.

## పవర్ ప్లేలో అశ్విన్‌తో బౌలింగ్ చేయించకండి

**- భారత మాజీ క్రికెటర్ శ్రీకాంత్**




**విశ్వంభర, క్రీడలు :** గతేడాది అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన రవిచంద్రన్ అశ్విన్.. ఈ ఐపీఎల్ సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ కు ఆడుతున్నాడు. అశ్విన్ దాదాపు 12 ఏళ్ల తర్వాత తిరిగి సొంత గూటికి చేరుకున్నాడు. ఒకప్పుడు తన స్పిన్ మయాజాలంతో ప్రత్యర్థి జట్టు ఆటగాళ్లకు చుక్కలు చూపించిన యాష్.. ఇప్పుడు పెద్దగా రాణించట్లేదు. భారీగా పరుగులు ఇవ్వడంతోపాటు వికెట్లూ తీయడం లేదు. మూడు మ్యాచ్‌ల్లో కలిపి 10 ఓవర్లు వేసిన అతను 9.90 ఎకానమీతో మూడు వికెట్లు తీశాడు. మరోవైపు, తొలి మ్యాచ్‌లో ముంబయిపై గెలిచిన చెన్నై.. తర్వాత రెండు మ్యాచ్‌ల్లో ఓడింది. ఈ నేపథ్యంలో సీఎస్కేకు భారత మాజీ ఆటగాడు కృష్ణమాచారి శ్రీకాంత్ పలు సూచనలు చేశాడు. పవర్ ప్లేలో అశ్విన్‌తో బౌలింగ్ చేయించొద్దని సూచించాడు. జట్టులో కొన్ని మార్పులు చేస్తే జట్టు తిరిగి గాడిలో పడుతుందన్నాడు.'అశ్విన్‌ను ప్లేయింగ్ ఎలెవన్ నుంచి తప్పించొద్దు. కానీ, పవర్ ప్లేలో అతడితో బౌలింగ్ చేయించడం ఆపండి. రవీంద్ర జడేజా, నూర్ అహ్మద్‌తో కలిసి 718 ఓవర్ల మధ్య అశ్విన్ ప్రభావం చూపించగలడు. రాహుల్ త్రిపాఠిని తప్పించి అన్షుల్ కాంబోజ్‌కు అవకాశం ఇవ్వాలి. ఒవర్టన్ స్థానంలో డేవాన్ కాన్వేను తుది జట్టులోకి తీసుకోవాలి. శివమ్ దూబె ప్లేయింగ్ ఎలెవన్‌లో ఉండాలి. ఆండ్రీ సిద్ధార్థ్‌ను ఇంపాక్ట్ ప్లేయర్‌గా ఆడించాలి. పేసర్ ముకేశ్ చౌదరి కూడా మంచి ఆప్షన్. అతను గతంలో సీఎస్కే తరఫున బాగా బౌలింగ్ చేశాడు' అని కృష్ణమాచారి శ్రీకాంత్ వివరించాడు. చెన్నై తదుపరి మ్యాచ్‌లో దిల్లీ క్యాపిటల్స్‌తో తలపడనుంది. ఏప్రిల్ 5న చెపాక్ వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది.

## పెరిగిన జీఎస్టీ వసూళ్లు.. మార్చిలో ₹1.96 లక్షల కోట్లు




**ఢిల్లీ:** వస్తు, సేవల పన్ను వసూళ్లలో మరోసారి వృద్ధి నమోదైంది. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది మార్చిలో 9.9 శాతం పెరిగి రూ.1.96 లక్షల కోట్లుగా పెరిగినట్లు కేంద్రం వెల్లడించింది. ఇందులో సీజీఎస్టీ వసూళ్లు రూ.38,100 కోట్లు కాగా.. ఎస్‌జీఎస్టీ వసూళ్లు రూ.49,900 కోట్లుగా ఉన్నాయి. ఇంటిగ్రేటెడ్ జీఎస్టీ రూపంలో రూ.95,900 కోట్లు, సెస్సుల రూపంలో రూ.12,300 కోట్లు వసూలైనట్లు కేంద్రం తెలిపింది. దేశీయ లావాదేవీలు 8.8 శాతం పెరిగి మొత్తం రూ.1.490 లక్షల కోట్లు ఆదాయం వచ్చింది. దిగుమతి చేసిన వస్తువులపై వచ్చే ఆదాయంలో 13.56 వృద్ధితో రూ.46,919 కోట్లు సమకూరినట్లు కేంద్రం తెలిపింది. రిఫండ్స్ రూపంలో రూ.19,615 కోట్లు చెల్లించగా.. నికరంగా రూ.1.76 లక్షల కోట్లు జీఎస్టీ వసూళ్లు వచ్చినట్లు కేంద్రం తెలిపింది.

### 500 మందికిపైగా

## ఉద్యోగుల్ని తొలగించిన జొమాటో!

**ముంబయి :** ప్రముఖ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ జొమాటో ఉద్యోగులను తొలగించింది. కస్టమర్ సపోర్ట్ అసోసియేట్స్‌గా విధులు నిర్వర్తిస్తున్న 500 మందికిపైగా ఉద్యోగుల్ని ఇంటికి పంపింది. నియామకం చేపట్టిన ఏడాదిలోపే తొలగింపులు చేపట్టినట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని ఉటంకిస్తూ ఆంగ్ల మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. జొమాటో తన క్విక్ కామర్స్ విభాగమైన బ్లింకిట్ వృద్ధిలో మందగమనం ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈ వార్తలు రావడం గమనార్హం.జొమాటో అసోసియేట్ యాక్సిలరేటర్ ప్రోగ్రామ్ పేరిట ఏడాది క్రితం ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ నియామకాలు చేపట్టింది. కస్టమర్ సపోర్ట్ విభాగం కింద 1500 మందిని నియమించింది. వీరిలో చాలా మందిని పేలవమైన పనితీరు, సమయపాలన పాటించని కారణంగా నోటీస్ పీరియడ్ ఇవ్వకుండానే తొలగించింది. వీరందరికీ ఒక నెల జీతాన్ని పరిహారంగా ఇచ్చిందని సంబంధిత వ్యక్తులు వెల్లడించారు. స్పష్టమైన వివరణ లేకుండా ఇంటికి పంపినట్లు వారు తెలిపారు.



# దుమ్మురేపిన రాయల్ ఎన్‌ఫీల్డ్..

### ఒక్క నెలలో లక్ష వాహనాలు విక్రయం




ముంబయి : ప్రముఖ ద్విచక్ర వాహన సంస్థ రాయల్ ఎన్‌ఫీల్డ్ విక్రయాల్లో దుమ్మురేపింది. మార్చి నెలలో ఏకంగా 1,01,021 యూనిట్లను విక్రయించింది. గతేడాదితో ఇదే సమయంలో నమోదైన 75,551 యూనిట్లతో పోలిస్తే 34 శాతం వృద్ధి నమోదు చేసింది. మార్చి నెలలో దేశీయంగా 88,050 యూనిట్లను విక్రయించగా.. 12,971 యూనిట్లను విదేశాలకు ఎగుమతి చేసినట్లు కంపెనీ తెలిపింది. గడిచిన ఆర్థిక సంవత్సరంలో విక్రయాల్లో 10 లక్షల మైలురాయిని చేరుకున్నట్లు కంపెనీ తెలిపింది. 202324 ఆర్థిక సంవత్సరంలో 9,12,732 యూనిట్లను రాయల్ ఎన్‌ఫీల్డ్ విక్రయించగా.. 2025 మార్చి నాటికి 11 శాతం వృద్ధితో మొత్తం వాహన విక్రయాలు 10,09,900 యూనిట్లను చేరినట్లు కంపెనీ తెలిపింది. 10 లక్షల మైలురాయిని చేరుకోవడంపై ఎండీ బీ గోవిందరాజన్ ఆనందం వ్యక్తం చేశారు. థాయ్‌ల్యాండ్‌లో ప్లాంట్ నెలకొల్పడంతో పాటు, బంగ్లాదేశ్ మార్కెట్లోకి అడుగు పెట్టడంతో విక్రయాలు జోరందుకున్నట్లు ఆయన తెలిపారు.

**ఓలా విక్రయాలు 23,430..**

ప్రముఖ విద్యుత్ ద్విచక్ర వాహనాల తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్ మెరుగైన రిజిస్ట్రేషన్లు నమోదు చేసింది. మార్చి నెలలో 23,430 వాహనాలను విక్రయించినట్లు వాహన్ డేటాలో వెల్లడైంది. గ్రామీణ, అర్బన్ ప్రాంతాల నుంచి మంచి డిమాండ్ కారణంగా విక్రయాలు పెరిగినట్లు కంపెనీ పేర్కొంది. ఇన్ హౌస్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ కారణంగా ఫిబ్రవరి నెలలో విక్రయాల నమోదులో అవాంతరాలు ఎదురయ్యాయని తెలిపింది. మరోవైపు ఓలా ఎలక్ట్రిక్ తన జెన్3 వాహనాల డెలివరీలను మార్చి నుంచి ప్రారంభించింది. డిమాండ్‌కు అనుగుణంగా ఉత్పత్తి పెంచి ఏప్రిల్ నుంచి వేగవంతమైన డెలివరీలు అందించనున్నట్లు ఓలా తెలిపింది.

## తిరిగొచ్చిన 98.21 శాతం పెద్ద నోట్లు: ఆర్‌బీఐ




**ముంబయి :** దేశవ్యాప్తంగా రూ. 2,000 విలువైన కరెన్సీ నోటును భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్‌బీఐ) ఉపసంహరించుకుని ఇప్పటికీ దాదాపు రెండేళ్లు కావస్తోంది. అయితే ఇప్పటికీ రూ.6,366 కోట్ల విలువైన నోట్లు ప్రజల వద్దే ఉందని మంగళవారం ఆర్‌బీఐ అధికారిక ప్రకటనలో వెల్లడించింది. ఈ ఏడాది మార్చి 31 నాటికి చలామణీలో ఉన్న వాటిల్లో 98.21 శాతం పెద్ద నోట్లు తిరిగి బ్యాంకులకు చేరాయని ఆర్‌బీఐ తెలిపింది. 2023, మే 19న ఆర్‌బీఐ పెద్ద నోట్లను ఉపసంహరించుకుంటున్నట్టు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో దేశంలో రూ. 3.56 లక్షల కోట్ల విలువైన నోట్లు చలామణిలో ఉన్నాయి. మొదట అన్ని బ్యాంకుల్లో ఆయా నోట్లను మార్చుకోవడానికి లేదా డిపాజిట్ చేసేందుకు 2023, సెప్టెంబర్ 30 వరకు ఆర్‌బీఐ వీలు కల్పించింది. దాన్ని 2023, అక్టోబర్ 7 వరకు గడువును పొడిగించింది. ఆ తర్వాత నుంచి ఆర్‌బీఐ ప్రాంతీయ కార్యాలయాల్లో మాత్రమే పెద్ద నోట్లను డిపాజిట్, మార్పిడికి అవకాశం ఇస్తోంది. ఆర్‌బీఐ రీజనల్ ఆఫీసులకు వెళ్లలేని వారు ఇండియా పోస్ట్ ద్వారా కూడా దేశంలో ఏ పోస్టాఫీసు నుంచి అయినా తమ బ్యాంకు ఖాతాల్లో క్రెడిట్ అయ్యేలా ఆర్‌బీఐ ఆఫీసులకు పంపే అవకాశం ఉంది.

## టారిఫ్ భయాలతో పతనమైన స్టాక్ మార్కెట్లు



**ముంబయి :** దేశీయ బెంచ్‌మార్క్ సూచీలు 202526 కొత్త ఆర్థిక సంవత్సరాన్ని ప్రతికూలంగా ప్రారంభించాయి. మంగళవారం ట్రేడింగ్‌లో రోజంతా తీవ్ర ఒడిదుడుకులకు లోనైన తర్వాత సెన్సెక్స్ 1400 పాయింట్ల వద్ద క్రాష్ కాగా, నిఫ్టీ 300 పాయింట్లకు పైగా పడిపోయింది. ఆర్థిక సంవత్సరం మొదటి ట్రేడింగ్ రోజున ఇంట్రాడే ట్రేడింగ్‌లో రెండు సూచీలు 1.5 శాతానికి పైగా క్షీణించాయి. ప్రధానంగా బుధవారం(ఏప్రిల్ 2) నుంచి అమెరికా ప్రభుత్వం ప్రతీకార సుంకాలను అమలు చేయనుండటమే మార్కెట్లో మదుపర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. కీలక ఐటీ, బ్యాంకింగ్ షేర్లకు తోడు ప్రధాన బ్లూచిప్ స్టాక్స్‌లో పెద్ద ఎత్తున అమ్మకాల ఒత్తిడి వల్ల ఇన్వెస్టర్లు ఒక్కరోజే రూ. 4 లక్షల కోట్లకు పైగా నష్టపోయాయి. గత వారం రోజులుగా వరుస లాభాల్లో మార్కెట్లు ర్యాలీ చేయడం, యూఎస్ ప్రెసిడెంట్ ట్రంప్ టారిఫ్ నిర్ణయం, అమెరికా ఐటీ రంగంలో డిమాండ్ క్షీణత వల్ల ఈ రంగంపై ఎక్కువ ఆధారపడిన మన ఐటీ కంపెనీల షేర్లలో ఎక్కువ అమ్మకాలు ఒత్తిడి కనిపించింది. వీటికి తోడు అంతర్జాతీయ మార్కెట్లలో గత కొంతకాలం నుంచి స్థిరంగా ఉన్న ముడిచమురు ధరలు తాగా బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర తిరిగి 75 డాలర్లకు చేరడం మన మార్కెట్లను ప్రభావితం చేశాయి. దీంతో మార్కెట్లు ముగిసే సమయానికి సెన్సెక్స్ 1,390.41 పాయింట్లు పతనమై 76,024 వద్ద, నిఫ్టీ 353.63 పాయింట్లు క్షీణించి 23,165 వద్ద ముగిశాయి. నిఫ్టీలో మీడియా మినహా అన్ని రంగాలు దెబ్బతిన్నాయి. సెన్సెక్స్ ఇండెక్స్‌లో ఇండస్‌ఇండ్ బ్యాంక్, జొమాటో షేర్లు మాత్రమే లాభాలను సాధించగలిగాయి. అమెరికా డాలరుతో రూపాయి మారకం విలువ రూ. 85.63 వద్ద ఉంది.

### నేను సినిమాలు తీస్తేనే

# మీ సైట్స్, ఛానళ్లు పనిచేస్తున్నాయి

○ నిర్మాత నాగవంశీ



'మ్యాడ్ స్క్వేర్'లో కంటెంట్ ఉంది కాబట్టే, హిట్ అయిందని నిర్మాత నాగవంశీ అన్నారు. పెంచిన టికెట్ ధరలను మంగళవారం నుంచి సాధారణ స్థాయికి తీసుకు వచ్చామని తెలుపుతూ తాజాగా ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా రివ్యూలు, వాటిపై అభిప్రాయం వ్యక్తం చేస్తూ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతున్న వారిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సినిమా హిట్ టాక్ తెచ్చుకున్నప్పుడు దాన్ని ఎందుకు ప్రోత్సహించరని ప్రశ్నించారు.

''కంటెంట్ లేకపోయినా సీక్వెల్ కాబట్టి ఆడుతోంద'ని చాలా మంది సామాజిక మాధ్యమాల వేదికగా పోస్టులు పెట్టారు. ఎలా ఉన్నా చూడటానికి 'బాహుబలి 2', 'పుష్ప 2', 'కేజీఎఫ్ 2' కాదు కదా! సినిమా ఆశించినంత లేకపోయినా చూడటానికి ఇందులో నటించిన వాళ్లేమీ పెద్ద హీరోలు కాదు. 'కోర్టు' బాగుంది కాబట్టి చూశారు. పక్క సినిమా బాగోలేక దాన్ని చూడలేదు. అలాగే 'మ్యాడ్ స్క్వేర్' బాగుంది కాబట్టి చూస్తున్నారు. వేరే మూవీలు బాగోలేవని దీన్ని చూడటం లేదు. ఇది అందరూ తెలుసుకోవాలి. 'స్వాతిరెడ్డి' పాటపైనా కామెంట్లు చేశారు. కంటెంట్ లేదు. సెకండాఫ్ పండలేదని అంటున్నారు. నేను థియేటర్‌లో చాలాసార్లు సినిమా చూశా. ప్రేక్షకుల నుంచి స్పందన బాగుంది. జనాలకు తెలిసినంత బాగా రివ్యూవర్‌లకు తెలియడం లేదా''. ''సినిమా విడుదలై రివ్యూలు వచ్చిన తర్వాత కూడా ప్రెస్‌మీట్ పెట్టాను. అప్పుడు వాటిపై నేనేమీ మాట్లాడలేదు. వాళ్ల పని వాళ్లు చేశారు. కానీ, ఆ రివ్యూల మీద సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతున్నారు. మీరు (మీడియా) మేమూ కలిసి పనిచేయాలి.

నేను సినిమాలు తీసి విడుదల చేస్తేనే మీ వెబ్‌సైట్స్ రన్ అవుతున్నాయి. నేను ఇంటర్వ్యూలు ఇస్తేనే మీ యూట్యూబ్ ఛానళ్లు పనిచేస్తున్నాయి. మేము ప్రకటనలు ఇస్తేనే మీ సైట్స్ పనిచేస్తాయి.

సినిమాను చంపకండి. సినిమా ఆడుతున్నప్పుడు కూడా 'కంటెంట్ లేని మూవీ ఎందుకు ఆడుతుందో తెలియదు' అంటూ తీర్పులివ్వకండి. సినిమాలు ఆడితేనే మీరూ ఉంటారు. లేకపోతే ఇంటికి వెళ్లాల్సి ఉంటుంది. అది గుర్తుపెట్టుకుని ప్రవర్తించండి'' అని నాగవంశీ ఆగ్రహం వ్యక్తం చేశారు.



## కత్తెర తీసుకుని ఆమె నేరుగా మా ఇంట్లోకి వచ్చేసింది: మలైకా అరోరా

తమకు ఇష్టమైన నటులను చూసేందుకు అభిమానులు ప్రదర్శించే అత్యుత్సాహం కొన్నిసార్లు ఆశ్చర్యానికి గురిచేస్తోంది. వారి ప్రవర్తనతో నటీనటులు కూడా ఇబ్బందులు పడుతుంటారు. తన జీవితంలోనూ ఓసారి ఇలాంటి అనుభవమే ఎదురైందని చెప్పారు నటి నటి మలైకా అరోరా. ఓ అభిమాని చర్యతో తాను భయాందోళనకు గురయ్యానని పేర్కొన్నారు.

"నేను మేడపైన రెడీ అవుతున్న సమయంలో లివింగ్ రూమ్‌లో ఎవరో ఉన్నట్లు అనిపించింది. చూస్తే ఒక అభిమాని కూర్చొని ఉంది. ఆమె ఎవరో తెలియదు. అనుమతి లేకుండా ఇంట్లోకి ఎలా ప్రవేశించిందో తెలియదు. తన చేతిలో ఉన్న బ్యాగ్‌లో కత్తెర ఉంది. అది చూసి తొలుత భయపడ్డాను. ఆ తర్వాత కాస్త కుదురుకుని.. ప్రశాంతంగా ఆమెతో మాట్లాడాను. నేనంటే ఇష్టమని ఆమె చెప్పింది. ఇలాంటి ఫ్యాన్స్ కూడా ఉంటారా అని భయపడ్డాను" అని చెప్పారు.

**రియాలిటీ షోలు స్క్రిప్ట్‌లు కాదు..**

ఇక, ఇదే ఇంటర్వ్యూలో మలైకా అరోరా రియాలిటీ షోల గురించి మాట్లాడారు. ఆ కార్యక్రమాలు మొత్తం స్క్రిప్ట్ ప్రకారం జరుగుతాయంటూ వస్తోన్న వార్తలపై స్పందించారు. కంటెస్టెంట్‌లు ప్రదర్శించే డ్యాన్స్ ఆధారంగానే జడ్జిమెంట్ ఇస్తామని పేర్కొన్నారు. "బయట నుంచి చూసే వారికి ఆ కార్యక్రమం మొత్తం స్క్రిప్ట్‌లా అనిపించడంలో తప్పులేదు.. ఎందుకంటే కొన్నిసార్లు డ్రామా ఆ స్థాయిలోనే ఉంటుంది. అక్కడ జరిగేవి ఒక్కోసారి న్యాయనిర్ణేతలకు చికాకు తెప్పిస్తాయి కూడా..! కానీ, ఆ పోటీలన్నీ న్యాయంగానే జరుగుతాయి" అని వెల్లడించారు.

## గంగూలీ బయోపిక్.. షూటింగ్ అప్‌డేట్ ఇదే!



ప్రముఖ క్రికెటర్, టీమ్‌ఇండియా మాజీ కెప్టెన్ సౌరభ్ గంగూలీ జీవితం త్వరలో వెండితెరపైకి రానున్న విషయం తెలిసిందే. బాలీవుడ్ హీరో రాజ్‌కుమార్ రావు ఇందులో గంగూలీగా కనిపించనున్నారు. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన కొన్ని వార్తలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. విక్రమాదిత్య మోత్వానే దర్శకత్వంలో రానున్న ఈ సినిమాను లవ్ రంజన్ నిర్మించనున్నారు. ఈ బయోపిక్‌ను భిన్నంగా రూపొందించాలని దర్శకనిర్మాతలు భావిస్తున్నారట. ప్రస్తుతం దీని ప్రీప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని.. త్వరలోనే షూటింగ్ ప్రారంభం కానున్నట్లు వార్తలు వస్తున్నాయి. తొలి షెడ్యూల్ రెండు నెలలు ఉంటుందని టాక్. ఇప్పటికే ఈ షెడ్యూల్‌కు సంబంధించిన పనులన్నీ పూర్తయ్యాయని సమాచారం. త్వరలోనే దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన రానుందని బాలీవుడ్ మీడియాలో కథనాలు వస్తున్నాయి . సాధారణంగా ఆటగాళ్ల బయోపిక్‌లపై వచ్చిన సినిమాల కంటే ఇది భిన్నంగా ఉండనుందని సమాచారం. ఈ సినిమా ఇతివృత్తం రాజ్‌కుమార్‌కు వివరించగా ఆయన కూడా ఆసక్తి చూపారని తెలుస్తోంది. ఇందులో గంగూలీ జీవితంతో పాటు క్రికెట్ కెరీర్‌ను చూపించనున్నట్లు సమాచారం. క్రికెట్‌లో రెండు దశాబ్దాలపాటు ఓ వెలుగు వెలిగిన ఆయన.. 2008లో ఆటకు వీడ్కోలు పలికారు. బెంగాల్ క్రికెట్ అసోసియేషన్‌కు అధ్యక్షుడిగా వ్యవహరించారు. ఆ తర్వాత మూడేళ్ల పాటు బీసీసీఐ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ఇక 2021 నుంచే ఈ బయోపిక్ పనులు మొదలయ్యాయి. ఈ క్రికెటర్ పాత్రలో రణ్‌బీర్ కపూర్, ఆయుష్మాన్ ఖురానా వంటి నటుల పేర్లు వినిపించాయి. చివరకు రాజ్‌కుమార్ రావ్‌ను ఖరారు చేశారు. ఇతర నటీనటులు, విడుదల తేదీ వంటి వివరాలను త్వరలోనే వెల్లడించనున్నట్లు తెలుస్తోంది. క్రికెటర్ల బయోపిక్‌లు వెండితెరకు కొత్తేం కాదు. ఇప్పటివరకు మాజీ కెప్టెన్లు మహేంద్రసింగ్ ధోని, మహ్మద్ అజహరుద్దీన్‌లపై బయోపిక్‌లు వచ్చి ప్రేక్షకులను మెప్పించిన సంగతి తెలిసిందే.

## అల్లు అర్జున్ - త్రివిక్రమ్ మూవీ.. అధికారిక అప్‌డేట్..



'పుష్ప 2'లో తన మాస్ యాక్షన్‌తో మరోసారి ప్రేక్షకులను అలరించారు అల్లు అర్జున్ . ఈ చిత్రం భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. దీంతో తర్వాత చేయనున్న సినిమాపై ఆసక్తి నెలకొంది. ఈ ప్రాజెక్ట్‌పై తాజాగా నిర్మాత నాగవంశీ ఓ అప్‌డేట్ పంచుకున్నారు. త్రివిక్రమ్ దర్శకత్వంలో బన్ని ఓ మూవీ చేయనున్న విషయం తెలిసిందే. ఇది పూర్తిగా మైథలాజికల్ జానర్ అని నాగవంశీ అన్నారు. సోషియో ఫాంటసీ చిత్రం కాదన్నారు. పురాణాల ఆధారంగానే అన్ని సన్నివేశాలు ఉంటాయన్నారు. అక్టోబర్ నుంచి షూటింగ్ ప్రారంభం కానుందని స్పష్టం చేశారు. ఇక ఈ సినిమాలో బన్ని.. కుమారస్వామిగా కనిపించనున్నారంటూ ఇటీవల వార్తలు వచ్చాయి. ఇప్పుడు నాగవంశీ కూడా మైథలాజికల్ జానర్ అని చెప్పడంతో బన్ని లుక్ ఎలా ఉంటుందా అని అభిమానులు ఎదురుచూస్తున్నారు. మరోవైపు ఎక్స్‌లోనూ ఈ హీరో కుమారస్వామిగా ఉన్న జీబ్లీ ఇమేజ్‌లు ట్రెండ్ అవుతున్నాయి.

**'కేజీయఫ్' స్థాయిలో 'కింగ్‌డమ్'..**

ఇదే ప్రెస్‌మీట్‌లో విజయ్ దేవరకొండ నటిస్తున్న 'కింగ్‌డమ్' గురించి కూడా నాగవంశీ మాట్లాడారు. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో రానున్న ఆ సినిమాలో యాక్షన్ సన్నివేశాలు 'కేజీయఫ్' స్థాయిలో ఉంటాయన్నారు. వాటికే అధిక ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఆ సినిమాలో అన్ని లాజిక్‌లు ఉంటాయని.. సందేహాలన్నింటికీ గౌతమ్ తన వర్క్‌తో సమాధానమిస్తారని చెప్పారు. ఇది కచ్చితంగా హిట్ అవుతుందన్నారు. అలాగే రవితేజ హీరోగా తెరకెక్కుతున్న 'మాస్ జాతర' అనుకున్న సమయానికే రాకపోవచ్చని నాగవంశీ తెలిపారు. జులైలో ప్రేక్షకుల ముందుకు వస్తుందన్నారు

## 'ఎల్ 2: ఎంపురాన్' వివాదం : రివైజ్డ్ వెర్షన్‌లో 24 కట్స్

ఇటీవల విడుదలైన మలయాళ సినిమా 'ఎల్ 2: ఎంపురాన్' లోని కొన్ని సన్నివేశాలపై వివాదం నెలకొన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే దీనిపై స్పందించిన దర్శక, నిర్మాతలు మరోసారి సెన్సార్ బోర్డును ఆశ్రయించారు. ఈ మేరకు సెన్సార్ బోర్డు.. పలు సన్నివేశాలకు సంబంధించి 24 'కట్స్' చెప్పింది. కొన్ని చోట్ల ఆడియో మ్యూట్ చేయాలని, కొన్ని పేర్లు మార్చాలని, కొన్ని విజువల్స్ తీసేయాలని, కొన్ని రీప్లేస్ చేయాలని సూచించింది. దీంతో, సినిమా నిడివి 2 నిమిషాల 8 సెకన్లు తగ్గనుంది. ఎప్పటి నుంచి రివైజ్డ్ వెర్షన్ ప్రదర్శితమవుతుందన్న వివరాలు టీమ్ ప్రకటించలేదు.

మోహన్‌లాల్ హీరోగా పృథ్వీరాజ్ సుకుమారన్ తెరకెక్కించిన ఈ సినిమా మార్చి 27న విడుదలైంది. హిట్ మూవీ 'లూసిఫర్'కు సీక్వెల్‌గా రూపొందడంతో ఆ అంచనాలు అందుకున్నా.. మరోవైపు అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. 2002లో గుజరాత్‌లో చోటుచేసుకున్న అల్లర్ల నేపథ్యంలో ఇందులో కీలక సన్నివేశాలుగా చూపించడం అందుకు కారణం. నాలుగున్నర రోజుల్లోనే ఈ సినిమా రూ.200+ కోట్లు వసూళ్లు చేసి రికార్డు సృష్టించింది.

**బాల్‌రాజ్ భజరంగీ ఇకపై బలదేవ్‌గా..**

సెన్సార్ బోర్డు సూచనల మేరకు.. బాల్‌రాజ్ భజరంగీ (ఓ కీలక పాత్ర) పేరును బలదేవ్‌గా మార్చనున్నారు. థాంక్స్ కార్డులోని కేంద్రమంత్రి సురేశ్ గోపి పేరును తొలగించాల్సి ఉంది. జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ)కు సంబంధించిన సీన్స్ మ్యూట్‌లో ప్రదర్శితంకానున్నాయి. నిర్మాత ఆంటోనీ పెరుంబవూర్ ఇటీవల ఇదే విషయంపై మాట్లాడుతూ.. స్వచ్ఛందంగానే ఆయా సన్నివేశాల్లో మార్పులు చేయాలనుకున్నామని, ఎలాంటి రాజకీయ ఒత్తిడి లేదని తెలిపారు. మోహన్‌లాల్ కూడా రెండు రోజుల క్రితం వివాదంపై సోషల్ మీడియా పోస్టు పెడుతూ క్షమాపణలు కోరారు.

## 'కన్నప్ప' ప్రీమియర్ వేయలేదు.. ఆ వార్తలు నమ్మొద్దు




**హైదరాబాద్:** తాజాగా 'కన్నప్ప' ప్రీమియర్ వేశారంటూ వచ్చిన వార్తలను చిత్ర బృందం ఖండించింది. ఆన్‌లైన్ వేదికగా ప్రచారమవుతున్న సమాచారాన్ని తోసిపుచ్చింది. ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది.''మార్చి 31న (సోమవారం) 'కన్నప్ప' ప్రీమియర్ వేశారంటూ ఆన్‌లైన్ వేదికగా వస్తున్న వార్తల్లో నిజం లేదు. వీఎఫ్ఎక్స్ విభాగానికి సంబంధించి 15 నిమిషాల ఫుటేజ్ నాణ్యతను సమీక్షించాం. 'కన్నప్ప' ఫస్ట్ కాపీని సిద్ధం చేసే పనులు ప్రస్తుతం కొనసాగుతున్నాయి. ఈ సినిమా విస్తృతమైన వీఎఫ్ఎక్స్ పరిధి కలిగి ఉండటం, ప్రతి ఫ్రేమ్ సమగ్రంగా తీర్చిదిద్దుతుండటంతో మరింత సమయం అవసరమైంది. అభిమానులు, మీడియా ధ్రువీకరించని ఇలాంటి వార్తలు, సమాచారాన్ని నమ్మొద్దు. పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తాం. 'కన్నప్ప' టీమ్ కష్టాన్ని అర్థం చేసుకుంటూ సహకరిస్తున్న అందరికీ ధన్యవాదాలు'' .మోహన్‌బాబు, మంచు విష్ణు నడుచుకుంటూ వస్తున్న వీడియోలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. 'కన్నప్ప' ప్రివ్యూ వేశారంటూ పలు పోస్టులు సామాజిక మాధ్యమాల్లో దర్శనమిచ్చాయి. దీనిపై చిత్ర బృందం వివరణ ఇచ్చింది. మరోవైపు ఏప్రిల్ 25న సినిమాను విడుదల చేయాలని భావించినా, వీఎఫ్ఎక్స్ పనుల కారణంగా వాయిదా వేశారు. త్వరలోనే కొత్త విడుదల తేదీని ప్రకటిస్తామని మంచు విష్ణు తెలిపారు.

## పొటాటో, పప్పుల ధరలు తెలుసుకోవాలనుకున్నా: మాధవన్



'టెస్ట్' సినిమాతో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమయ్యారు నటుడు మాధవన్ . ఆయన, నయనతార, సిద్ధార్థ్ ప్రధాన పాత్రల్లో దర్శకుడు శశికాంత్ తెరకెక్కించిన ఈ మూవీ నేరుగా ఓటీటీ 'నెట్‌ఫ్లిక్స్' లో ఈ నెల 4న విడుదల కానుంది. ఈ సందర్భంగా పాల్గొన్న ఓ ఇంటర్వ్యూలో మాధవన్ నాటి జ్ఞాపకాలు గుర్తుచేసుకున్నారు. బంగాళాదుంపలు, పప్పులు తదితర వాటి ధరలు, సమాజంలో ఏం జరుగుతుందో తెలుసుకునేందుకు 4 ఏళ్లపాటు నటనకు విరామం ఇచ్చానని తెలిపారు.


''రొటీన్‌కు భిన్నమైన పాత్రలు పోషించడం నాకు ఇష్టం. నేను కోరుకున్నట్టే మంచి రోల్స్‌లో నటించినందుకు ఆనందంగా ఉంది. అయితే, ఒకానొక సమయంలో తీరిక లేకుండా పని చేయాల్సి రావడంతో విసుగొచ్చింది. మరోవైపు, అదే టైమ్‌లో స్విట్జర్లాండ్‌లో ఓ సాంగ్ షూటింగ్ చేసేటప్పుడు.. బయట వ్యక్తి ఒకరు నన్ను చూసి నవ్వారు. 'కాస్ట్యూమ్స్ వల్ల ఇలా ఉన్నాను. చెన్నై వస్తే నేనేంటో చూపిస్తా' అని అసహనం వ్యక్తం చేశా. తప్పుగా మాట్లాడానని తర్వాత అర్థమైంది. 'ఎవరో ట్యూన్స్‌కి నేను డ్యాన్స్ చేయడమేంటి?' అనే ఆలోచనలో పడ్డా. ఆ మేరకు నటన నుంచి బ్రేక్ తీసుకున్నా'' ''పొటాటో, పప్పుల ధరలెంత? రిక్షా నడిపేవాళ్లు ఎలా మాట్లాడతారు? ప్రజలు వేటిని ఎక్కువగా ఇష్టపడుతున్నారు? తదితర విషయాలు తెలుసుకోవాలనుకున్నా. గడ్డం పెంచి, దేశం మొత్తం తిరిగా. వాస్తవం బోధపడింది. సినిమాలే కాదు వాణిజ్య ప్రకటనలకూ దూరంగా ఉన్నా. సైకాలజీ అర్థం చేసుకోవడానికి అదో అవకాశంలా భావించా. ఆ నాలుగేళ్ల ప్రయాణమే ఇప్పుడు నేనిలా ఉండడానికి కారణం అనుకుంటున్నా'' అని అన్నారు.

## పుచ్చకాయలోని తెల్లని భాగం పొరబాటున ఎప్పుడైనా తినేశారా?

### ఇది పొట్టలోకి వెళ్తే ఏం జరుగుతుందో తెలుసా..

చాలా మందికి పుచ్చకాయలోని ఎర్రటి భాగాన్ని తినడం అలవాటు. మిగిలిన ఆకుపచ్చ తొక్కను, దానికి అంటుకున్న తెల్లటి భాగాన్ని పారేస్తుంటాం. అయితే వైద్యులు పూర్తిగా భిన్నమైన విషయం ఒకటి చెబుతున్నారు. అందేంటంటే.. పుచ్చకాయలోని తెల్లని భాగాన్ని తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయట. అవేంటంటే.. వేసవిలో ప్రకృతి ప్రసాధించిన అద్భుత వరం పుచ్చకాయ. పండ్ల రారాజు మామిడి, లిచీ, పుచ్చకాయ వంటి అన్ని రకాల పండ్లు ఈ కాలంలో అధికంగా వస్తాయి. ముఖ్యంగా వేసవి వేడి నుంచి ఉపశమనం కలిగించడంలో పుచ్చకాయకు మించిన ప్రత్యామ్నయం మరొకటి లేదు.అయితే మనలో చాలా మందికి పుచ్చకాయలోని ఎర్రటి భాగాన్ని తినడం అలవాటు.

మిగిలిన ఆకుపచ్చ తొక్కను, దానికి అంటుకున్న తెల్లటి భాగాన్ని పారేస్తుంటాం. అయితే వైద్యులు పూర్తిగా భిన్నమైన విషయం ఒకటి చెబుతున్నారు. అందేంటంటే.. పుచ్చకాయలోని తెల్లని భాగాన్ని తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయట. అవేంటంటే..



ఇందులో సిట్రుల్లైన్ అనే ఒక రకమైన అనావశ్యక అమైనో ఆమ్లం ఉంటుంది. పుచ్చకాయలోని తెల్లని భాగం తినడం వల్ల శరీరంలో దీని స్థాయి పెరుగుతుంది. సిట్రులిన్ మన రక్త నాళాలను విస్తరిస్తుంది. యుఎస్ నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్ పరిశోధన ప్రకారం సిట్రుల్లైన్ కండరాలకు ఆక్సిజన్ అందిస్తుంది.

ఫలితంగా పనితీరు పెరుగుతుంది. అమెరికన్ జర్నల్ ఆఫ్ హైపర్‌టెన్షన్‌లో ప్రచురితమైన ఒక అధ్యయనం ప్రకారం.. పుచ్చకాయలోని తెలుపు, ఇతర భాగాలు పెద్దలలో అధిక రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. పుచ్చకాయ తొక్కలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలు అనేక ప్రయోజనాలను కలిగి ఉంటాయనే సంగతి తెలిసిన విషయమే.ఫైబర్ ప్రేగు కదలికలకు సహాయపడుతుంది. పెద్దప్రేగు క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలు త్వరగా కడుపు నింపుతాయి. ఎక్కువసేపు కడుపు నిండి ఉండేలా చేస్తాయి. బరువును నియంత్రించడంలో సహాయపడతాయి.

**రిపోర్టర్లు కావలెను**

V3 NEWS "విశ్వంభర" తెలుగు దిన పత్రిక VISHVAMBHARA TV

ప్రముఖ టీవీ ఛానల్స్, తెలుగు దినపత్రికల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లాలు, మండలాల వారిగా రిపోర్టర్లు, కెమెరామెన్స్, సబ్-ఎడిటర్లు, కెమెరామెన్స్, PCR ఆపరేటర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ పని చేయుటకు అనుభవం, ఆసక్తి గలవారు కావలెను.

సంప్రదించవలసిన చిరునామా
ఫ్లాట్ నెం. 204, 2వ అంతస్తు, బాదం కాంప్లెక్స్, మెట్రో పిల్లర్ నెం. 1560 ఎదురుగా, చైతన్యపురి x రోడ్స్, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్ - 500 060. తెలంగాణ.

సెల్: 9441222429, 8885402108

Edited, Printed, Published & Owned by Dr. KACHAM SATYANARAYANA. Printed at DVM Multi Colour Offset Printers, Dilsukhnagar, Hyderabad - 500060. Telangana. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: Dr. KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | Email: vishwambhara.daily@gmail.com